జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 14 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 219 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:08 AM , సూర్యాస్తమయం : 06:02 PM. దిన ఆనందాది యోగము : స్థిర యోగము, ఫలితము: శుభమైన దే కాని జాగ్రత్త అవసరము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

పిల్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం
ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలని ఆదేశం

న్యూఢిల్లీ,అక్టోబర్13(ప్రజాజ్యోతి): రాహుల్ చేసిన ఓట్ చోరీ వ్యాఖ్యలపై సిట్ విచారణ కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. రాహుల్ ఆరోపణలపై

మిగతా1 2లో..

లాలూ కుటుంబానికి ఢిల్లీ కోర్టు షాక్

రైల్వే కాంట్రాక్ట్ కేసులో అభియోగాలు నమోదు

న్యూఢిల్లీ,అక్టోబర్13(ప్రజాజ్యోతి): బిహార్ అసెంబ్లీ ఎన్నికల తరుణంలో మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికి అనూహ్య షాక్ తగిలింది. అవినీతి కేసులో లాలూతో పాటు ఆయన

మిగతా 2లో..

అమల్లోకి గాజా ఒప్పందం

బందీలను విడిచిపెట్టిన హమాస్

- తొలివిడతలో ఏడుగురిని రెడ్‌క్రాస్‌కు అప్పగింత
- యుద్ధవిరమణ వేళ ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన
- పార్లమెంటులో ప్రసంగం.. స్వాగతించిన ఎంపిలు
- ప్రధాని నెతన్యాహుకు ట్రంప్ అభినందనలు

అమెరికా అండ ఎల్లవేళలా ఉంటుందని హామీ

న్యూఢిల్లీ,అక్టోబర్13(ప్రజాజ్యోతి): గాజా శాంతి ఒప్పందం ప్రక్రియ మొదలయ్యింది. బందీల విడుదలను ప్రారంభించాయి. ఈ క్రమంలో దాదాపు రెండేళ్లుగా హమాస్ చెరలో బందీలుగా ఉన్న వారికి సోమవారం విముక్తి లభించింది. తొలి దశలో భాగంగా ఏడుగురు బందీలను రెడ్‌క్రాస్‌కు హమాస్ అప్పగించింది. ఖాన్ యూనిస్ నుంచి వారిని తీసుకుని రెడ్‌క్రాస్ వాహనశ్రేణి ఇజ్రాయెల్‌కు బయల్దేరింది. బందీలు విడుదల వడంతో వారి కుటుంబసభ్యులు, శ్రేయాభిలాషుల్లో సంతోషం నెలకొంది. మిగతా బందీలను కూడా హమాస్ విడిచిపెట్టనుంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళిక తొలిదశలో భాగంగా ఇజ్రాయెల్, హమాస్ ఇటీవల కాల్పుల విరమణకు అంగీకరించిన సంగతి తెలిసిందే. శుక్రవారం నుంచే ఈ ఒప్పందం అమల్లోకి రాగా.. బందీల విడుదల నేడు ప్రారంభమైంది. ఒప్పందం కింద

మిగతా 2లో..

నవంబర్ 11న పోలింగ్

- 21 వరకు నామినేషన్ల స్వీకరణ
- 22న నామినేషన్ల పరిశీలన
- 24న నామినేషన్ల ఉపసంహరణ గడువు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల
- జూబ్లీహిల్స్‌లో మొదలైన నామినేషన్ల సందడి
- తొలిరోజు పదిమంది నామినేషన్లు దాఖలు

హైదరాబాద్,అక్టోబర్13(ప్రజాజ్యోతి): హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎన్నికల పక్రియకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల పర్వం మొదలయ్యింది. నామినేషన్లను స్వీకరించడానికి చివరి తేదీ అక్టోబర్ 21 మంగళవారంగా నిర్ణయించింది. . అలాగే నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 22 బుధవారం నాడు జరుగుతుంది. అభ్యర్థిత్వం ఉపసంహరణకు చివరి తేదీగా అక్టోబర్ 24 శుక్రవారంగా నిర్ణయించారు. పోలింగ్ నవంబర్ 11న నిర్వహిస్తారు. అలాగే ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరిపి అదేరోజు ఫలితం ప్రకటిస్తారు. అభ్యర్థుల

మిగతా 12లో..

ఫేస్ రికగ్నేషన్ తప్పనిసరి

- **సంక్షేమ హాస్టళ్లకు సత్వర చికిత్స**
- హాస్టల్ వ్యవస్థలో అకౌంటబిలిటీ రావాలి
- విద్యార్థులు, టీచింగ్, సిబ్బందికి ఫేస్ రికగ్నేషన్
- విద్యార్థులకు అందించే భోజనంపై క్వాలిటీ చెక్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం
- సంక్షేమహాస్టళ్ల పనితీరుపై అధికారులతో సమీక్ష

హైదరాబాద్,అక్టోబర్13(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారుల తో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్,

మిగతా 2లో..

అద్భుతంగా మేడారం అభివృద్ధి

గడువులోగా పునర్నిర్మాణ పనులు పూర్తిచేయాల్సిందే
70కోట్ల కాంట్రాక్ట్ కోసం కక్కుర్తిపడే మనిషినికాదు
మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి వ్యాఖ్య
మంత్రి సీతక్కతో కలసి మేడారం పనులపై సమీక్ష

ములుగు,అక్టోబర్13(ప్రజాజ్యోతి): మేడారం అభివృద్ధికి రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని సూచించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం. కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ.101 కోట్లు కేటాయించామన్నారు. ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు. మేడారం అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు.

మిగతా 12లో..

ఇప్పటి నుండి,
బ్యాంకులు చెక్కులను అదే రోజున పాస్/ రిటర్న్ చేస్తాయి. కస్టమర్‌లు అదే రోజున తమ అకౌంట్‌లో క్రెడిట్ పొందుతారు.

జనవరి 3, 2026 నుండి
బ్యాంకులు 3 గంటలూ లోపు చెక్కులను పాస్/రిటర్న్ చేస్తాయి. కస్టమర్‌లు కొద్ది గంటల్లోనే తమ అకౌంట్‌లో క్రెడిట్ పొందుతారు.

దీని అర్థం ఏమిటి?
- డబ్బులు త్వరగా లభిస్తాయి
- సౌలభ్యం మెరుగుపడుతుంది
- జాప్యాలు తగ్గుతాయి

గమనించవలసిన అంశాలు
- చెక్కు బౌన్స్ అవ్వడాన్ని నివారించడానికి తగినంత బ్యాలెన్స్ ఉంచండి

మరిన్ని వివరాల కొరకు, మీ బ్యాంక్‌ని సంప్రదించండి మరియు ఆగస్టు 13, 2025 తేదీ నాటి ఆర్‌బిఐ నోటిఫికేషన్‌ని చదవండి.
ఫీడ్‌బ్యాక్ కొరకు, rbikehtahai@rbi.org.in కి రాయండి
క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి
అధికారిక వాట్సాప్ నంబర్లు. 99990 41935 / 99309 91935

ప్రజా హితార్థం జారీచేసినవారు
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

ఇచ్చిన హామీలకు రేవంత్ మంగళం

- వారికి చెక్ పెట్టాలంటే బిఆర్ఎస్ గెలవాలి
- కారు-బుల్డోజర్ ఫైట్‌లో మనదే గెలుపు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- అత్యంత అవినీతి రాష్ట్రంగా మార్చిన కాంగ్రెస్
- ఏపని చేయాలన్నా పర్సెంటీజీలు, వసూళ్లు
- కాంగ్రెస్ రాకతో అభివృద్ధి పూర్తిగా వెనక్కి
- ఉపఎన్నికలో జూబ్లీహిల్స్ సురుకు తగలాలి
- బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల భేటీలో హరీష్‌రావు

హైదరాబాద్,అక్టోబర్13(ప్రజాజ్యోతి): బుల్డోజర్ పాలనను అడ్డుకోవడానికి కారుకు ఓటేయాలని కెటిఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజకీయంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలనే ఆకాంక్ష ప్రజల్లో ఉందని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్‌లో మన గెలుపు ఖాయం, మెజార్టీ తెచ్చుకోవడమే మన చేతుల్లో ఉందని తాజాగా జరిగిన సభలో ఆయన వ్యాఖ్యానించారు. ఈ నెల రోజులు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ చేసిన మోసం ప్రజలకు చెప్పాలని.. కారు, బుల్డోజర్ మధ్య యుద్ధం జరుగుతుందని, రాష్ట్రం అంతా జూబ్లీహిల్స్ వైపు చూస్తోందని ఆయన అన్నారు. అలాగే అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇస్తామని రేవంత్ రెడ్డి ఒక కాగితం ఇచ్చాడు. కానీ, కోర్టు కేసులో ఉన్న అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ రావడం అసాధ్యం అన్న విషయం

మిగతా 2లో..

అంచం తీసుకుంటే చూస్తూ ఊరుకోం

సివిల్ తగాదాల్లో తలదూరిస్తే కఠిన చర్యలు
రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డీజీపీ హెచ్చరిక

న్యూఢిల్లీ,అక్టోబర్13(ప్రజాజ్యోతి): పోలీసులు లంచగొండులుగా మారినా, సివిల్ తగాదాల్లో తలదూర్చిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు. పోలీస్ స్టేషన్‌లలో సివిల్ వివాదాలకు తావు లేదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. సివిల్ వివాదాల కోసం సివిల్ కోర్టులు ఉన్నాయని వివరించారు. పోలీస్ స్టేషన్

మిగతా 12లో..

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అక్రమాలు

ఓటర్లను భయపెడుతున్న అధికార కాంగ్రెస్
ఎన్నికల సంఘానికి కేటీఆర్ ఫిర్యాదు

హైదరాబాద్, అక్టోబర్13(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు.

మిగతా 12లో..

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గుర్తుతో మజ్లిస్ పోటీ

- బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరును ప్రజలు గుర్తించారు
- బీజేపీకే గెలుపు అవకాశాల ఉన్నాయి
- నేడు అభ్యర్థిని ప్రకటిస్తామన్న రామచంద్రరావు

హైదరాబాద్,అక్టోబర్13(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఇందుకు సంబంధించి ప్రధాన పార్టీలు వారి అభ్యర్థుల ఖరారుపై సన్నాహాలు మరింత దూకుడును పెంచాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ.. అనేక మంది విద్యావంతులు, మేధావులు బీజేపీలో చేరుతున్నారని.. మంగళవారం నాటికి జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిని ప్రకటిస్తామన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు .అక్కడ కాంగ్రెస్ పోటీ చేస్తుందా, లేక మజ్లిస్ పోటీ చేస్తుందా అనేది ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. ప్రస్తుతం మజ్లిస్ అభ్యర్థి కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేస్తున్నాడు. హస్తం గుర్తుతోనే పతంగిని ఎగరేస్తున్నారు. ఇది జూబ్లీహిల్స్ ప్రజలను మోసం చేయడమే అని అన్నారు. ఇకపోతే, జూబ్లీహిల్స్‌ను ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని.. అక్కడ ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా లేదన్నారు. ఇంకా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని.. అవన్నీ 420 కేసులే అన్నారు. బీజేపీనే గెలిపించాలని ప్రజలను కోరుతున్నామని ఆయన అన్నారు. నిజమైన ప్రతిపక్షంగా మేమే కాంగ్రెస్‌ను నిలదీస్తాం అని ఆయన పేర్కొన్నారు.

మిగతా 12లో..

సంపాదకీయం

ప్రైవేట్ రంగానికి దోచిపెట్టడమెందుకు ?

ఆరోగ్యశ్రీ పేరుతో వేలకోట్లు తగులబెడుతున్న ప్రభుత్వాలు, ప్రజా వైద్యరంగాన్ని పటిష్టం చేసే ఆలోచనలు చేయడం లేదు. వైఎస్ హయంలో ఉమ్మడి ఎపిలో మొదలైన ఈ పథకం ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులు బాగుపడుతున్నాయి. ఈ పథకం కింద పెట్టే ఖర్చుతో జిల్లాకో పది ఆస్పత్రులను నిర్మించవచ్చు. కానీ ప్రైవేట్ మాఫియా గుప్పిట్లో ఉన్న ప్రభుత్వాలు ఈ పథకం కోసం తగలేస్తున్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇలాంటిదే. ఈ రెండు పథకాలు రాష్ట్రాల ఖజానాను కొల్లగొడుతున్నాయి. ఇకపోతే ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ కింద వైద్యాన్ని సెకండ్ గ్రేడ్ సిటిజన్ల కింద అందిస్తున్నారు. ఆస్పత్రులకు వెళ్లిన పేషెంట్లకు గౌరవప్రదమైన వైద్యం అందడం లేదు. ఈ పథకం కింద వచ్చే వారికి బిల్లులో మదింపు చేసి ఎక్కువ చూపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే వీరిని నాసిరకం మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. ప్రత్యేక వార్డులు, ప్రత్యేకంగా ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. దీనిపై ఎవ్వరు కూడా అడగడం లేదు. డబ్బులు తీసుకోవడంలో ఏ మాత్రం తగ్గని ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు, వైద్య చికిత్సలో మాత్రం డబ్బులున్న వారికి ఓ రకంగా, ఆరోగ్యశ్రీ కింద వచ్చే పేషెంట్లను మరోరకంగా ట్రీట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రాల్లో వైద్యరంగాన్ని బలోపేతం చేయాల్సింది. జనాభాకు తగ్గట్లుగా ఆస్పత్రులను నిర్మించి, ఆరోగ్యశ్రీ భారాన్ని తగ్గించాల్సిన అసవరం ఉంది. ఈ డబ్బులతో వందలాది ఆస్పత్రుల నిర్మాణం చేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి చేయాలి. ప్రైవేట్‌ను మంచి ఆస్పత్రులను అభివృద్ధి చేయాలి. ఎపిలో పిపిపి కింద ఆస్పత్రుల నిర్మాణం చేపట్టడం మంచి పరిణామం. వైద్య కళాశాలలను, ఆస్పత్రులను ఇదే తరహా అభివృద్ధి చేయాల్సిందే. దీనిపై నిజాలు తెలియకుండా విపక్ష వైసిపి నేతలు, దాని అధినేత జగన్ చేస్తున్న విమర్శల్లో అర్థం లేదు.ప్రభుత్వపరంగా వైద్య కళాశాలల ఏర్పాటుకు కేంద్రం నుంచి అనుమతులు తెస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం పేరిట ప్రైవేటుపరం చేస్తోందని వైసీపీ కొన్ని రోజులుగా విమర్శలు చేస్తోంది. పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారని విమర్శలు కురిపిస్తోంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు కావలసిన వైద్య కళాశాలలను ప్రభుత్వ, ప్రైవేటు మోడల్‌లో నిర్మించాలన్న నిర్ణయం తీసుకునే ముందు అందుకు గల కారణాలను వివరించి ఉంటే ఈ పంచాయితీ వచ్చేది కాదు. నిజానికి వైద్య కళాశాలలు అందుబాటులో లేకపోవడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏటా వేలాదిమంది విద్యార్థులు కోట్లాది రూపాయలను విదేశాలకు తగలేస్తున్నారు. అలా కాకుండా ఇక్కడే నాణ్యమైన వైద్యవిద్యను అందించగలిగితే డబ్బు వృధాకాదు. అంతేకాకుండా వాటికి అనుబంధంగా ఆస్పత్రులను బలోపేతం చేయాల్సి ఉంది. ఫ్యాకల్టీని, వైద్యులను కూడా సిద్ధం చేసుకోవాలి. ఈ రకమైన ప్రయత్నాలు కూడా ప్రత్యామ్నాయంగా సాగాలి. వైద్య విద్యను బోధించే సిబ్బందిని సమకూర్చుకోకుండా కళాశాలలను ఏర్పాటు చేయడం సమర్థనీయం కూడా కాదు. సంక్షేమం పేరిట దుబారా ఖర్చు చేస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విద్యా,వైద్యరంగాలను బలోపేతం చేసేందుకు అధిక నిధులను వెచ్చించాలి.. బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వాలు భారీగా ఖర్చు చేస్తున్నప్పటికీ ప్రజలు ప్రైవేటు రంగం వైపే ఆకర్షితులవుతున్నారు. దీనిని కూడా ప్రభుత్వాలు అధ్యయనం చేయాలి. ప్రైవేటు రంగంలోని ఆస్పత్రుల్లో వైద్యంపైనే ప్రజలు మక్కువ పడుతున్నారు. గాంధ్ధ, ఉస్మానియా, వరంగల్ ఎంజిఎం లాంటి ఆస్పత్రలకు వెళ్లాలనుకోవడం లేదు. గుంటూరు, విజయవాడ, తిరుపతిల్లో కూడా ఇలాంటి దుస్థితి ఉంది. ఈ ఆస్పత్రులను ముందుగా బలోపేతం చేయాలి. ప్రవైట్ ఆస్పత్రలుకు పోటీగా అన్నిరకాల వైద్యసేవలు, వైద్య సర్వీసులను అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రైవేట్ గుత్తాధిపత్యానికి తావు లేకుండా చేయగలిగితే పోటీతత్వం వల్ల ప్రజలకు మేలే జరుగుతుంది. విద్యా రంగంలో కూడా పోటీతత్వం పెరిగింది. తమ పిల్లలను పేరొందిన ప్రైవేటు విద్యా సంస్థల్లో చేర్చడానికే ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు బడుగు బలహీన వర్గాల పిల్లలకే పరిమితం అవుతున్నాయి. నిజానికి ప్రైవేటు రంగంలోని పాఠశాలల్లో ఇరుకు గదుల్లో చదువు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు విశాలమైన క్రీడా మైదానాలు కూడా ఉన్నా ఆసక్తి కనిపించడం లేదు. అధిక జీతాలతో ఉపాధ్యాయులను నియమిస్తున్నా..కూడా ఫిలితం కానరావడం లేదు. ఈ క్రమంలో ప్రైవేట్‌లో చదివే విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వడం న్యాయనం కాదు. దీనిపై ప్రభుత్వాలు ఆలోచనలు చేయాలి. విద్య, వైద్య రంగాలపై వేల కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ ఫలితం మాత్రం అంతంత మాత్రంగానే ఉంటోంది. అంటే సక్రమంగా నిధుల వెచ్చింపు జరగడం లేదని గుర్తించాలి. అరకొర సౌకర్యాలే ఉన్నప్పటికీ ప్రైవేటు విద్యా సంస్థల వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. మెరుగైన విద్య, వైద్యం ఇతర సౌకర్యాల కోసం ప్రభుత్వాలు తమ ప్రాధాన్యం పెంచాలి. విద్య, వైద్య రంగాలలో కూడా ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు రంగంతో పోటీ పడేలా చేయాలి. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం పోతోందనడానికి ప్రైవేట్ పోటీ పెరగడమే. ప్రభుత్వ రంగంలో ఆస్పత్రులను తీర్చిదిద్దితే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు అవసరం ఉండదు. ప్రభుత్వ విద్యా,వైద్యరంగంలో జవాబుదారీతనం కూడా తీసుకుని రావాలి. వీటిపై అజమాయిషీ కూడా పెంచాలి. అరకొర సౌకర్యాలు ఉన్న ప్రైవేటు ఆస్పత్రులు కూడా బాగానే నడుస్తున్నాయి. అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రులు ప్రజల్లో విశ్వాసం కల్పించలేకపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం సిబ్బందిలో జవాబుదారీతనం లేకపోవడమే. ఆస్పత్రులైనా, కళాశాలలైనా నిపుణులైన ఫ్యాకల్టీ ఉన్నప్పుడే వాటిపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది. పేరొందిన డాక్టర్లతోనే వైద్యం చేయించుకోవాలని ఎవరైనా కోరుకుంటారు. అలానే సరైన ఫ్యాకల్టీ ఉన్న వైద్య కళాశాలల్లో చేరడానికే విద్యార్థులు ఆసక్తి చూపుతారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన ఫీజుల చెల్లింపు పథకం ఫలితంగా ఇంజనీరింగ్ కళాశాలలు పుట్టగొడుగుల్లా ఏర్పడ్డాయి. ఫలితంగా రెండు రకాలుగా నష్టం జరిగింది. ఇంజనీరింగ్ విద్య నాణ్యత దెబ్బతింది. ఆయా కళాశాలలు మూతపడ్డాయి. నాణ్యతలేని ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన వేల, లక్షల మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు నిరుద్యోగులుగా మన కళ్ల ముందే కనిపిస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యతో పోలిస్తే వైద్య విద్యలో ఫ్యాకల్టీ ప్రాధాన్యం అధికంగా ఉంటుంది. ఇదే విషయాన్ని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారు. దీనిని సాకారం చేయాల్సి ఉంది. తెలుగునాట ఇద్దరు సిఎంలు కూడా ఈ రెండు రంగాలను పట్టాలకెక్కించాల్సిందే. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్‌లతో పనిలేకుండా చేయగలగాలి. అప్పుడే రాష్ట్రాలు పురోగమిస్తాయి.

అమ్మల్లోకి గాజా ఒప్పందం

మొదటిపేజీ తరువాయి..

తమ వద్ద ఉన్న 48 మంది బందీలను హమాస్ విడిచిపెట్టనుంది. అయితే, ఇందులో 20 మందే సజీవంగా ఉన్నారు. వీరిని గాజాలోని మూడు ప్రాంతాల్లో హమాస్ విడుదల చేయనుంది. ఇందుకు ప్రతిగా 2వేల మందికి పైగా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసేందుకు ఇజ్రాయెల్ అంగీకరించింది. . ఈ విడుదల కార్యక్రమం ముగిసిన తర్వాత ట్రంప్ శాంతి ప్రణాళికలో రెండో దశపై చర్చలు ప్రారంభమవుతాయి. ఇందులో హమాస్ ఆయుధాలను త్యజించడం.. గాజా నుంచి ఇజ్రాయెల్ దళాల ఉపసంహరణ ప్రధాన అంశాలు. ఈ చర్చలకు అమెరికా, ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో కీలక పాత్ర పోషించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోమవారం ఇజ్రాయెల్, ఈజిప్టులలో పర్యటించనున్నారు. తొలుత ఆయన జెరూసలెంలో ఇజ్రాయెల్ పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తారు. బందీల కుటుంబసభ్యులను కలుస్తారు. అక్కడి నుంచి ఈజిప్టు వెళతారు.2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై దాడి చేసి 1200 మందిని హత్య చేసి, 251 మందిని హమాస్ అపహరించిన సంగతి తెలిసిందే. వారిలో కొంతమందిని గతంలో విడుదల చేసింది. కొందరిని ఇజ్రాయెల్ సైన్యం రక్షించింది. మరికొంతమంది ప్రాణాలు కోల్పోయారు. మిగిలినవారిని హమాస్ ఇప్పుడు విడిచిపెడుతోంది. హమాస్‌తో యుద్ధ విరమణను స్వాగతిస్తూ, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసించారు. థాంక్యూ వెరీమచ్ బీబీ, గొప్పపని చేశావని ప్రధాని బెంజమిన్ నెతన్యాహును పొగిడారు. రెండేళ్లుగా తమ చెరలో ఉన్న బందీలను హమాస్ విడిచిపెట్టిన తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ చట్టసభలో మాట్లాడుతూ.. మధ్యప్రాచ్యంలో సరికొత్త చరిత్ర ఉదయిస్తోంది. ఈ పవిత్ర భూమిలో శాంతి వీచికలు వీస్తుండగా ఆకాశం నిర్మలంగా మారింది. తుపాకులు మూగబోయాయి. ప్రస్తుతం అమెరికాలో ఉన్న స్వర్ణయుగం ఇజ్రాయెల్‌లో ప్రారంభమైంది. బందీలు తిరిగివచ్చారు. ఈ మాట చెప్పడం ఎంతో బాగుంది. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి మేం సమయాన్ని వృథా చేస్తున్నామని చాలామంది అన్నారు. కానీ మేం సాధించాం అని ట్రంప్ అన్నారు.

ఇచ్చిన హామీలకు రేవంత్

మంగళం

మొదటిపేజీ తరువాయి..

రేవంత్‌కే తెలుసునని ఎద్దేవా చేశారు. ఇది కేవలం ఓట్ల కోసమే చేస్తున్న రాజకీయ నాటకమని, గెలవలేక పక్క దారులు పడుతున్నారని ఆయంబ విమర్శలు గుప్పించారు. ఒక్క ఇంట్లోనే 40 దొంగ ఓట్లు రాయించుకున్నారని విమర్శించారు. గత ఎమ్మెల్యే గోపీనాథ్ మరణంపై ఆయన సంతాపం వ్యక్తం చేస్తూ.. ఆ కుటుంబం అనాధ కాదు. ఆ కుటుంబానికి మేమందరం అండగా ఉన్నాం. ఈరోజు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరం జూబ్లీహిల్స్‌లో వారికి బలం ఇవ్వడానికి వచ్చాం అని అన్నారు. ఇక జూబ్లీహిల్స్‌లో పోరు మొదలైందని.. ప్రజలు మన దిక్కు ఉన్నారని, నిజం మన దిక్కు ఉంది, ధర్మం మన దిక్కు ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ మోసం చేసినందుకు ప్రజలు స్వయంగా సమాధానం చెబుతారని.. మోసపోయిన ప్రజలు, ముఖ్యంగా మహిళలు, ఈసారి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని పేర్కొన్నారు. ఈ నెల రోజులు ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి నిజం చెప్పాలని.. జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగరడం మనందరి లక్ష్యం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పెద్దలు ముసలమ్మలకు, ముసలయ్యలకు నెలకు రూ.4000 ఇస్తామని చెప్పారు. ఇప్పుడు 24 నెలలు గడిచాయి.. ఒక్క పైసా ఇచ్చారా? బాకీ మొత్తం రూ.48,000 అయ్యింది. అలాగే 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పిన హామీ కూడా నెరవేర్చలేదు. నిరుద్యోగ భృతి, మహాలక్ష్మి పథకం అన్నీ మాటలకే పరిమితం అయ్యాయని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బాకీల లెక్కను ప్రజల ఇంటింటికీ తీసుకెళ్లాలి. ప్రతి ముసలమ్మకు రూ.48,000, ప్రతి మహిళకు రూ.50,000 బాకీ ఉన్నదని బాకీ కార్డుతో చెప్పాలి. ఈ సారి కాంగ్రెస్ మోసానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను అత్యంత అవినీతి రాష్ట్రంగా మార్చేశారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు విమర్శించారు. ఏ పని జరగాలన్నా కాంగ్రెస్ నేతలు కమిషన్లు అడుగుతున్నారని ఆరోపించారు. రహమత్‌నగర్‌లో పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే ఆరు గ్యారంటీలు అమలవుతాయి. మా హయాంలో పేదల కోసం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశాం. అక్కడ పనిచేసే వైద్యులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదు. ఔషధాలు కూడా ఉండటం లేదు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లే కూలుస్తున్నారు.. పెద్దలవి కూల్చడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఆరు గ్యారంటీలు పంద రోజుల్లో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలు ఇచ్చిందని.. 700 రోజులు దాటినా వాటిని అమలు చేయడం లేదని.. అందుకే అందుకే రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సురుకు తగలాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చాలా ముఖ్యమైన ఎన్నిక అని..యావత్ తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడితే రేవంత్ రెడ్డికి కనువిప్పు కలుగుతుందని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారన్నారు. లేకుంటే ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టినా, హామీలు అమలు చేయకపోయినా, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చినా నాకే ఓటు వేశారని రేవంత్ అంటాడని చెప్పారు. ఉద్యోగాలు రావాలన్నా.. పింఛన్లు రావాలన్నా, పథకాలు అమలు కావాలన్నా, హైడ్రా ఆగాలన్నా బీఆర్ఎస్ పార్టీ గెలవాలి, మాగంటి సునీతా గెలవాలన్నారు. రెండేళ్లలో రేవంతు రెడ్డి రాష్ట్రాన్ని అవినీతిమయంగా చేసిందని.. కేసీఆర్ ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దితే, అత్యంత అవినీతి రాష్ట్రంగా తయారు చేసిందని మండిపడ్డారు. బిల్డింగ్ పర్మిషన్‌కు స్క్వేర్ ఫీట్‌కు రూ.75, ఫైనాన్స్ బిల్లు క్లియర్ కావాలంటే 12శాతం కమిషన్ ఇవ్వాలట అంటూ ఆరోపించారు. ఇట్లు జాగ, భూముల సమస్యలు పరిష్కారం కావాలంటే 40 శాతం భూములు రాసివ్వాలట.. మొత్తం పర్సెంటేజీలు డిసైడ్ చేసిందని ధ్వజమెత్తారు. ఒకప్పుడు తెలంగాణ అంటే పెట్టుబడులకు స్వర్గధామమని.. తెలంగాణ ఏ పథకం ప్రారంభిస్తే దేశం మొత్తం ఆ పథకం ప్రారంభించేదని.. తెలంగాణ అనుసరిస్తే, దేశం ఆచరించేదన్నారు. ఒక రాష్ట్రం ఎట్ల ఉండాలో కేసీఆర్ తయారు చేస్తే, రాష్ట్రం, సీఎం ఎట్ల ఉండగూడదో రేవంతు తయారు చేసిందని విమర్శించారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. గాంధీ టోపీలు పెట్టి ప్రజలను మోసం చేశారని.. కేసీఆర్ 350 బస్తీ దవాఖానలు ప్రారంభించారని.. ఉచితంగా పరీక్షలు చేసే విధంగా డయాగ్నోస్టిక్స్ సెంటర్లు ప్రారంభిస్తే రేవంత్ ప్రభుత్వం బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టించిందని.. ఆరు నెలలుగా బస్తీ దవాఖానల వైద్య సిబ్బంది జీతాలు చెల్లించడం లేదు, మందులు లేవన్నారు. వాళ్లకు జీతాలు ఇవ్వకుండా మీకు వైద్య సేవలు అందకుండా రేవంత్ రెడ్డి చేస్తున్నాడని ధ్వజమెత్తారు. బస్తీ దవాఖానలు చూస్తే కేసీఆర్ గుర్తుకు వస్తారు, కాబట్టి బస్తీ దవాఖానల ఉనికి లేకుండా చేస్తున్నడని.. నీళ్ల బిల్లులు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నపుడు 20వేల లీటర్ల వరకు బిల్లులు లేవని.. రేవంతు వచ్చిండు బిల్లులు వసూలు చేస్తున్నారన్నారు. జూబ్లీహిల్స్‌లో గెలుపు మాగంటి సునీతమ్మ గెలుపు మాత్రమే కాదని.. తెలంగాణ ప్రజల గెలుపు అని తెలిపారు. హైడ్రా పెట్టి పెద్దోళ్ల ఇండ్లు కూల్చుతలేదు గానీ, పేదోళ్ల ఇండ్లు కూల్చుతున్నడని.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి చీఫ్ విప్, గాంధీల ఇండ్లు, భూములు హైడ్రాకు ఎందుకు కనబడటం లేదని.. గరీబోళ్ల ఇండ్లే హైడ్రాకు కనబడుతున్నాయా? అంటూ నిలదీశారు. 'హైడ్రా కతం హోనాహే.. కాంగ్రెస్ కో హరానేహే.. హైడ్రా బంద్ హోనాతో .. మాగంటి సునితమ్మకో జితానాహే' అన్నారు.

లాలూ కుటుంబానికి ఢిల్లీ కోర్టు షాక్

..మొదటిపేజీ తరువాయి

సతీమణి రబ్రీదేవీ, కుమారుడు తేజస్వీ యాదవ్‌పై సోమవారం ఢిల్లీ కోర్టు అభియోగాలు మోపింది. ఈ కేసులో వారు విచారణను ఎదుర్కోనున్నారు. వచ్చే నెల బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఎన్డీయే, లాలూ పార్టీ ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారం కోసం హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. ఈ సమయంలో అవినీతి కేసులో కోర్టు ఆదేశాలు లాలూ కుటుంబానికి షాక్ అనే చెప్పొచ్చు. ప్రత్యర్థులు తమ ప్రచారంలో ఈ కేసును ఎత్తి చూపే అవకాశం ఏర్పడింది. బిహార్‌లో అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయి.లాలూ ప్రసాద్ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ఐఆర్‌సీటీసీ హోటళ్ల నిర్వహణ కాంట్రాక్టులు కేటాయించడంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. మోసం, కుట్ర, అవినీతి నిరోధక చట్టం కింద రౌజ్ అవెన్యూ కోర్టు లాలూ కుటుంబంపై అభియోగాలు నమోదుచేసింది. రైల్వే మంత్రిగా తన పదవిని దుర్వినియోగం చేశారని ఈ సందర్భంగా న్యాయస్థానం వ్యాఖ్యానించింది. తాము ఏ తప్పూ చేయలేదని లాలూ, తేజస్వి కోర్టుకు వెల్లడించగా.. అసలు ఇది తప్పుడు కేసు అని రబ్రీ దేవీ పేర్కొన్నారు. 2004-2009లో లాలూ రైల్వే మంత్రిగా పని చేశారు. ఆ సమయంలో ఐఆర్‌సీటీసీ హోటళ్ల నిర్వహణ కాంట్రాక్టుల కేటాయింపులో అవినీతి జరిగిందనేది ఆరోపణ. ఆ కాంట్రాక్టులను సుజాత హోటల్‌కు అప్పగించారు. ఆ ఒప్పందానికి బదులుగా లాలూ యాదవ్ ఒక బినామీ కంపెనీ ద్వారా ఖరీదైన ప్రాంతంలో మూడు ఎకరాల భూమిని పొందారని సీబీఐ పేర్కొంది. ఈ వ్యవహారంలో 2017లో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. నిందితులపై అభియోగాలు మోపేందుకు తగిన సమాచారం ఉందని కోర్టుకు వెల్లడించింది. ఆ వాదనను లాలూ న్యాయవాది తోసిపుచ్చారు.

రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

మొదటిపేజీ తరువాయి..

విచారణకు మాజీ జడ్జి సారథ్యంలో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిల్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. తాను ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని పిటిషనర్ అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని ఎన్డీయే

ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధానమంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు. త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధంగా ఓట్లు దొంగలించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో ఓట్ల చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని.. బిహార్‌లో మాత్రం భాజపా, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని వ్యాఖ్యానించారు. కాగా రాహుల్ చేసిన ఆరోపణలు భాజపా నేతలు, ఎన్నికల కమిషన్ అధికారులు ఖండించారు. తాజాగా దీనిపై పిల్ వేయగా సుప్రీం తిరస్కరించింది. ఎన్నికల జాబితాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయంటూ లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల పలు సందర్భాల్లో ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల జాబితా అవకతవకలపై ఆగస్టు 7న రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఉటంకిస్తూ న్యాయవాది, కాంగ్రెస్ సభ్యుడు రోహిత్ పాండే ఈ పిటిషన్ వేశారు. ఎన్నికల జాబితా సన్నాహకాలు, నిర్వహణ, పబ్లికేషన్ విషయాల్లో ఈసీ పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోర్టును ఆయన కోరారు. అర్హవంతమైన వెరిఫికేషన్, ఆడిట్, పబ్లిక్ స్క్రూటినీకి వీలుగా మెషీన్-రీడబుల్ ఫార్మెట్‌లో ఎన్నికల జాబితాను పబ్లిష్ చేయాలని కూడా కోరారు.

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

నెం.జి2/1291/2025 తేది: 20-09-2025
గెజిట్ నెం.137/2025

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

ఫారం – 6

ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్హాపూర్ మండలంలోని చింతలపల్లి గ్రామము వద్ద ప్యాకేజ్ నెం. 27 డిస్ట్రిబ్యూటరి 32 మైనర్ 5 ఎల్ కెనాల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.4.00 గుంటలు / సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి-32 మైనర్ 5ఎల్ కెనాల్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి. నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ||లు 4.00 గుం|| భూమి డిస్ట్రిబ్యూటరి-32 మైనర్ 5ఎల్ కెనాల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము:చింతలపల్లి మండలం:కొల్హాపూర్ జిల్లా:నాగర్‌కర్నూల్

క్ర.స.	సర్వే నెం. / ఎస్.నెం.	పట్టా/ ఇనాం etc.,	భూ వర్గీకరణ మెట్ట/ తరి/ తడి	భూ సేకర ణకు ప్రతి పాదిం చిన ని స్తీర్ణం ఎ. గుంటలు	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన పాక్షిక గం యింతర వ్యక్తులు	సరిహద్దులు				వెట్టు		నిర్మాణములు		
						ఉ	ద	ఉ	ప					
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	
1	619	పట్టా	మెట్ట	0.21	నారాయణ గౌడు తండ్రి (0.21) పబ్బా నారాయణ గౌడు తండ్రి నాగయ్య పబ్బా శ్రీవాణి భర్త సురేందర్ గౌడు కాశీం దేవమ్మ భర్త రాముడు కాశీం శివ శంకర్ తండ్రి రాముడు వినోద్ బాబు తండ్రి వెంకట్రావు మామిడి నవీన్‌రెడ్డి తండ్రి మోహన్‌రెడ్డి	615	619	619	619	లేదు	లేదు	లేదు	లేదు	
2	615	పట్టా	మెట్ట	1.17	సురేందర్ గౌడు తండ్రి (0.16) బుచ్చన్న గౌడు తండ్రి (0.10) లచ్చన్న తండ్రి (0.31) పి.యుగెందర్ తండ్రి బిచ్చన్నగౌడు పబ్బా శేఖర్ గౌడు తండ్రి నారాయణ గౌడు పబ్బా నరెందర్ గౌడు తండ్రి నారాయణ గౌడు పబ్బా శ్రీవాణి భర్త సురేందర్ గౌడు పబ్బా లక్ష్మి భర్త జగదీశ్వర్ గౌడు పబ్బా జగదీశ్వర్ గౌడు తండ్రి బుచ్చన్న గౌడు పి.జ్యోతి భర్త బాలకృష్ణ గౌడు	614	619	615/3	615/1	లేదు	లేదు	ల

మావాలా జాతీయ రహదారిపై ప్రాణాలు కోల్పోయిన గోమాత

మావాలా అక్టోబర్ 13, (ప్రజ్యాజ్యోతి) : ఆదిలాబాద్ జిల్లా మావాలా జాతీయ రహదారిపై ఓ మూగజివి ప్రాణాలు కోల్పోయింది రహదారి దాటుతున్న సమయంలో ఓ గుర్తు తెలియని కంటైనర్ ఆవును డి కొనడంతో అక్కడికి అక్కడే కుప్ప కూలింది, అది గమనిం చిన స్థానికుడు పృథ్వి గోమాత ఫౌండేషన్ చైర్మన్ వి.సురేష్‌కు సమాచారం అందించాడు, ఫౌండేషన్ సభ్యులు చేరుకొని జె.సి. బి.సహాయంతో పోలీసు మరియు మావాలా గ్రామస్థుల సమక్షంలో ఆవుకు అంత్యక్రియలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గోమాత ఫౌండేషన్ చైర్మన్ వి. సురేష్ సంతోష్ రాజశేఖర్ అమూల్ ఆశిష్ సాయి కిరణ్ పృథ్వి పాల్గొన్నారు.

ఘనంగా పాయల్ శరత్ జన్మదిన వేడుకలు

అదిలాబాద్ టౌన్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : అదిలాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాయల శంకర్ తనయుడు పాయల్ శరత్ జన్మదిన వేడుకలు సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సాత్నాల బిజెపి మండల నాయకులు పాయల్ శరత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సాత్నాల మండల జడ్పిటిసిఇంచార్జి పోతరాజు రమేష్ మాట్లాడుతూ పాయల్ శరత్ తండ్రికి తగ్గ తనయుడు అని, పిలిచిన వెంటనే నిత్యం స్పందిస్తూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్న పేదల యువ నాయకులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు అస్తక్ సుభాష్, ఎంపిటిసి ఇంచార్జ్ సురేష్, మాజీ మండల ఉపాధ్యక్షుడు ఉగ్గే వసంత్, రామాయి ఎంపీటీసీ మహేష్, దొడ అశోక్, బాలు, సంతోష్, పోశెట్టి, రవి, సోము, దత్తు,సామ లింగారెడ్డి సాయి పాల్గొన్నారు.

చిన్నారులు శారీరకంగా మానసికంగా ఎదగాలంటే పోషక ఆహారం అవసరం - సిడిపిఓ నాగలక్ష్మి

లక్ష్మణ చాంద, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు ప్రధానంగా పోషకాహారం అత్యవసరమని నిర్మల్ సిడిపిఓ నాగలక్ష్మి అన్నారు. మండలంలోని వడ్యాల్ గ్రామంలో సోమవారం రోజున నిర్వహించిన "పోషణ అభియాన్-పోషణమాసం "కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సంధర్భంగా చిన్నారులందరూ మానసి కంగా, శారీరకంగా చాల దృడంగా ఎదగాలంటే తప్పకుండా పోషకాలు ఉన్న ఆహారాన్ని ఇవ్వాలన్నారు. ఆహారం గురించి అంగన్వాడి టీచర్ల సలహాలను పోషకులు పాటించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వార ప్రభుత్వం సరఫరా చేస్తున్న పోషకాహరంతో పాటు టీచర్ల సలహాల ప్రకారం పలు రకాల పండ్లు, కూరగాయలు, పప్పుదినుసులను నిత్యం కూరలుగా ఉపయోగించాలన్నారు. పోషక విలువలు గల ఆహార పదార్థాలను ప్రధర్షించారు. ఆయా పదార్థం యొక్క పోషక విలువలను వివరించారు. అలాగే అన్నప్రాసన -అక్షర అభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ ఎసిడిపిఓ మానస,సూపర్ వైజర్ పసుపుల బాగ్యవతి, అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, పోషకులు తదితరులు ఉన్నారు.

ప్రజలు పార్టీలవల్లే ప్రభుత్వాల ఏర్పాటు

- కార్యకర్తలను ఉత్సాహపరచిన ప్రసంగం
- డిసిసి అధ్యక్షుని ఎంపిక సమీక్షలొ
- ఏఐసిసి పరిశీలకులు, కర్ణాటక ఎమ్మెల్యే అజయ్ సింగ్ వెల్లడి

ఖానాపూర్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : ప్రజా సంక్షేమం పార్టీల వల్లే ప్రభుత్వాలు ఏర్పడతాయని ప్రభుత్వాల వల్ల పార్టీలు ఏర్పడమని ఏఐసిసి పరిశీలకులు కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే అజయ్ సింగ్ అన్నారు సమస్త గత పునర్ జీవన ఉద్యమ కార్యక్రమంలో భాగంగా (సంఘటన్ సీజన్ అభియాన్) ఎం ఎల్ ఎ బొజ్జు పటేల్ అధ్యక్షతన జరిగింది నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుని ఎంపిక సమీక్ష పరిశీలనలో భాగంగా ఖానాపూర్ పట్టణంలోని జెకె ఫంక్షన్ హాల్ లో ఖానాపూర్ బ్లాక్ కాంగ్రెస్ 4 మండలాలకు చెందిన కార్యకర్తల సమావేశంలో సోమవారం మధ్యాహ్నం పాల్గొనిఅజయ్ సింగ్ ప్రసంగించారు జిల్లా లొని 3నియోజక వర్గాల్లో రాబోవు 2028ఎన్నికల్లో గెలుస్తాం అన్నారు ఆధ్యాంతం ఆయన ప్రసంగం సూక్తులతో చమత్కారంగా కార్యకర్తల్ని ఉత్తేజపరిచారు ఇప్పుడు మూడు రాష్ట్రాలు కాంగ్రెస్ అధికారంలో ఉందని రానున్న రోజుల్లో దేశంలోనూ పాగా వేస్తుందని అన్నారు కర్ణాటక ప్రభుత్వ పథకాలను కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ పథకాలుగా వివిధ రాష్ట్రాల్లో విస్తరింప చేస్తున్నారంటే కాంగ్రెస్ ప్రజలకు చేరవయ్యే పథకాలను చేస్తుండడానికి నిదర్శనం అని అన్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ ఓటు చోరీతోతో గద్దెనెక్కిందని విమర్శించారు. గత అనేక దశాబ్దాలుగా ప్రజా క్షేత్రంలో ఉండి పనిచేసిన వ్యక్తులకు తప్పక పదవులు వరిస్తాయని నాడు పదవుల కోసం పైరవీలుగా ఢిల్లీకి వచ్చేవారని ఇప్పుడు ఢిల్లీ ప్రజాక్షేత్రంలో ఉండి సమస్త గత పదవుల్ని పంచేందుకు పరిశీలనకు తమను నియమించింది అని అన్నారు ప్రభుత్వాలు రావడానికి పార్టీ పదవుల్లో ఉన్న వ్యక్తులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు నిర్మల్ జిల్లా అధ్యక్షపదవికి దరఖాస్తు పెట్టుకున్న వ్యక్తిగత %ళి%గా వ్యక్తులతో పాటు పలువురు పార్టీ సామాన్య కార్యకర్త నుంచి పరిశీలించి నిజమైన వ్యక్తుల్ని అధ్యక్షులు నియమించేందుకు కృషి చేస్తామని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఆకర్షణ పథకాలు ఏర్పాటు చేసి పంచే కార్యక్రమాలను ప్రజల ముంగిటకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ రాష్ట్ర పరిశీలకులు జితేందర్ చంద్రశేఖర్ రెడ్డి లకావత్ ధన్వంత్ తరి కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్ డిసిసి అధ్యక్షులు కూచాడ శ్రీహర్రావు నాయకులు పత్తి రెడ్డి రాజశేఖర్ రెడ్డి వెంపటి రాజేశ్వర్ కృష్ణవేణి తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు మండల స్థాయి పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఖానాపూర్ కడెం దస్తురాబాద్ పెంబి కు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు

సస్తే కానీ స్పందించరా...

- అధికారులకు సహకరిస్తున్న రోడ్లు
- స్పీడ్ బ్రేకర్లుగా మారి గుంతలు పడ్డ రహదారులు

కాగజ్‌నగర్ రూరల్: అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : కొమరంభీం జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రధాన రహదారులు ఇప్పుడు ప్రమాదాల బాట పట్టాయి. అధికారుల మరియు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో నగర రోడ్లు బీభత్సంగా మారాయి. ఫ్లైఓవర్ ఇరుపక్కల రోడ్లపై ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలు, రాత్రి వేళల్లో రహదారి ఎక్కాలంటే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. ప్రతిరోజూ వేలాది మంది ఈ రహదారి ద్వారా కాగజ్‌నగర్ పట్టణానికి రాకపోకలు సాగిస్తున్నారు. అయితే, రోడ్డు పరిస్థితి దారుణంగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల పెద్దవాగు సమీపంలో రోడ్డు గుంతలో వాహనాలు పడి పలువురు గాయపడ్డ సంఘటనలు చాలా ఉన్నాయి, అంతే కాకుండా అదే సమీపంలో గత కొన్ని రోజుల క్రిందట ఆక్సిడెంట్ జరిగి ఒకరి నిండు ప్రాణాలు ఉచితార్థంగా కోల్పోయారు మరియు మరి ఒకరి కాలు ఫ్యాక్చర్ అయి ఇంకా కొలుకోలేక ఇబ్బంది పడుతున్న ఘటన ప్రజల్లో ఆందోళన రేపింది. రోజూ ఈ రహదారి మీదుగా వెళ్లాలి అనిపిస్తే గుండె బరువుగా అవుతుంది. వర్షం పడితే గుంతలు కనిపించవు. అప్పుడు ప్రమాదం తప్పదు అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాల సీజన్ ముగిసినప్పటికీ అధికారులు పరిస్థితిని సరిదిద్దే ప్రయత్నం చేయకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మరమ్మతులు చేపట్టకుండా సోద్యం చూస్తున్నారు అని ప్రజలు మండిపడుతున్నారు.

సంబంధిత మున్సిపల్ అధికారులు, ఆర్‌అండ్‌బీ శాఖ తక్షణమే చర్యలు తీసుకుని రోడ్లను మరమ్మతు చేయాలని, లేకపోతే పెద్ద ప్రమాదాలు తప్పవని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.

42 శాతంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

జన్నారం, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : హైకోర్టు ఇచ్చిన స్టే ని వేకెట్ చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ తో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాన రహదారిపై బీసీ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ జాతీయ రాష్ట్ర బీ సీ సంఘాల పిలుపు ననుసరించి మండల బీసీ సంఘం తరపున జాతీయ రహదారుల దిగ్బంధం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రములో రాస్తా రోకో నిర్వహించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన బీసీలకు 42 శాతం హామీని నిలబెట్టుకోవాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో కుల గణన చేపట్టడమూ అసెంబ్లీలో బీ సీ బిల్లు ప్రవేశపెట్టే ఆమోదించడమూ, గవర్నర్ కి బిల్లును పంపించడం చివరికి జీ ఓ నెంబర్ 9 నీ విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ విషయంగా రెడ్డి జాగృతి సంఘం తరపున హైకోర్టులో కేసు వేయడం వలన స్టే విధించింద దారుణం అన్నారు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయినాయనీ, మండిపడ్డారు. హైకోర్టు ఇచ్చిన స్టే వేకేట్ చేసి 42 శాతం బీ సీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరుతూఅన్నారు. ధర్నా చేస్తున్న సమయంలో రోడ్డు కిరువైపులా భారీ వాహనాలు నిలిచిపోవడంతో స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి బీసీ సంఘ నాయకులతో మాట్లాడడంతో ధర్నాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్, మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, ప్రధాన కార్యదర్శి సంద గోపాల్, మామిడి విజయ్, ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఐలవేణి రవి మహేంద్ర సంఘం నాయకుడు పిల్లి మల్లయ్య కోడి జుట్టు రాజయ్య, ఒడిపెల్లి రామన్న ఒడిపెల్లి రాజేష్, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంద్ర పురుషోత్తం, పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న, మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, మున్నూరు కాపు సంఘం పౌనకల్ పట్టణ ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ముంజంపెల్లి సాయి కనికరపు గంగాధర్ గడ్డం సత్తయ్య, ఈర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అలై బలై

మంచిర్యాల, 13, అక్టోబర్ (ప్రజాజ్యోతి) : శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ మైన్ లో సోమవారం తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం ఆధ్వర్యంలో అలై బలై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతితులుగా యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి,,ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ లు హాజరు అయ్యారు. ఇటీవల మైన్ లో నూతనంగా ఏర్పాటు అయిన మైన్ ఫిట్ కమిటీ పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.మైన్ ఫిట్ సెక్రెటరీగా జైపాల్ రెడ్డి, అసిస్టెంట్ పిట్ సెక్రెటరి గా రాజేంద్రప్రసాద్ లను నియమిస్తూ షిఫ్ట్ ఇన్చార్జిలను, ఆర్గనైజింగ్ సెక్రెటరీలను,ఎగ్జిక్యూటివ్ మెంబర్లను ట్రెజరర్‌ను నియమిస్తూ ఈ మైన్లో యూనియన్ బలోపేతం దిశగా ఈ కమిటీ సభ్యులను నియమిం చడం జరిగిందని నాయకులు తెలిపారు. ఎన్నుకోబడిన సభ్యుల నియామక పత్రాని మైన్ మేనేజర్ కే.శ్రీనివాస్‌కు అందించి ఆయనకు పరిచయంచేశారు..నాయకులు మాట్లాడుతూ, యాజమాన్యానికి పూర్తి సహాయ సహకారాలు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి ఉండాలని యూనియన్ సపోర్ట్ కూడా ఉంటుందని, మంచి ఐ. ఆర్. రిలేషన్ మైంటైన్ చేస్తూ కంపెనీ అభివృద్ధిలో కార్మికుల వెల్ఫేర్,హక్కుల అభివృద్ధిలో పాలు పాలుపంచుకోవాలని కోరారు. అదేవిధంగా మైన్ లో యూనియన్ సభ్యత్వం కూడా నిర్వహించారు. కార్మికుల దగ్గరికి వెళ్తూ టీబీజీకే ఎస్ చేసిన అభివృద్ధి పనులను కార్మికులకు వివరిస్తూ కార్మికులను చంద కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ సెంట్రల్ జాయింట్ సెక్రెటరీ పానుగంటి సత్తయ్య, సెంట్రల్ నాయకులు పెట్ట.. లక్ష్మణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, సెంట్రల్ నాయకులు లాల, బ్రాంచ్ సెక్రటరీ వెంగల కుమారస్వామి, బ్రాంచ్ నాయకులు దేవేందర్, నేడు ఎన్నుకోబడిన మైన్ ఫిట్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13, (ప్రజాజ్యోతి) : ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని చెప్పారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు విద్యాసంస్థల్లో వంద శాతం ఉపాధ్యా యులు, విద్యార్థుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారులు అందరూ ప్రభుత్వ విద్యాసంస్థలను నిరంతరం తనికి చేస్తూ ఉండాలని చెప్పారు. ఈ నెల 15 వ తేదీ నుంచి నవంబర్ 14 వ తేదీ వరకు పశువుల్లో ఫుట్ అండ్ మౌత్ వ్యాధి నిర్మూలనకు గాను టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న వరద నష్ట నివారణ బకాయిలు చెల్లించేలా తహశీల్దార్లు చొరవ చూపాలని పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అర్లి (బి)లో వైభవంగా బతుకమ్మ నిమజ్జనం..

అదిలాబాద్ టౌన్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : అదిలాబాదు మండలం అర్లి (బి) గ్రామంలో సోమవారం సాయంత్రం మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ నిమజ్జనం చేశారు. మహిళలు చిన్నారులు పూలను సేకరించి బతుకమ్మను అందంగా తీర్చిదిద్దారు. డప్పులు, మేళ తాళాల మధ్య బతుకమ్మలను చేతబట్టి లయబద్ధంగా బతుకమ్మ పాటలు కోలాటాలు చప్పట్లతో ఆనందోత్సవాల మధ్య ముందుకు సాగారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ పాటలతో మహిళలు కొలలు వేశారు. స్థానిక వాగులో నిమజ్జనం చేశారు. అనంతరం వారి వెంట తెచ్చుకున్న సద్ది మూటలను ఒకరికి ఒకరు పంచుకుంటూ ఆనందంగా ప్రసాదాలు స్వీకరించారు.

రెబ్బెన మండల దేవుల గూడా ప్రాంతంలోని జాతీయ రహదారి సమస్యపై కలెక్టర్‌కి వినతి పత్రం

రెబ్బెన, అక్టోబర్ 13 ప్రజాజ్యోతి : ప్రభుత్వ ఆసుపత్రికి ఇతర ప్రభుత్వ కార్యాలకు విచ్చేసే వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇట్టి సమస్యను గౌరవ జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన రెబ్బెన మండల నాయకులు దానికి సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడడం జరిగినది ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగినది

జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- తుడుం దెబ్బ మండల అధ్యక్షులు మాడవి భీంరావ్

వాంకిడి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : వాంకిడి మండల కేంద్రంలోని కొమరం భీమ్ చౌక్‌లో బుధవారం రోజు నిర్వహించే దసరా ఉత్సవాల్లో భాగంగా 85వ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి మండల కేంద్రంలోని ఆదివాసి సంఘాల నాయకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుడుం దెబ్బ మండల అధ్యక్షులు మడవి భీమ్రావు, ఉపాధ్యక్షులు గుండి రాజయ్య, పూజారి కొమరం శ్యామ్ రావు ఒక ప్రకటనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ గౌరవ అధ్యక్షులు ఉరుక రాము, జుగునాక భీంరావ్, ఎలమల భూమయ్య, మడవి చందు, కొడ్నాకే మారుతి,సోయం మనకు, తదితరులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ అప్పగింత

వాంకిడి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : వాంకిడి కు చెందిన తక్సండే ప్రేమ్ సాగర్ రెడ్మీ మొబైల్ వాంకిడి మార్కెట్ ఏరియాలో పోవడం వల్ల వాంకిడి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితుడికి అప్పగించడం జరిగింది. ఈ సంద ర్భంగా వాంకిడి ఎస్ ఐ మహేందర్ మాట్లాడుతూ మొబైల్ పోయిన లేదా దొంగిలించబడిన ప్రతి ఒక్కరూ కూడా త్వరగా స్పందించి సిఇఐ ఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది తెలియజేశారు. ఈ మొబైల్స్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీమ్ అభినందించినారు.

బోదకాలుపై సర్వే

జన్నారం, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : బోదకాలు వ్యాధి నియంత్రణే లక్ష్యంగా ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వే (టాస్)లో భాగంగా జన్నారం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిధిలోని గాంధీ నగర్‌లో రాండమ్ సర్వే నిర్వహించినట్లు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఉమాశ్రీ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని జన్నారం గాంధీనగర్‌లో మంగళవారం, రోటి గూడ గ్రామం గీత నగర్ లో15,16 తేదీలలో మురిమడుగు గ్రామంలో 17, 18 తేదీలలో కవ్వాల గ్రామంలో 21, 22 తేదీలలో బోదకాలు సర్వే నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులం దరూ సహకరించాలని జన్నారం ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జరిగిన సర్వేలో డాక్టర్ లక్ష్మి, రాంబాబు, హెల్త్ సూపర్వైజర్, కొల్లూరి కమలాకర్ హెల్త్ అసిస్టెంట్, పోచయ్య హెల్త్ అసిస్టెంట్ సుభక్త ఏఎన్ఎం సత్యం ల్యాబ్ టెక్నీషియన్ మాధవి వజ్ర మాల ఆశాలు పాల్గొన్నారు.

గ్రామంలో ఆశృతకు ఘన సన్మానం

జన్నారం, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : జన్నారం మండలం రోటిగూడ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన పులిశెట్టి నగేష్-భాగ్యలక్ష్మి దంపతుల కూతురు ఆశృత ఎంబీబీఎస్ సీటు సాధించి గ్రామానికి పేరు తెచ్చింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు యాతం నగేష్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని ఆశృతకు అభినందనలు తెలిపారు.

ఈ నెల 25 తేదీలోపే సీసీఐ సెంటర్లో పత్తి కొనుగోలు

– కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ నమోదైన పత్తినే కొనుగోలు: మఖ్తల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ సెక్రెటరీ భారతి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి): పత్తి పంట పొలాల నుండి పత్తి సేకరణ (పత్తి వేరడం) జరుగుతున్నందున దీపావళి పండుగ తర్వాత 25 తేదీలోపే సిసిఐ పత్తి కొనుగోలు సెంటర్లను ప్రారంభించనున్నట్లు మఖ్తల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ సెక్రెటరీ భారతి తెలిపారు. అయితే అంతకుముందే ప్రతి సాగుబడి చేసిన రైతు ప్రభుత్వానికి పత్తిని అమ్ముకునేందుకు కపాస్ కిసాన్ యాప్ ద్వారా తప్పకుండా స్లాట్ నమోదు చేసుకోవాలని అప్పుడే రైతు తాను పండించిన పత్తి పంటను అమ్ముకునేందుకు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవడం వల్ల కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాసే బాధ రైతులకు తప్పుతుందని స్లాట్ ద్వారా తమకు కేటాయించిన రోజే కొనుగోలు కేంద్రానికి పత్తిని తీసుకువచ్చి అమ్ముకోవచ్చని ఆమె తెలిపారు. పత్తిలో తేమ 8% శాతము నుండి 12% శాతంలోపు మొదటి రకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పంటకు ప్రకటించిన కనీస మద్దతు ధర 8110/- రూ నుండి చివరి రకానికి 7689/- రూ ధరను రైతు నమోదు చేసుకున్న వివరాల ప్రకారం వారి ఖాతాలో జమ చేస్తుందని ఆమె తెలిపారు. కావున రైతులు పత్తిలో తేమ శాతము 12% మించకుండా ఉండి, 8% నుండి 12% మధ్య ఉన్న పత్తికి మాత్రమే మద్దతు ధర లభిస్తుంది. తేమ శాతం ఎక్కువ ఉన్న పత్తికి తక్కువ మద్దతు ధర లభిస్తుందని రైతులు తమ పత్తిని పూర్తిగా ఎండబెట్టి తేమ శాతం తక్కువగా ఉందని నిర్ధారించుకున్న తర్వాతనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకొని వెళ్లాలని ఈ పత్తి సీజన్‌లో రైతులు వారి పత్తిని సులభంగా విక్రయించేందుకు మార్కెటింగ్ శాఖ అన్నీ రకాల ఏర్పాట్లు చేస్తుందని, రైతులందరూ కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవడం వల్ల ఎలాంటి ప్రయాసలు పడకుండా పత్తిని అమ్ముకోవాలని ఆమె కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పత్తి కొనుగోలుకు పత్తి మిల్లర్లను టెండర్లుకు పిలవడం జరిగిందని ప్రభుత్వం పెట్టిన నిబంధనలకు భయపడి ఎవరు టెండర్లలో పాల్గొనలేదని చివరికి కొన్ని నిబంధనలు తొలగించడంతో మూడోసారి ప్రభుత్వము టెండర్లు జరిగాయన్నారు. అయితే మఖ్తల్ మార్కెట్ పరిధిలో మూడు జిన్నింగ్ పత్తి మిల్లులు ఉన్నాయని అయితే వీటికి టెండర్లను దక్కించుకున్నారా లేదా అన్నది సరైన వివరాలు రాలేదని ఆమె అన్నారు. అయితే పత్తి కొనుగోలు చేసే మిల్లు వాళ్ళు టాక్స్ ,ప్రతి స్టాక్ ఏరియా, తూనికల కొలత వారితో వే బ్రిడ్జ్ తనిఖీ రిపోర్ట్ తేమ శాతాన్ని కొలిచే పరికరాలు నాణ్యతతో అప్డేట్ అయి ఉండాలని ఆమె అన్నారు. వీరు రైతులను నుండి పత్తి సేకరించినప్పుడు ఏదైనా వివాదం ఉంటే వీటిని నియంత్రించే అధికారము ప్రభుత్వం నియమించిన సిసిఐ కమిటీ సభ్యులతో పాటు మార్కెట్ సెక్రటరీ తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

మూడు బాటల కాడ క్షుద్ర పూజల కలకలం

– ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ మాధ్వార్ గ్రామ ప్రజలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి): స్పేస్‌లోకి మనిషిని పంపే రోజులు వచ్చినా కూడా మూడనమ్మకాలు, క్షుద్రపూజలు మాత్రం ప్రజలను ఇంకా భయపెడుతున్నాయి. నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం మద్వార్ గ్రామ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిర్వహించిన క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి. ఊరి చివరిలో మూడు రోడ్డు కలిసే చోట నల్ల మేకపోతును గొంతు కోసి బలి ఇవ్వడంతో పాటు కుంకుమ, గుమ్మడికాయ, నిమ్మకాయలతో కూడిన క్షుద్ర పూజల ఆనవాళ్లు కనిపించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల పరిధిలోని మద్వార్ గ్రామ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి నారాయణపేట జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి నుండి మద్వార్ గ్రామానికి వెళ్లే దారిలో మూడు బాటల కాడ గుర్తుతెలియని వ్యక్తులు నల్ల మేకపోతును గొంతు కోసి బలి ఇవ్వడంతో పాటు గుమ్మడికాయ, నిమ్మకాయలు కుంకుమ చల్లి క్షుద్ర పూజలు నిర్వహించి క్షుద్ర పూజలు నిర్వహించిన దగ్గర నుండి గ్రామం వరకు నిమ్మకాయలను పడేయడంతో గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సోమవారం ఉదయం పంట పొలాలకు వెళ్లే రైతులు, గ్రామస్తులు క్షుద్ర పూజలను గుర్తించి క్షుద్ర పూజలు ఎవరు నిర్వహించారని విచారణ విచారణ చేసినప్పటికీ ఎవరనేది తెలియకపోవడంతో మఖ్తల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రహదారిపై నిర్వహించినటువంటి క్షుద్ర పూజలపై నివ్వు అంటించారు. తమ గ్రామంలో ఎప్పుడు కూడా ఇలాంటి సంఘటనలు జరగలేదని ప్రస్తుతం ఈ క్షుద్ర పూజలు ఎవరు చేశారని అంశంపై ఆరా తీస్తున్నామని గ్రామ పెద్దలు తెలిపారు. స్పేస్‌లోకి మనిషిని పంపే రోజులు వచ్చిన కూడా క్షుద్ర పూజలు కల్చర్ మారడం లేదు ప్రేతాత్మలు,క్షుద్ర పూజలు, నరదిష్టి అని కొందరు ప్రజలను మోసం చేస్తున్న మంత్రగాళ్లు దొంగ బాబాలు బయటపడుతున్నప్పటికీ కూడా ప్రజలు మూడనమ్మకాలను ఇంకా నమ్మడం ఏంటో అని ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి అన్నారు. మరోసారి ఇలాంటి క్షుద్ర పూజలకు ఎవరైనా పాల్పడినట్టు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కావున ఎవరు కూడా మూఢనమ్మకాలను నమ్మవద్దని ఎవరైనా క్షుద్ర పూజలు చేసేందుకు ప్రయత్నిస్తే వారికి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సూచించారు.

జనసేన పార్టీ మహిళా నాయకురాలి జన్మదిన వేడుకలు

– శ్రీ పడమటి అంజన్న ఆలయ ప్రాంగణంలో అన్నం ప్యాకెట్ల వితరణ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి): జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గ మొదటి వీర మహిళ నాయకురాలు డాక్టర్ బలగం సబితా గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి మఖ్తల్ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ సతీమణి జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గ మొదటి వీర మహిళ నాయకురాలు డాక్టర్ బలగం సబితా గౌడ్ జన్మదినం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జనసేన పార్టీ కార్యకర్తలతో పాటు హాస్పిటల్ సిబ్బందితో కలిసి అన్నం ప్యాకెట్ల వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మఖ్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ తన సతీమణి అయిన డాక్టర్ బలగం సబితా గౌడ్ తో పాటు తాను వైద్య వృత్తిలో మణికంఠ హాస్పిటల్ ను నడిపిస్తూ ప్రజలకు వైద్య పరంగా అన్ని సేవలు అందించడంతోపాటు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా హిందూ ధర్మాన్ని కాపాడేందుకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను బలోపేతం చేసేందుకు ఈ ప్రాంతంలో జనసేన పార్టీ కోసం పనిచేస్తూ ఇకముందు కూడా తమ దంపతులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రామన్ గౌడ్,భీమేష్,పరశురాం, భాస్కర్,హాస్పిటల్స్ సిబ్బంది లక్ష్మి,భాగ్య,రాధిక, లలిత,కృపా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు

– వరస దొంగతనాలతో అడలెత్తిపోతున్న మఖ్తల్ పట్టణ ప్రజలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి): మఖ్తల్ పట్టణ కేంద్రంలో విష్ణు జువెలర్స్ షాపులో చోరీ చేసేందుకు షట్టర్ ను కట్టర్ తో కట్ చేసి, గోడకు కన్నం పెట్టేందుకు యత్నించి మూడు రోజులు కూడా గడవకముందే మళ్లీ మఖ్తల్ పట్టణ కేంద్రంలోని హోండా షోరూమ్ లోకి చోరీ చేసేందుకు దొంగ చొరపడి షో రూమ్ లో ఏమి దొరకకపోవడంతో షో రూమ్ లోని సామాన్లను చెల్లాచెదురుగా పడవేసి అక్కడి నుంచి వెళ్లిపోయిన సంఘటన ఆదివారం రాత్రి మఖ్తల్ పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో 167 జాతీయ రహదారికి పక్కన ఉన్న ఎలాన్ హోండా షోరూం వెనక భాగంలో మెట్ల కింద ఉన్నటువంటి వాష్ రూమ్ నుండి షో రూమ్ లోకి గోడకు పెద్ద కన్నం పెట్టి గుర్తుతెలియని వ్యక్తులు షో రూమ్ లోకి చొరబడి క్యాష్ కౌంటర్ పగలగొట్టడంతో పాటు బీరువాను పగల కొట్టి అక్కడ ఏమీ దొరకకపోవడంతో సామాన్లతో చెల్లాచెదురుగా పడవేసి అప్పటివరకు తాను చేసిన తద్దంగమంతా రికార్డ్ అయినటువంటి సీసీ ఫుటేజ్ పోలీసులకు దొరకకుండా సీసీ కెమెరాల డివిఆర్ ను తీసుకొని అక్కడి నుంచి వెళ్లిపోయారు. సోమవారం ఉదయాన్నే ఎలాన్ హోండా షోరూమ్ యజమాని మెగా రెడ్డి షాపును తెరచి లోపలికి వెళ్లి చూడగా షో రూమ్ లో ఉన్న బీరువాతో పాటు సామాన్లు చెల్లాచెదురుగా పడినది చూసి దొంగతనం జరిగినది గుర్తించిన పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించి ఎలాన్ హోండా షోరూం యజమాని మెగా రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

పాత్లావత్ జైపాల్ నాయక్ శవ యాత్రలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

కొల్లాపూర్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి. కొల్లాపూర్ మండలం రామ్ నాయక్ తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ నిరంజన్ నాయక్ కుమారుడు పాత్లావత్ జైపాల్ నాయక్ హార్ట్ ఎటాక్ తో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మృతి చెందారు.నేడు రామ్ నాయక్ తండా లో పాత్లావత్ జైపాల్ నాయక్ దేహానికి పూల మాలలతో నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఆయన అంతిమ యాత్ర లో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పాత్లావత్ జైపాల్ నాయక్ మరణం చాలా బాధాకరం కుటుంబానికి తీరని లోటు అని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు మాజీ ఎమ్మెల్యే బీర వర్షావర్ధన్ రెడ్డి.వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జర్నలిస్టులకు అండగా ఉంటా గద్వాల ఎమ్మెల్యే

– ఎమ్మెల్యేను సన్మానించిన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ వారు

గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 13:గద్వాల జిల్లా గద్వాల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ వారు ఎమ్మెల్యేని సన్మానించిన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు.ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షుడు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి హెచ్ఎంటీవి గోకరన్నను సన్మానించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి. గద్వాల జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు వివరించారు జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు అన్నివిధాలా నా సహాయ సహకారాలు అందిస్తానని అలాగే ప్రభుత్వంతో మాట్లాడి ప్లాట్లు ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికైన సభ్యులు లోకేష్, బంగారు రాఘవా, జర్నలిస్టులు. కురుమన్న వెంకటేష్, విజయ్ కుమార్, బాబు, వెంకటేష్ గౌడ్, కిషోర్, కె తిరుమల్, ఆఫీజ్, నల్లన్న, సోమన్న, రామాంజనేయులు, నర్సింలు, తదితరు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రియాంక మరణం పైన నిష్పక్షపాతంగా విచారణ చేయాలి

– నిందితులను వెంటనే రిమాండ్ చేయాలి
– జిల్లా ఎస్పీని కలిసిన ప్రజాసంఘాల నాయకులు

గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 13:ప్రియాంక మరణంపై విచారణ చేయాలి జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రం జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామంలో ప్రియాంక మరణంపైన అనేక అనుమానాలు ఉన్నయి అని వాటి పైన దర్యాప్తు జరిపి నిందితులును వెంటనే రిమాండ్ చేయాలని ఎస్పీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అదేవిధంగా ప్రియాంక హత్యకు కారణమైనటువంటి వాళ్ళను వెంటనే రిమాండ్ చేసి ప్రియాంక ఆత్మ కి శాంతి చేకూరాలని అని గద్వాల జిల్లా ఎస్పీ కి విన్నవించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘ నాయకులు పార్టీల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

అక్రమ మైనింగ్ పై ప్రజావాణిలో ఫిర్యాదు

అడ్డాకుల. అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండలంలోనిహూ కందూరు గ్రామంలోహూరుమలింగేశ్వర స్వామి ఆలయ గుట్టలపైహూ అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండాహూ బ్లాస్టింగ్ చేస్తూహూ రాయిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని బి.సి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీను సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఎహూకుందూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, దామోదర్ రెడ్డి, రాములు, ముగ్గురు కలిసి అక్రమంగా రాయిని తరలిస్తున్నారని, ఈ ముగ్గురిపై చర్యలు తీసుకుని అక్రమరాయి తరలింపును నిలుపుదల చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు శ్రీను తెలిపారు.

కూలి పని ఇస్తామని తీసుకెళ్లి అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) మెదక్ లో మహిళకు కూలి పని ఇస్తామని తీసుకెళ్లి అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలనీ (పి.ఓ.డబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలు శారద , (పి.డి.ఎస్ యు) జిల్లా అధ్యక్షుడు ఎస్. సాయికుమార్ ,జిల్లా కార్యదర్శి అజయ్ (పి.వై.ఎల్) జిల్లా నాయకులు కృష్ణ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ భగత్ సింగ్ నగర్, భగత్ సింగ్ భవన్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో వాళ్లు మాట్లాడుతూ పొట్టకూటికి కూలి పని వెతుక్కుంటున్న మహిళకు పని ఇస్తామని చెప్పి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి ఆమెను చిత్రహింస లు పెట్టి తీవ్రంగా గాయపరిచారు.అత్యాచారానికి పాల్పడడమే కాక ,వివస్త్రను చేసి అక్కడి ఓ చిన్న స్తంభానికి కట్టేసి పరార్ అయ్యారు. రాత్రంతా ఆ నిర్మా నుష్య ప్రదేశంలోనే ఉన్న ఆ మహిళను ఉదయాన్నే అటుగా వచ్చిన వారు గుర్తించడంతో ఈ దుర్మార్గమైన సంఘటన వెలుగు చూసింది. ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిపా లైన ఆమె చికిత్స పొందుతూ మరణించిన పరిస్థితి.బెంగాల్ లో మరో ఘోరం,ఒడిశాకు చెందిన ఒక వైద్య విద్యార్థిపై ఓ ప్రైవేటు వైద్య కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున విద్యార్థిని పై తన స్నేహితుడితో కలిసి భోజనానికి క్యాంపస్ బయటకు రాగా ,ముగ్గురు గుర్తు తెలియని యువకులు వారి వద్దకు వస్తే.నమ్మి వచ్చిన స్నేహితుడే ఆమెను ఒంటరిగా వదిలి వెళ్లడం సిగ్గుచేటు , దేశంలో వరుసగా మహిళలపై దాడులు అత్యాచారాలు జరిగితే ప్రభుత్వ పాలకులు ఎందుకు స్పందించారు. ఆడపిల్లలకు చట్టం ఉంది అనే పరాశన ఎందుకు కల్పించ లేక పోతున్నారు. అమ్మాయిలకు అత్యాచారాలకు వేధింపులకు గురి చేసే తొండవలను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ , జిల్లా కోశాధికారి మహేష్ , జిల్లా నాయకురాలు నందిని ,రాజు ,అరవింద్, పరిసరం, అభి, నరసింహ, అనూష, నందిని, హారిక, మనిషా, పూజ, కవిత నీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పంచకూట శివాలయంలో డిప్యూటీ కలెక్టర్ ప్రత్యేక పూజలు

ఆత్మకూరు, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : ఆత్మకూరు లోని శ్రీ పార్వతీ సమేత మహాదేవ స్వామి పంచాకూట శివాలయం లో హనుమకొండ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం పురస్కరించుకొని ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ కు అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి స్వామి వారి శేష వస్త్రం తో సత్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ.. కాకతీయుల కళా సంపద విచ్ఛిన్నం కాకుండా పునర్నిర్మించడం శుభ పరిణామమని అన్నారు. త్వరలోనే తిరిగి ఆలయాన్ని సందర్శిస్తానని పేర్కొన్నారు. వీరి వెంట ఆర్ ఐ ఫరూక్ మహమ్మద్, అర్చకులు శ్రావణ్ శర్మ, కమిటీ అధ్యక్షులు పంగాల బుచ్చిరెడ్డి, కమిటీ సభ్యులు ఉన్నారు.

హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో మహిళా సిబ్బందిపై హత్యాచారయత్నం

హన్మకొండ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఓ కామాంధుడు తోటి మహిళా సిబ్బంది అని చూడకుండా అత్యాచారానికి ప్రయత్నించాడు హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది,హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో తోటి మహిళా సిబ్బందిపై సీనియర్ అసిస్టెంట్ ఇర్ఫాన్ సోహెల్ అత్యాచారం చేసేందుకు ప్రయత్నించారు. నిందితుడి దాడి నుండి తప్పించుకొని సుబేదారి పోలీస్ స్టేషన్ లో బాధితురాలు ఫిర్యాదు చేశారు. కలెక్టరేట్‌లోనే అత్యాచారయత్నానికి పాల్పడ్డారంటే అతనికి పైస్థాయి అధికారుల అండదండలు ఉన్నాయని స్థానికుల ఆరోపణలు చేస్తున్నారు. ఎస్టాబ్లిష్ మెంట్ డిపార్ట్ మెంట్ లో సీనియర్ అసిస్టెంట్ గా అతడు పని చేస్తున్నారు. ఇర్ఫాన్ సోహెల్‌ను కలెక్టర్ సస్పెండ్ చేశారు. అతడిపై పోలీ సులు లైంగిక వేధింపులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అన్నారం పెద్ద చెరువు తూమును పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు

- చెరువు భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి - ఎమ్మెల్యే నాగరాజు

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం పెద్ద చెరువు నిన్న కురిసిన అకాల వర్షాల కారణంగా చెరువులో నీటి మట్టం పెరిగి తూము పూర్తిగా ముసుకుపోయి, వెనుక ఉన్న పంట పొలాలకు నీరు మునుగుతున్న విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ నేడు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి తూమును వెంటనే రిపేర్ చేయించి, చెరువుకు సంబంధించిన భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువును పరిరక్షించడం ప్రజలందరి బాధ్యత అని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాయినిని కలిసిన పరకాల పట్టణ కాంగ్రెస్ కమిటీ

హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13, (ప్రజాజ్యోతి) : హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం సంఘటన్ సృజన్ అభియాన్ పేరిట జరిగిన కార్యక్రమంలో పాల్గొని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోయ్యడ శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ సంపత్ కుమార్, పోరండ్ల సంతోష్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్-చైర్మెన్ డాక్టర్. మడికొండ శ్రీను, నాయకులు బొచ్చు భాస్కర్, ధార్న వేణు, గడ్డం శివ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ ఎంపికలో నూతన ఒరవడికి ఏఐసీసీ శ్రీకారం

- ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలి - బాకీ కార్డులకు దోఖా కార్డులతో సమాధానం చెప్పాలి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13, (ప్రజాజ్యోతి) : ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో గుజరాత్ వేదికగా ప్రారంభమైన కాంగ్రెస్ సంఘటన్ శ్రియన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా నూతన డీసీసీ (డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ) ఎంపిక ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు ఉంటుందని వరంగల్, హనుమకొండ జిల్లాల ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ ప్రకటించారు. హనుమకొండ జిల్లా, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాల అబ్జర్వర్ లుగా విచ్చేసిన దుర్గం భాస్కర్, మసూద్, రేణుక కో ఆర్డినేటర్ ఆదర్శ్ జైస్వాల్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు, ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు. హనుమకొండ జిల్లాలో ఉన్న అన్ని మండల ముఖ్య నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు మరియు కార్యకర్తల సూచనలు,అభిప్రాయాలు కీలకం అని అన్నారు.నూతన జిల్లా డీసీసీ అధ్యక్షుల నియామకం విషయంలో రానున్న ఎన్నికలు బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ గారు గుజరాత్ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని అదే తరహాలో దేశ వ్యాప్తంగా డీసీసీ ఎంపిక ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరి

స్వేచ్ఛాయుత వాతావరణంలో కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి నియామకంలో తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేయవచ్చని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బాకి కార్డు పేరుతో ఎన్నికల నేపథ్యంలో ప్రజలను తప్పుద్రోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రతి కాంగ్రెస్ నాయకుడు దోఖా కార్డు పేరుతో సరైన సమాధానం ఇవ్వాలని 10 ఏళ్ల పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా 22 నెలల్లో ఏమి చేయనట్టు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్, ఈ వి శ్రీనివాస్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ, పోతుల శ్రీమాన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారమే పసిపిల్లలకు, బాలింతలకు శ్రీరామరక్ష

పోషణ్‌మాసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో శ్వేత రావు,డిడబ్ల్యూఓ మల్లీశ్వరి

రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 13 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని రేగొండ ఎమ్మార్వో శ్వేత రావు,డిడబ్ల్యూఓ మల్లీశ్వరి అన్నారు. పోషణ్‌మాసం సెప్టెంబర్ 17 అక్టోబర్ 16 వరకు కార్యక్రమంలో భాగంగా సోమవారం రేగొండ మండలం రైతు వేదికలో ఐసిడిఎస్ రేగొండ సెక్టర్ సూపర్వైజర్ సంధ్య, కొడవటంచ సెక్టార్ సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో శ్వేత రావు,డిడబ్ల్యూఓ మల్లీశ్వరి పాల్గొని కార్యక్ర మంలో ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి కుటుంబం సరైన పోషకాహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమో పలు సూచనలు చేశారు.అలాగే గర్భిణీలకు,చిన్నారులకు సరైన ఆహారం అందించడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. గ్రామాల్లో పోషణ లోపం లేని గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలను తయారు చేయాలని అంగన్వాడి టీచర్లకు తగు సూచనలు చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని సూచించారు. మహిళలు అనేక రంగాల్లో ముందున్నప్పటికీ గాను ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని అధిగమించి ముందుకు వెళ్లే దిశగా ఉండాలని అన్నారు.బాల్య వివాహాలను అరికట్టాలని సఖి, అంగన్వాడి కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. గర్భిణీలు బాలింతలు తీసుకునే పోషకాహారం పై అవగాహన కల్పించారు. అనంతరం పలువురూ పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు,తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి బావిని పూడ్చిన వారిపైన చర్యలు తీసుకోవాలి

ఎంపీడీవో, గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందించిన గ్రామస్తులు

పర్వతగిరి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : పర్వతగిరి మండలం సోమారం గ్రామములో మంచి నీటి సౌకర్యం కోసం గత యాభై సంవత్సరాల క్రితము బావి తవ్వించారు. బావి ఐదు గోలల లోతు నుండి రాతి కట్టడం నిర్మించారు. ఆ బావి చుట్టుగా ఆరుగజాల వెడల్పుతో పాటు ఫ్లాట్ ఫామ్ నిర్మించినారు. ఈ బావిలోని నీటిని చుట్టుప్రక్కల ప్రజలు వారి అవసరాల కోసం నాటినుండి వాడుకుంటున్నారు. గతములో ప్రభుత్వము ఈ బావిని ఒక గుంట స్థలములో వ్వడం జరిగినది,ఇట్టి బావి భూమిని ఆక్రమించుకోవలనే ఉద్దేశ్యముతో గడ్డం, పరుశరాములు, లావుడియ లచ్యునాయక్ లు కలిసి ఆదివారం సెలవు దినము కావున అధికారులు ఉండరని గమనించి దాదాపు మధ్యాహ్నం 1:30 ని, లకు ఆ బావిని పూడ్చివేసి దాని పైన ట్రాక్టర్లతో మొరం పోసినారు, గతములో కూడ ఇదే విదముగా ఇదే బావిని కూల్చివేయగా గ్రామస్థులందరూ కలిసి బావిని తొవ్వించి యధావిధిగా రాతి కట్టడాన్ని కూడ వారితోనే నిర్మాణము చేయించి నాము. ఏలాంటి అనుమతులు లేకుండా బావిని చెడగొట్టిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోని, బావిని తొవ్వించి నీరు నిపించాలని పర్వతగిరి ఎంపిడిఓ శంకర్ నాయక్, సోమారం గ్రామ పంచాయితీ కార్యదర్శికి వినతి పత్రము ఇర్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏర్పుల శ్రీనివాస్ మాజీ సర్పంచ్, జంగిలి బాస్కర్ మాజీ ఉప సర్పంచ్, జంగిలి బాబు, వేమునూరి సదానందం, కుమ్మా జెల్ల రాంబాబు, సాల్లం అశోక్, ఎస్ కె అహ్మద్, యాకుబ్ పాషా, సర్దార్ పాషా, బిచ్చ చల్లా, శేఖర్, రాపాక కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నిబంధనలకు విరుద్ధంగా నాటిన బోర్డు తొలగింపు

- చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు - తహసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్

రాయపర్తి, అక్టోబర్ 13 ప్రజాజ్యోతి :
రాయపర్తి మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 52లో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ప్రైవేటు వ్యక్తులు నాటిన బోర్డును సోమవారం తొలగించినట్లు తాసిల్దార్ ముల్కనూరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సర్వేనెంబర్ 52 లో రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణాలకు అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో ఇదే గ్రామానికి చెందిన జేరిపోతుల వెంకన్న, జేరిపోతుల శివలు సర్వేనెంబర్ 52లో తమకు భూమి ఉందని హైకోర్టును ఆశ్రయించి స్టేటస్ కో తెచ్చి, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ బోర్డును నాటినట్లు చెప్పారు. తాము సమర్పించిన నివేదికల ఆధారంగా హైకోర్టులో వాదనల అనంతరం హైకోర్టు స్టేటస్ కో ను ఎత్తివేసిందన్నారు. జేరిపోతుల శివకు ఎటువంటి భూమి లేదని, జేరిపోతుల వెంకన్నకు 20 గుంటల భూమి ఇవ్వాల్సిందిగా హైకోర్టు తీర్పు వెలువరించినట్లు వివరించారు. జేరిపోతుల వెంకన్నకు తాము 20 గుంటల భూమిని కేటాయించగా నిరాకరిస్తున్నట్లు వివరించారు. హైకోర్టు స్టేటస్ కో ఎత్తివేయడంతో బోర్డును తీసివేసినట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రభుత్వ భూముల ఆక్రమణ, సాగుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భూమిని దున్నిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు.....

హైకోర్టు తీర్పును ఉల్లంఘిస్తూ సర్వేనెంబర్ 52లో ఉన్న ప్రభుత్వ భూమిని ఇటీవల జేరిపోతుల వెంకన్న సాగు చేసేందుకు ట్రాక్టర్ తో దుక్కి దున్నించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. డిప్యూటీ తాసిల్దార్ గంకిడి శ్రీనివాస్ రెడ్డి, సర్వేయర్ కందారి వీరస్వామి, గిర్దావర్ కొయ్యడ చంద్రమోహన్, జిపిఓ రాంప్రసాద్ లతో కూడిన బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంచనామా జరిపినట్లు చెప్పారు. రెవెన్యూ చట్టాల ప్రకారం సదరు వ్యక్తిపై తాము జిల్లా కలెక్టర్కు నివేదికలు పంపడంతో పాటు స్థానిక పోలీసులకు చర్యలు కోరుతూ ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు. జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల విషయంలో హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా నిర్మాణాలు పూర్తి చేయాలని గుత్తేదారుకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులకు ఆటంకం కలిగించే వ్యక్తులపై క్రిమినల్ కేసులకు వెనుకాడబోమని ఆయన వివరించారు.

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించిన కనుకయ్య

పర్వతగిరి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామానికి చెందిన జిల్ల కొమురయ్య అనారోగ్యం బారిన పడి వరంగల్ ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా కాంగ్రెస్ పార్టీ జమాల్ పురం గ్రామ అధ్యక్షులు జున్ను కనుకయ్య యాదవ్ కొమురయ్య ను పరామర్శించి మనోధైర్యం కల్పించి, బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్ల రాములు, బాధితుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు జవాబుదారిగా గ్రీవెన్స్ సమస్యల పరిష్కారం

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- ప్రజల నుండి వినతులు స్వీకరించిన కమిషనర్
- వివిధ విభాగాలకు సంబంధించి 70 ఫిర్యాదుల స్వీకరణ

వరంగల్ సిటీ, అక్టోబర్ 13(ప్రజాజ్యోతి) : ప్రజలకు జవాబుదారిగా గ్రీవెన్స్ సమస్యల పరిష్కారం జరగాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకార కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 31, హెల్త్ మరియు సానిటేషన్ 04, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 05, టౌన్ ప్లానింగ్ 26, నీటి సరఫరా 04 మొత్తం 70 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎస్ ఈ సత్యనారాయణ, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సట్టా నిర్వాహకుడి అరెస్ట్

- రూ.6,450ల నగదు, ఆటకు ఉపయోగించిన చిట్టీలు స్వాధీనం

వరంగల్ సిటీ, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి): ఆన్లైన్లో నిషేధిత సట్టా గేమ్ నిర్వహిస్తున్న వ్యక్తిని వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసిన ఘటన నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సోమవారం నగరంలోని శాంతినగర్ శాఖరాసి కుంటకు చెందిన బండి రాజు(40) నిషేధిత సట్టా ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న టాస్క్ఫోర్స్ పోలీసులు దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి రూ.6,450ల నగదు, ఆటకు ఉపయోగించే చిట్టీలు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల నిమిత్తం నిందితుడిని మిల్స్ కాలనీ పోలీసులకు అప్పగించారు. దాదిలో టాస్క్ఫోర్స్ ఆర్ఎస్ఐ భాను ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

కలువర్టులతో 'కష్టాలు' నాయకులకు పట్టడం లేదు

అత్యవసర సేవలకు అంతరాయం

వరంగల్/నెక్కొండ, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : వరంగల్ జిల్లాలో లెవల్ కలువర్టులతో ప్రజలు తిప్పలు పడుతున్నారు. రెండు రోజులు వర్షం పడితే చాలు రవాణా బంద్ చేయాల్సిందే.. చిన్న చెరువు మత్తడి పోసిందంటే రవాణా బంద్ చేయాల్సిందే.. సామాన్యుల వరద కష్టాలు నాయకులకు పట్టడం లేదు.శాశ్వత పరిష్కారం చూపకుండా నాయకులు తమకేమి పట్టదన్నట్టు వ్యవహరిస్తున్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని వెంకటాపురంతో పాటు పలు గ్రామాలను వరదలు నిత్యం ముంచెత్తుతున్నాయి. చెరువులు మత్తడి పోయడం, కల్వర్టులు సరిగా లేకపోవడం వల్ల మహబూబాబాద్ నుండి వరంగల్ వెళ్లే ప్రధాన రహదారిపై నీటి ప్రవాహం పెరిగి ప్రజల దైనందిన జీవితం స్తంభించిపోతోంది. ఈ సమస్య వర్షాకాలంలో ఏటా పునరావృతమవుతున్నా, శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించడం లేదు. గతేడాది బస్సు ప్రయాణికుల నరకం: గత ఏడాది ఇదే ప్రాంతంలో వరద నీరు రోడ్డుపై నుంచి ఉధృతంగా ప్రవహించడంతో సుమారు 40 నుంచి 50 మంది ప్రయాణిస్తున్న బస్సు వరదలలో చిక్కుకుంది. ప్రయాణికులు ఒక రాత్రంతా ప్రాణాలను అరి చేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడిపారు. ఈ విషాద సందర్భంలో, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని వారికి సహాయక చర్యలు అందించి వారిని సురక్షితంగా కాపాడారు.

ప్రమాదకరంగా ప్రయాణాలు

అత్యవసర సేవలకూ ఆటంకం : ప్రధన రహదారి కావడం వల్ల గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, విద్యార్థులు తమ ప్రాణాలను పణంగా పెట్టి రోడ్లు దాటాల్సిన పరిస్థితి నెలకొంది. అత్యవసర పరిస్థితుల్లో నెక్కొండ మండల కేంద్రానికి చేరుకోవడానికి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా, అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైన వారిని లేదా గర్భిణీలను ఆసుపత్రికి తరలించాలంటే, అంబులెన్స్‌లు సైతం వరద నీటిలో నిలిచిపోతున్నాయి. నిత్యవసర సరుకుల రవాణా కూడా నిలిచిపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో వస్తువుల కొరత ఏర్పడి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

యువత ఆందోళన : వెంకటాపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ కుమార్ బండారి నాయకత్వంలో యువకులు వరద ప్రాంతంలో ప్రజలకు సాయం అందించి, అనంతరం తహసిల్దార్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. కల్వర్టుల మరమ్మతులు లేదా రోడ్డు ఎత్తు పెంచే పనులను తక్షణమే చేపట్టాలని, ఇలాంటి సమస్యలు మండలంలో పునరావృతం కాకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే, ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

శాశ్వత పరిష్కారమే మార్గం : తహసిల్దార్ ఈ సమస్యపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ, గ్రామాల్లోని ఇతర అసౌకర్యాలపైనా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఉన్నతాధికారులు మరియు స్థానిక రాజకీయ నాయకులు కేవలం హామీలతో సరిపెట్టకుండా, ఈ మౌలిక సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గాలు చూపాలని, తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని మండల ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ప్రతి ఏటా వరదలు సృష్టించే ఈ ఇక్కట్ల నుంచి ప్రజలకు విముక్తి లభించేదెప్పుడోనని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆరుగాళ్ల కష్టం వర్షంపాలు

ప్రకృతి కన్నెర్ర చేస్తే దళారుల చేతిలో చిత్తవుతున్నారు

సీసీఐ కేంద్రాలు లేక అయోమయంలో రైతన్నలు

చింతపల్లి అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)

పత్తి రైతుల వెన్నువిరిచిన అకాల వర్షాలు.చేనుపైనే తడిసిన పంట,మురిగిపోతున్న కాయ,ఓపక్క కాలం కన్నెర్ర చేసి రైతులను నిండా ముంచితే మరోపక్క దళారుల చేతిలో చిత్తవుతున్నారు రైతులు.ఇలా అన్నిరకాలుగా రైతులకు కన్నీరే మిగులుతుంది.గుప్పెడు ఆశలతో పత్తి సాగుచేసిన రైతులకు అకాల వర్షాలు కంటతడే మిగిల్చింది.ఆగకుండా కురుస్తున్న వర్షాలకు పత్తి కాయలు నల్లగా మారగ,లోపల దూది ఎరుపు,పసుపు రంగులోకి మారింది.దీంతో రైతన్నల ఆశలు వర్షార్పణం అయ్యాయి.చింతపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో దాదాపు పత్తి సాగుచేసిన రైతులే ఎక్కువున్నారు.వర్షాలకు ముందు పత్తిచేలు కలకలలాడుతు చెట్టు చుట్టు కాయలే ఉండేవి.ఓపక్క సగానికి పైగా పత్తితీసే దశలోనే ఉండేవి.కానీ పత్తి తీయడానికి కూలీలు లేక ఇతర మండలల నుండి ఒక్కొక్కరికి 500 చొప్పున కూలి చెల్లించి పత్తిని తీయిస్తున్నారు.కానీ అకాల వర్షాలు ఒక్కసారిగా ఎడతెరిపి లేకుండా కురుస్తుండటంతో పత్తిపంట కళ్లేముందే పనికిరాకుండా పోతుందనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పూతలు,పిందెలు,కాయలు ఉన్న సమయంలో వరుసగా వర్షాలు లేకపోవడంతో అప్పుడు దేబ్బతిన్నాయి.ఇప్పుడు చేతికి వచ్చిన పంటమిధ పిడుగులాంటి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు కన్నీరే మిగిలింది.పత్తి చేలల్లో నీరు నిలువ ఉండటంతో మొక్కలు,కాడలు నల్లబడ్డాయి.దీంతో రైతులు దిగుబడి తగ్గిందని ఆందోళన చెందుతున్నారు.అయితే మొదటి దఫాలో ఇంతోకొంత పత్తి ఎరుకున్న రైతులు దళారుల చేతిలో చిత్తవుతున్నారు.కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ద్వార పత్తిని కొనుగోలు చేస్తామని చెప్పినప్పటికీ నేటి వరకు సీసీఐ కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తమ పత్తిని దళరులకు అమ్ముకుంటున్నారు. దీంతో రైతులకు అందాల్సిన 8110 రూపాయలు కేంద్రం కాటన్ కార్పొరేషన్ అందిస్తున్న గిట్టుబాటు ధర అందడం లేదు.ఇలా క్వింటల్ కీ పత్తికి 2వేల నుండి 3వేల రూపాయలు పత్తి రైతులు నష్టపోతున్నారు.అకాల వర్షాలతో పంట దిగుబడి పూర్తిగా తగ్గడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.దీనికి తోడుగా పత్తికాయలోకి నీరు చేరడంతో మురుగు పట్టింది,దూది వివిధ రంగులు మారడం,కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు పూర్తిగా నష్టాల ఉభిలో పడ్డారు. నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

నేను 20 ఎకరాల పొలాన్ని కవులకు తీసుకొని పత్తి సాగు చేశాను.అకాల వర్షాలు రావడంతో పత్తిచేను పూర్తిగా

దెబ్బతిన్నది.పత్తి కాయలోకి నీరు చేరడంతో మురుగు పట్టింది.చేతికి వచ్చిన పత్తి తడవడంతో దూది నల్లగా, ఎరుపు, పసుపు రంగులోకీ మారింది.దీంతో పూర్తిగా దిగుబడి తగింది. 20ఎకరాలకు దాదాపు 7 లక్షల వరకు పెట్టుబడి వచ్చింది.ఈ వర్షాల వల్లన పెట్టుబడి వచ్చే పరిస్థితి కూడా లేదు.ఎలాగైనా ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని వేడుకుంటున్నాము.

పూల వెంకటయ్య రైతు
చింతపల్లి మండలం
తీర్మలాపురం గ్రామ

అరుగాళ్ల కష్టపడి పండించిన పత్తిపంట నీటిపాలు కావడంతో పత్తి రైతులు తీవ్ర నిరాశతో ఉన్నారని అకాల వర్షాలు రావడంతో రైతులకు కన్నీరే మిగిలింది.పత్తికాయలో నీరు చేరడంతో మురుగు

పట్టి,దూది వివిధ రకాలుగా రంగులుగా మారడంతో రైతులు పూర్తిగా నష్టపోయారు.దీంతో పాటు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళరులకే పత్తిని అమ్ముకునే పరిస్థితి వచ్చింది.అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని,,అదేవిధంగా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మునుగోడు మాజీ ఎమ్మెల్యే
ఉజ్జిని యాదగిరి రావు

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

తుంగతుర్తి, అక్టోబర్ 13,(ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. మండల పరిధిలోని అన్నారం గ్రామంలో రైతు సేవా సహకార సంఘం

ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ దయానందం తో కలిసి గుడిపాటి సైదులు ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం విక్రహించి ఏ గ్రేడ్ కు రూ.2,389, బీ గ్రేడ్ కు రూ.2,369 మద్దతు ధర పొందాలని సూచించారు. పెట్టుబడి కోసం రైతు భరోసా అందించడంతోపాటు సన్న వడ్ల కు రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అసౌకర్యం కలగకుండా తగిన వసతులు కల్పించాలని నిర్వహణకు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడం శ్రీలత,సొసైటీ సీఈవో యాదగిరి, ఏఈఓ సాయి సృజన,డైరెక్టర్లు, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, యాదగిరి, ఈదప్ప, మాజీద్, కాకులారపు బిక్షం రెడ్డి, రేగటి పూలమ్మ, పులుగుజ్జు యాకయ్య, యనగందుల రామచంద్రు, పెండెం యాదగిరి, రామ నర్సమ్మ, వివిధ పార్టీ నాయకులు కుంచాల శ్రీనివాస్ రెడ్డి, ఏటీరుగు శ్రీనివాస్ రెడ్డి, తన్నీరు యాదగిరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల కష్టం నీరుగార్చిన వానలు
వడ్లు తడిసి నీటిలో పారుతున్న పంట

ఆత్మకూర్ మండలం, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):
లింగరాజు పల్లి గ్రామంలో రైతుల రక్తం చెమటతో పండించిన వడ్ల పంట వానలతో నాశనమవుతోంది. సోమవారం తెల్లవారుజాము కురిసిన భారీ

వర్షం కారణంగా తడిసి ముద్దయ్యాయి. పాడుతున్న నీటిలో పండించిన పంట కొట్టుకపోవడం చూసి రైతులు అల్లాడిపోయారు చేతికొచ్చిన పంట పొలాలు చెరువుల మాదిరిగా మారడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వడ్లను నీడలో నిల్వ ఉంచినా,తేమ తగ్గక పాడవుతున్నాయని రైతులు చెబుతున్నారు. “మూడునెలల కష్టం ఒక్క వానతో పోయింది, పంట దెబ్బతిన్నా మనసు మరింత దెబ్బతింది,” అంటూ రైతులు వేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక వ్యవసాయ అధికారులు గ్రామానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించాలని, ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

పొంగి పొర్లుతున్న వాగులు...
రైతుకు కన్నీరు
ఆరుగాలం ఆశలు.. నీటి పాలు

నాంపల్లి,అక్టోబర్ ,13(ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని ముష్టిపల్లి, దేవత్ పల్లి గ్రామాల్లో ఆదివారం రాత్రి ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షానికి వాగులు ఉధృతంగా



ప్రవహించాయి. దీంతో సోమవారం ఉదయం నాంపల్లి నుంచి మల్లేపల్లి, మల్లేపల్లి నుంచి నాంపల్లికి వచ్చి వెళ్లే వాహనాల రాకపోకలు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు వాహనాలు పూర్తిగా స్తంభించిపోయాయి. వాగుల పరివాహక ప్రాంతంలో ఉన్న పంట చేలు పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు భారీ వర్షాలకు రైతుల పత్తి, వరి, మిర్చి పంటలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా పత్తి వర్షానికి తడిసి కిందపడి మొలకెత్తి, రంగురంగులుగా పత్తి మారింది. రైతులు తమ పంటలకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఏడాది కౌలు రైతులకు కాలం కలిసి రాలేదని చెప్పాలి. దేశానికి రైతన్న వెన్నుముక లాంటివాడని అంటారు. అలాంటి రైతుకు కన్నీరు మిగిలింది. పంట నష్టం వాటిల్లిన రైతులను సంబంధిత అధికారులు పంటను పరిశీలించి, ప్రభుత్వం ఆదుకునేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

రైతులను విస్మరించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం

రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

తుంగతుర్తి, అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలో అన్నదాతలకు అన్యాయం చేసిందే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి రైతులను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నారని అన్నారు.రైతులు

అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం శాసనసభ్యులు మందుల సామెల్ సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులను ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవడమే బిఆర్ఎస్ పని అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతులను వంచించే ఇప్పుడు సానుభూతి నటిస్తున్నారని మండిపడ్డారు. కానీ నేడు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.
ఏ గ్రేడ్‌కు రూ. 2389, కామన్ రకానికి రూ.2369 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణా, హమాలీలు, గోనె సంచుల కొరత లేకుండా చూడాలని అన్నారు.
రైతులు నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యమును తాలు గింజలు, కల్తీ గింజలు, పొల్లు లేకుండా ఆరబెట్టుకొని తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని అన్నారు.
రైతులు తమ ధాన్యమును ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు తేవడానికి ముందుగానే పేరును కొనుగోలు కేంద్రం వద్ద నమోదు చేసుకొని ఆధార్ కార్డు, పట్టా దార్ పాస్ పుస్తకం తో పాటు బ్యాంకు ఖాతా నెంబర్ ఇవ్వాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానందం,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సొసైటీ వైస్ చైర్మన్ మోడం శ్రీలత,సొసైటీ సీఈవో యాదగిరి, ఏఈఓ జోష్న, ఏపీఎం అశోక్,డైరెక్టర్లు, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, యాదగిరి, ఈదప్ప, మాజీద్, కాకులారపు బిక్షం రెడ్డి, రేగటి పూలమ్మ, పులుగుజ్జు యాకయ్య, యనగందుల రామచంద్రు, పెండెం యాదగిరి, రామ నర్సమ్మ,సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, పెద్ద బోయిన అజయ్, గంగరాజు, కుంచాల శ్రీనివాస్ రెడ్డి, సంజీవ, హేమ్ల నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ లేక ప్రజలు ఇబ్బందులు

గుండాల అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):
అందరికీ అందుబాటులో ఉన్న ఆధునిక టెక్నాలజీ కూడా అందుకోలేకపోతున్నారు గుండాల మండలంలోని మడిపడిగా గ్రామంలో ఉండే కష్టాలు ఎలా ఉంటాయో.. వాళ్లకు ఆకలేసిన ఆపదొచ్చిన మా సమస్య ఇది అని సమాచారం ఇవ్వడానికి కూడా సెల్ టవర్ లేక దయానీయాస్థితిలో ఉన్నారు. అంగన్వాడి సెంటర్లు పెన్షన్ నిమిత్తం వృద్ధులు ఉపాధి హామీ కార్మికులు విద్యార్థులు యువకులు అందరికీ సెల్ సేవలు అందుబాటు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సెల్ టవర్ లేక అక్కడ ఫోన్ మాట్లాడాలంటే కిలోమీటర్ దూరం

వెళ్లి మాట్లాడవలసి వస్తుంది ప్రస్తుత సాంకేతిక యుగంలో ఇంటర్నెట్ లేనిది ఏ పని జరగదు కాసేపు ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలిగితే మనం అల్లాడిపోతాం ఇంట్లో సిగ్నల్ సరిగ్గా రాకపోతే వెంటనే టెరస్ పైకి వెళ్లి సిగ్నల్స్ కోసం వెతుక్కుంటా కానీ ఇక్కడ గ్రామంలో సెల్ టవర్ లేక కిలోమీటర్ దూరం పోతే సిగ్నల్ వస్తుంది అది కూడా లింగాల గణపురం మండలం నుంచి వస్తుంది దీంతో ఆ గ్రామంలో ఎవరు ఫోన్ మాట్లాడాలన్నా కిలోమీటర్ వరకు వెళ్లి మాట్లాడవలసిందే.. అతిధి ఆన్లైన్ విధానం పై జరుగుతున్న ఈ రోజులలో సెల్ఫ్ సిగ్నల్ అందుబాటులో లేక గ్రామస్తులు విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు విద్యార్థులైతే స్కూల్, కాలేజీలో జరుగుతున్న సమాచారం తెలుసుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్ని సేవలు సెల్ ఫోన్ మయమైన ఈ రోజుల్లో తమ గ్రామానికి సెల్ టవర్స్ అందుబాటులో లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు చెబుతున్నారు ఈ విషయాన్ని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎవరూ పట్టించుకోవట్లేదని.. ఇకనైనా అధికారులు స్పందించి తమ గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

పీజీ సీట్ల కేటాయింపులో అన్యాయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్ళండి

ఎమ్మెల్సీని కోరిన బంజారా నాయకులు

మిర్యాలగూడ, అక్టోబర్ 13,(ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు పీజీ సీట్ల కేటాయింపులో జరుగుతున్న అన్యాయం

కేటాయింపులోజరుగుతున్న అన్యాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, కోదాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ జటోత్ దశరథ్ రాథోడ్ లు రాష్ట్ర శాసన మండలి సభ్యుడు కేతావత్ శంకర్ నాయక్ కు కోరారు.సోమవారం స్థానిక ఎమ్మెల్సీ కార్యాలయం వద్ద శంకర్ నాయక్ ను సన్మానించి పీజీ సీట్ల కేటాయింపులో జరుగుతున్న అన్యాయం విషయమై వినతి పత్రం సమర్పించారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక కల్పించబడిన ఉమ్మడి హక్కుల ద్వారా ఎంబీబీఎస్ కోర్సులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పూర్తి చేస్తే,ఇపుడూ వాళ్ళను నాన్ లోకల్ అని పీజీ సీట్ల కేటాయించక పోవడం అన్యాయ మన్నారు.గత పది సంవత్సరాల కాలంలో వేలాది మంది విద్యార్థులు ఎంబీబీఎస్ పూర్తి చేసి పీజీ సీట్లు రాక నష్టపోతున్నారనితెలిపారు.ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈనెల 16వరకు పీజీ సీట్ల కేటాయింపు కోసం ఆన్లైన్ చేసే అవకాశం ఉన్నదని ఇప్పటికే ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి,అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రవి నాయక్,బీమ్ల నాయక్,శ్రీనునాయక్, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు, తల్లులు పోషకాహారం తీసుకోవాలి

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 13, (ప్రజాజ్యోతి) : గర్భిణీలు, తల్లులు, పిల్లలు సరైన పోషకాహారం తీసుకోవాలని డాక్టర్ జ్యోత్స్న, అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి లు అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ అంగన్వాడీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరియైన పోషకాహారం తీసుకోవడం వల్లనే తల్లులు పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పిల్లల ఎదుగుదలకు పోషకాహారం ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వరలక్ష్మి, ఏఎన్ఎం మేరీ, గర్భిణీలు, తల్లులు, పిల్లలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 13 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లో గల అశోక టౌన్ షిప్ లో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ గత నెల 29న మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి భూపతి రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భూపతి రెడ్డి మాతృమూర్తికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆయన వెంట సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

రికార్డులను పరిశీలించిన సబ్ కలెక్టర్

కమ్మర్‌పల్లి అక్టోబర్ 13ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి తహసీల్దార్ కార్యలయాన్ని సోమవారం రోజున సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాలవినా తనిఖీ చేసి రికార్డు లను చూసారు. రెవెన్యూ సదస్సు ధరఖాస్తు లపై పర్శి లించాలని తహసీల్దార్ ప్రసాద్ ను ఆదేశించారు.ఆఫీస్ రికార్డు రూమ్ ను పరిశీలించారు తగు సూచనలు చేశారు.కార్యాలయం అర్ ఐ శరత్, సిబ్బంది ఉన్నారు.

పశు వైద్యశాలకు తాళం

– సమయపాలన పాటించని పశు వైద్యశాల సిబ్బంది

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 13 (ప్రజా జ్యోతి) సమయపాలన పాటించని పశు వైద్యశాల సిబ్బంది. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గల పశు వైద్యశాలకు తాళం ఉండడంతో పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సిరికొండ మండల కేంద్రంలో పశు వైద్య శాల కార్యాలయం సోమవారం 9:30నుండి 9:45 నిమిషాల వరకు సిబ్బంది రాక తాళం వేసి ఉంది. కార్యాలయం ఎదుట బోర్డుపై 9 %ూవ్ శీ 1 జూఎ,130జూవ్ శీ 4జూఎ% అని బోర్డుపై రాసి ఉంది. సిబ్బంది లేక పశువులు తీసుకొచ్చిన రైతులు వెనుదిరిగి వెళుతున్నారు. ఇన్చార్జి డాక్టర్ కూడా అందుబాటులో లేరని గ్రామస్తులు తెలిపారు. పశు వైద్యశాల సిబ్బంది సమయానికి లేకపోవడంతో ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పశువుల ఆసుపత్రి సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మద్దతు ధర పోస్టర్ ఆవిష్కరణ

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించిన కనీస మద్దతు ధరలు పోస్టర్ను విడుదల చేశారు.

సంచాలకులు, మార్కెటింగ్ శాఖ హైదరాబాద్ వారు సరఫరా చేసిన ఎమ్మెస్ పి ధరలు మరియు కాటన్ కాపాస్ కిసాన్ యాప్ కి సంబంధించిన కాటన్ ప్రొక్యూర్మెంట్ పోస్టర్ లను సోమవారం కలెక్టరేట్లో ఆవిష్కరించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ వారు రూపొందించిన కనీస మద్దతు ధరలు పోస్టర్లను రైతులకు ఉపయోగం కోసం రిలీజ్ చేయడం జరిగిందని వీటిని జిల్లాలోని ప్రతీ వ్యవసాయ మార్కెట్ కమిటీ లకు సరఫరా చేయడం జరిగినది. ఇక్కడి నుండి గ్రామ పంచాయతీలకు, రైతు వేదికలకు, మండల ఆఫీసులకు సరఫరచేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాన్కంపేట్ పోలీస్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన సీపీ

– శిక్షణార్థులకు సౌకర్యాలు మెరుగుపరచాలని ఆదేశాలు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 13 (ప్రజాజ్యోతి) నిజామాబాద్ జిల్లా ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జానకంపేట వద్ద గల పోలీసు శిక్షణ కేంద్రాన్ని సోమవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. రాబోయే శిక్షణార్థులకు అనుకూలంగా ఉండే విధంగా అవసరమైన సౌకర్యాలు , వసతులు అందుబాటులో ఉండాలని ఆయన పోలీస్ అధికారులను ఆదేశించారు.పోలీస్ శిక్షణ సెంటర్ అనేది పోలీస్ అధికారుల భవిష్యత్తు పాత్రను తీర్చిదిద్దే కేంద్రం. ఇక్కడ శిక్షణ పొందేవారికి శారీరక, మానసిక అభివృద్ధి జరిగేలా వాతావరణం ఉండాలి. తగిన వసతులు, శిక్షణా పరికరాలు, శిక్షకులు అందుబాటులో ఉండేలా చూడాలి అనిపేర్కొన్నారు. సెంటర్‌లో వసతులు, ట్రైనింగ్ సెంటర్ గదులు, వంటశాల, నీటి సరఫరా, శౌచాలయాలు, ఇండోర్ తరగతి గదులు, అవుట్ డోర్ పరేడ్ గ్రౌండ్, ఫైరింగ్ రేంజ్ తదితర అంశాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్. తక్షణమే కొంతమేర మెరుగుదలలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా బోధన్ ఏసిపి శ్రీ శ్రీనివాస్, బోధన్ రూరల్ సి.ఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సై ఎమ్. రమ ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణిలో 20 ఫిర్యాదులు

– పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకోవాలి

– ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 13(ప్రజా జ్యోతి) నిజామాబాదు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 20 మంది ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నాము అని తెలియజేశారు.

పోషణ మాసం

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 13(ప్రజా జ్యోతి) నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండల కేంద్రంలో సోమవారం ఐ సి డి సి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ అరవింద పాల్గొని అనంతరం మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు,0 నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఆరోగ్య పరీక్షలు వ్యాధి నిరోధక టీకాలు ముర్రుపాలన గూర్చి వివరించారు. పౌష్టిక ఆహారం దీంట్లో లభిస్తాది అనే విషయాన్ని తల్లులకు చాలా చక్కగా వివరించారు. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ మాట్లాడుతూ.. పోషణ మాసం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు గర్భిణీ మొదటినుండి వెయ్యి రోజుల వరకు పిల్లలకు అది ముఖ్యమైన కాలం. ఈ సమయంలో పిల్లలు శారీరకంగా మానసికంగా భావద్వీకలు అతివేగంగా అభివృద్ధి, జరుగుతాయని ఆ సమయంలో ఆ సమయంలో ఆటపాటలతో విద్యను అందించి, వయసుకు తగ్గ బరువు ఎత్తులను కొలత తీసి గుర్తించి ఏదైనా లోపాలు ఉంటే తల్లులకు అవగాహన కల్పిస్తారు అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి పిల్లలకు, ప్రైమరీ స్కూల్, జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు ఆటలు ఆడించి గెలిచిన వారికి బహుమతులు అందించారు. అలాగే తల్లులకు వంట కార్యక్రమాల పోటీ నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్, అంగన్వాడి సూపర్వైజర్స్ సవిత, అరుణకుమారి, నాగలక్ష్మి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం నరేష్, జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం సతీష్ గౌడ్, ఏఎన్ఎం స్వరూప, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆర్డిఓ

ఇందల్వాయి,(ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్ 13, ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కొనుగోలు కేంద్రాన్ని నిజామాబాద్ ఆర్డిఓ రాజేందర్ కుమార్ సోమవారం ఉదయం ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ తాహసిల్దార్ వెంకట్రావు, పిఏసిఎస్ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డిలకు పలు సూచనలు చేశారు, ఆర్డీవో రాజేందర్ కుమార్, తహసిల్దార్ వెంకట్రావులకు పిఏసిఎస్ సహకార సంఘం చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి శాలువలతో సన్మానించారు.రైతులు తెచ్చిన వారి ధాన్యాన్ని వెనువెంటనే తూకం చేయాలన్నారు, వరి ధాన్యం గ్రేడ్ ఏ కు 2389 రూపాయలు, కామన్ వరి ధాన్యానికి 2369, రూపాయలు, ప్రభుత్వం చెల్లిస్తుందని రైతులకు తెలిపారు,ా్ైతులు దళారులను నమ్ముకొని ధాన్యాన్ని అమ్ముకుంటే హరిగోశలు పడాల్సి వస్తుందని సూచించారు, కొనుగోలు కేంద్రానికి వచ్చిన వరి ధాన్యాన్ని వెను వెంటనే మ్యాచర్ ద్వారా చూసి తొందరగా మార్కెట్ యార్డుకు లారీలలో తరలించేటట్లు చూడాలని తెలిపారు. లారీల కొరత ఉన్నట్లయితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు, వరి ధాన్యాన్ని తరలించే క్రమంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా బాధ్యత వహించాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ గోపాల్ మాణిక్యం గంగారం డాక్టర్ పరమేష్ ఆర్ ఐ మోహన్, వీడిసి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, క్లస్టర్ అధికారి సత్యనారాయణ, మానిటరింగ్ అధికారి మయూరి,సెక్రెటరీ శ్రీకాంత్, సెంటర్ ఇన్చార్జ్ ప్రసాద్, కిషన్,మెండే రవి, మల్లయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడిన కార్యకర్తలను గుర్తించడం లేదు

- జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

రామారెడ్డి అక్టోబర్ 13 ప్రభాజ్యోతి జిల్లా కాంగ్రెస్ సమావేశంలో ఆవేదన వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేలు కార్యకర్తలను గౌరవించడం లేదని, గుర్తించటం లేదని సోమవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఆవేదన వ్యక్తం చేశారు.డిసిసి అధ్యక్షుని ఎంపిక కోసం అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ అధ్యక్షతన, ఏఐసీసీ పరిశీలకులు రాజపాల్ కరోల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారిని లెక్కచేయకుండా, కొత్తగా వచ్చిన వారికే గుర్తింపు, పదవులు కేటాయిస్తున్నారని, దీనితో కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు,నాయకులకు అన్యాయం జరుగుతుందని, విశ్వాసం కోల్పోతున్నారని అన్నారు. ఎమ్మెల్యే ఒకరితో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాలేదని గుర్తుంచుకోవాలని, దాని వెనుక కాంగ్రెస్ కార్యకర్తల, నాయకుల శ్రమ ఉందని గుర్తించాలని అన్నారు. నిజమైన కాంగ్రెస్ శ్రేణులను కాపాడుకుంటేనే భవిష్యత్తులో పార్టీకి గుర్తింపు, మంచి రోజులు ఉంటాయని సూచించారు. విభజించి పాలించే నాయకులను గుర్తించి చర్యలు తీసుకోవాలని సమావేశంలో ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కర్ తో పాటు, ఆయా మండల ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆగని అక్రమ మొరం దందా!

– పర్మిషన్ లేకపోయినా యదేచ్ఛగా తవ్వకాలు

– ఆదివారం సెలవు రోజే మాఫియా హవా

– తహసిల్దార్ కను సన్నల్లోనే జరుగుతున్న ఇంద్రమ్మ ఇండ్ల పేరిట అక్రమం

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం కేంద్రంలో మొరం అక్రమ తవ్వకాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఆదివారం ం అధికారిక సెలవు రోజే ం విచ్చలవిడిగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల పేరిట జరుగుతున్న ఈ అక్రమ దందాపై అధికారులు కనీసం కన్నెత్తి చూడకపోవడం గ్రామస్థుల్లో ఆగ్రహాన్ని రేకెత్తించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, పర్మిషన్ లేకుండా మాఫియా గుంపులు భారీ టిప్పర్లతో మొరంను తరలిస్తున్నాయి. నిజమైన లబ్ధిదారులు మొరం పొందాలంటే డీడీలు కట్టాలని, టిప్పర్లకు వేల రూపాయలు చెల్లించాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. “మోరం మాఫియాకు ఒక న్యాయం, మాకు మరో న్యాయం” అని లబ్ధిదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటువంటి పరిస్థితుల్లో సంబంధిత తహసిల్దార్, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అక్రమ తవ్వకాలపై తక్షణమే దర్యాప్తు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. తహసిల్దార్ బుజంగ రావు కు వివరణ కోరగా ఆదివారం ఎవరికి పర్మిషన్ ఇవ్వలేదన్నారు. బాధ్యులు ఎవరని తెలిపే వారిపై కఠిన చర్యలు తీసుకుందాం అని తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 90 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వార్తసింహారెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వహిందూ పరిషత్ మాతృ శక్తి పుష్పలత

రామారెడ్డి అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) విశ్వ హిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సమావేశాలలో సుప్పని పుష్పలత ని మాతృ శక్తి కామారెడ్డి జిల్లా సహ సంయోజిక గా నియమించడం జరిగింది. వారు రామారెడ్డి ప్రఖండ ఉపాధ్యక్షురాలుగా ఎన్నో కార్యక్రమాలు చేసి మాతృమూర్థులలో జాగృతం చేసినందుకు వారిని జిల్లా వ్యాప్తంగా సేవలు నిర్వహించడానికి జిల్లా, ప్రాంత కమిటీ వారిని నియమించడం జరిగింది.

పాఠశాలలోనే ఆధార్ సేవలు

- విద్యార్థుల ఆధార్‌లో తప్పుల సవరణకు అవకాశం

నంగునూరు అక్టోబర్ 13ప్రజా జ్యోతి విద్యార్థులకు అపార్ గుర్తింపు కార్డును ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఈ కార్డులో విద్యార్థులు వివరాలు పాఠశాల స్థాయి నుండి చదివిన ప్రతి విద్యాలయం వివరాలు,ఆయా విద్యాలయాల్లో పొంది ధ్రువ పత్రాలు నిక్షిప్తం అయి ఉంటాయి. భవిష్యత్తులో ఉ ద్యోగ నియామకాల్లో ధ్రువ పత్రాల ధృవీకరణ కోసం నిజ ధ్రువపత్రాలను తీసుకెళ్లాల్సిన అవసరం ఉ ండదు. అపార్ నంబర్ ఆధారంగా ధ్రువ పత్రాల పరిశీలన సాగుతుంది. ఇందు కోసం ప్రతి విద్యార్థికి అపార్ నంబర్ తప్పనిసరి చేసింది. అయితే అపార్ నమోదుకు ఆధార్ కార్డు తప్పనిసరి. ఆధార్ లో నమోదైన వివరాలకు, పాఠశాలల్లో నమోదైన విద్యార్థుల వివరాల్లో అక్షరం తేడా ఉన్నా అపార్ నమోదుకు ఇబ్బంది కలుగుతోంది. ఆధార్ కార్డులో తప్పుల సవరణకు ఆధార్ కేంద్రాలకు వెళ్లడం విద్యార్థులకు ఇబ్బంది కలుగుతోంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆధార్ నమోదు,తప్పుల సవరణకు విద్యార్థులు మీ సేవా సెంటర్లకు వెళ్లి అవస్థలు పడకుండా పాఠశాలలోనే ఆధార్ సేవా కేంద్రం ఏర్పాటు చేసేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగానే ఆధార్ కేంద్రాన్ని సోమవారం మగ్ధూంపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు ప్రధాన ఉపాధ్యాయులు బండారు ప్రసాద రెడ్డి తెలిపారు. ఆధార్ నమోదుతో పాటు వివరాలు నవీకరించుకోవచ్చని చెప్పారు. విద్యా శాఖ అధికారులు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆధార్ నమోదు సేవలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆధార్ సేవా కేంద్రం నిర్వాహకుడు పిల్లి హిమాచల్, ఉ పాధ్యాయులు కల్లూరి నర్సింలు, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం

అందించడం లేదంటూ కలెక్టర్ ఆగ్రహం

- జిల్లా కలెక్టర్ హైమావతి

నంగునూర్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఎందుకు అందించడం లేదంటూ కలెక్టర్ హైమావతి ఆగ్రహం వ్యక్తం చేశారు మండల పరిధిలోని బద్దిపడగ గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలను సోమవారం నాడు జిల్లా కలెక్టర్ హైమావతి తనిఖీ చేశారు ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పప్పు బెండకాయ తో పాటు కామన్ డైట్ లో మెనూ ఇంకొక కూర వండాలి కదా ఎందుకు వండలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు విద్యార్థులకు పౌష్టికాహారం అందించే అందుకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టి విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తుంటే మీరు పౌష్టికాహారం విద్యార్థులకు ఎందుకు అందించడం లేదని అన్నారు అలాగే భవనం పై నుండి నీరు కారుతున్న పట్టించుకోవడంలేదని ప్రిన్సిపాల్ పద్మ పై విధుల్లో నిర్లక్ష్యం ఇస్తున్న ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డీఈఓ కు ఫోన్ ద్వారా ఆదేశించారు ప్రతిరోజు ఆహారాన్ని సరిగా అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులకు స్వయంగా ఆహారాన్ని వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు భోజనం చేస్తూ విద్యార్థులను ఆప్యాయంగా పలకరించి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులకు సూచించారు.

జిల్లాలో దోమల నియంత్రణకు కలెక్టర్ ఆదేశాలు

- అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రత్యేక డ్రైడే

సిద్దిపేట, అక్టోబర్ 13, (ప్రజాజ్యోతి) జిల్లాలో దోమల వృద్ధి నియంత్రణ కోసం అక్టోబర్ 14వ తేదీ మంగళవారం అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రత్యేక డ్రైడే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల ప్రభావంతో దోమల పెరుగుదల ఎక్కువైందని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడకుండా పంచాయతీ, మున్సిపల్ మరియు వైద్య శాఖల సమన్వయంతో డ్రైడే నిర్వహించాలని సూచించారు. నిల్వ నీటిని తొలగించి, అవసరమైన చోట ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనంపై మాట్లాడుతూ, కొన్ని పాఠశాలల్లో సాంబారు స్థానంలో పచ్చి పులుసు ఇస్తున్నారని గుర్తించిన కలెక్టర్, కచ్చితంగా మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటల కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఈ కార్యక్రమాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, పంటల వారీగా రైతుల రిజిస్ట్రేషన్ త్వరితగతిన పూర్తిచేయాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టీఐ వారోత్సవాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, పూర్తయిన సబ్‌సెంటర్లు, పీహెచ్‌సీల ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మతో పాటు పలు శాఖాధికారులు పాల్గొన్నారు.

దేవాలయాల ఉద్యోగుల

జేఏసీ ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభం

కొమురవెల్లి, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రధాన దేవాలయాల ఉద్యోగుల సంయుక్త చర్యా సమితి (జేఏసీ) ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మరియు టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ సూచనల మేరకు, యాదగిరిగుట్ట, వేములవాడ, భద్రాచలం, కొండగట్టు, కొమురవెల్లి, బాసర వంటి ప్రధాన ఆలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను ఒక వేదికపైకి తీసుకురావాలనే ఉద్దేశంతో కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన దేవాలయాల ఉ ద్యోగుల జేఏసీ కో-చైర్మన్ మరియు రాష్ట్ర టీఎన్జీవో కార్యదర్శి ఉపాధ్యాయుల చంద్రశేఖర్, దేవాలయ ఉ ద్యోగుల సంఘం అధ్యక్షులు పడిగన్న ఆంజనేయులు, ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ప్రధాన అర్చకులు మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్లు మధుకర్, లక్ష్మీరాజం, నరసింహులు, ప్లంబర్ విజయకుమార్, అర్చకులు మధుసూదన్ శర్మ, భాస్కర్, చిన్న మల్లికార్జున్, రవి, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణితో ప్రజా సమస్యలకు పరిష్కారం

- కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, అక్టోబర్ 13,(ప్రజాజ్యోతి) జిల్లాలో ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి ప్రజల వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని విశ్వసించి ప్రజావాణికి వస్తున్నారు. కాబట్టి అధికారులు ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రజల నుండి మొత్తం 114 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 18న రాష్ట్రబందును విజయవంతం చేయండి

- బీసీ సంఘం నాయకులు మచ్చ శ్రీనివాస్ డిమాండ్

దుబ్బాక ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి) 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలకు ఉద్యమించాలని బీసీ సంఘం నాయకులు మచ్చ శ్రీనివాస్ అన్నారు. సోమవారం రోజున దుబ్బాక పట్టణంలో చత్రపతి శివాజీ విగ్రహం వద్ద పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ చరిత్రలో ఏ నాయకుడు ఏ పార్టీ చేయని తెగింపు నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి తీసుకున్నారని ఈ నిర్ణయాన్ని మింగుడు పడని కొన్ని అగ్రవర్ణ పార్టీలు, బీసీల నోటికాడబుక్కని లాక్కున్నాయని వారు అన్నారు. బీసీలను కేవలం ఓట్లు వేసి యంత్రాలుగానే రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . బీసీలు 42 శాతం రిజర్వేషన్ కోసం మరింత బలంగా ఉద్యమించే లక్ష్యంతో ఈనెల 18న బందుకు పిలుపునిచ్చారని ఆయన తెలిపారు. జెండాలు ఎజెండాలు పక్కనపెట్టి బీసీ లందరూ కలిసి ఉద్యమించే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. బంధు విజయవంతం చేసేందుకు. బీసీ కుల విద్యార్థి. ఉ ద్యోగ ఉపాధ్యాయ సంఘాలు జేఏసీగా ఏర్పడాలని ఆయన తెలిపారు. ఈనెల 18న జరిగే బందుకు దుబ్బాక పట్టణంలో ఉన్న వ్యాపార వాణిజ్య విద్యాసంస్థలు సహకరించాలని పట్టణంలో ఉ న్నటువంటి అన్ని బిసి కుల సంఘాల నాయకులు. బందులో పాల్గొని బందును విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ కరణంపల్లి రమేష్, వెంకట్ చారి, అనంతుల స్వామి, కీసరి శ్రీనివాస్ , పంపని రాజు , కుమార్ , నాగరాజ్ , ముత్యాలు , తదితరులు పాల్గొన్నారు.

మృతుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్

నంగునూర్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి నంగునూరు మండల కేంద్రానికి చెందిన ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి వివేక్ ఇటీవల హుస్నాబాద్ మండలం జిల్లాల గడ్డ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో ఇటీవలే అనుమానాస్పదంగా మృతి చెందడంతో సోమవారం నాడు ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, గ్రంధాల య జిల్లా ఛైర్మన్ కేడం లింగమూర్తి, ఎస్సీ ఎస్టీ మెంబర్ కొంకటి లక్ష్మినారాయణ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతికి కారణమైనవారు ఎంతటి వారినైనా వదిలి పెట్టేది లేదని వారికీ శిక్షా పడేలా చూస్తామని వివేక్ తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి వివేక్ చనిపోవడం చాలా బాధాకరమన్నారు. బాలుడి మృతికి గల కారకులైన వారిని గుర్తించాలని పోలీస్ శాఖను ఆదేశించడం జరిగిందన్నారు కలెక్టర్, సిపిలతో ఈ విషయం గురించి మాట్లాడడం జరిగిందని తెలిపారు. వివేక్ మృతి చెందిన జిల్లెలగడ్డ సోషల్ వెల్ఫేర్ హస్టల్ ను సందర్శించినట్లు తెలిపారు. త్వరలోనే బాలుడి మృతికి గల కారణాలపై రిపోర్ట్ వస్తుందని అన్నారు. ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని భాద్యులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని తెలిపారు బాలుడి కుటుంబానికి అండగా ఉండి వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వీరితోపాటు యాదగిరి, అచ్చిన సత్తయ్య, సంజీవ్, రాగుల కృష్ణ, రమేష్, పులి రవి, బాలయ్య వీరి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి) 13 అక్టోబర్ : ప్రజల అర్జీలు, వినతులు, సమస్యలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కల్పించే కార్యక్రమమే" ప్రజావాణి "అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ప్రజావాణిలో సోమవారం నాడు 58 వినతులు స్వీకరించారు.భూ సమస్యల కోసం 24,పెన్షన్ కోసం 10,ఇందిరమ్మ ఇండ్లు కోసం 6, ఇతర 18 మొత్తం 58 వచ్చాయన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ అర్జీలు సమర్పించరూ. ప్రజా సమస్యలకు తక్షణ స్పందన, వేగవంతమైన పరిష్కారం అందించడం ఈ వేదిక యొక్క ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ అన్నారు.అధికారులు ప్రజావాణి ద్వారా అందిన ప్రతి అర్జీపై సమగ్ర పరిశీలన చేసి, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజల అభ్యర్థనలను గౌరవిస్తూ, పారదర్శకతతో, సమయపాలనతో సేవలందించాలని తెలిపారు. ప్రజావాణి వేదిక ద్వారా ఇప్పటివరకు చాలా సమస్యలు పరిష్కారమయ్యాయనీ ,ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సమన్వయాన్ని బలపరచడంలో ఈ కార్యక్రమం ముఖ్యపాత్ర పోషిస్తోందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ట్రైనీ ఆర్ డి ఓ.మెహమ్మద్.అహ్మద్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సివిల్ రైట్స్ డే నిర్వహించాలని వినతి

రాయికోడ్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి) మండలంలో నిలిచి పోయిన సివిల్ రైట్స్ డే పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని పునఃప్రారంభించాలని ఆయా గ్రామాల దళితులు సోమవారం తహసీల్దార్ ఆశజ్యోతి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో తహసీల్దార్ అధ్వర్యంలో మండలంలోని గ్రామాల్లో దళిత వాడల్లో పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించేవరన్నారు.గత కొన్ని నెలలుగా ఆ సమావేశాలు నిలిపి పోయాయిన్నారు.తిరిగి ప్రతి నెల సమావేశాలు నిర్వహించి పౌరుల మధ్య వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలనీ కోరారు. గ్రామాల్లో కుల వివక్ష లేకుండా ప్రభుత్వ చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని విన్నవించారు.కార్యక్రమంలో దళితులు మేతరీ ప్రవీణ్ కుమార్, రాజు, శాంసన్, ఆనంద్, లక్ష్మణ్, యాదుల్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన మాడులస్ విద్యార్థులు

సిద్దిపేట, అక్టోబర్ 13,(ప్రజాజ్యోతి) :ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణా ఆధ్వర్యంలో సంగారెడ్డి , మెదక్ జిల్లాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఫుట్‌బాల్ సెలెక్షన్ ట్రయల్స్‌లో మాడ్యులస్ ఇంటిగ్రల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.తమ అద్భుతమైన క్రీడా నైపుణ్యంతో రాష్ట్రస్థాయి పోటీలకు అండర్14 బాలికల విభాగంలో శ్రీరామ్ శ్రీ చైత్ర అండర్17 బాలుర విభాగంలో చీకోటి నాగ వర్షిత్ లు ఎంపికయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ అల్లాబక్షు , అకాడమిక్ ఇన్‌చార్జ్ అశోక్ , వ్యాయామ ఉ పాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన

- సిపిఆర్ నైపుణ్యాలు
జీవితాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి
- సిపిఆర్ ద్వారా ప్రాణాలను
కాపాడే నైపుణ్యాలను విద్యార్థులు నేర్చుకుంటారు
వైద్యాధికారి డాక్టర్ సౌజన్య



వెల్దుర్తి ప్రజాజ్యోతి అక్టోబర్ 13 శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం వైద్యాధికారి డాక్టర్ సౌజన్య విద్యార్థులకు సీపీఆర్ పై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ సిపిఆర్కా (కర్డియోపల్మనరీ రీసస్టేషన్) ఇది గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు లేదా శ్వాస తీసుకున్నప్పుడు ప్రాణాలను కాపాడుకోవడానికి చేసే అత్యవసర ప్రథమ చికిత్సఅని, ఇది కార్డియాక్ అరెస్టు వంటి అత్యవసర పరిస్థితుల్లో ముఖ్యంగా గుండె ఆగిపోయినప్పుడు రక్తప్రసరణ మరియు ఆక్సిజన్ అందేలా చేయడానికి చేసే ఒక ప్రాణాలను రక్షించే ప్రక్రియ అని తెలిపారు. సిఆర్పి చేసే ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు. - సేఫ్ ప్లేస్ కు తరలించాలి, పేషెంట్ రెస్పాండ్ అవుతున్నాడా లేదా చూసుకోవాలి, పేషెంట్ కు రైట్ సైడ్ ఉండాలి,పేషంట్ బ్రీత్ కూడా చూడాలి,సిపిఆర్ స్టార్ట్ చేసేముందు 108 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని,రెండు నిమిషాలలో 100 నుంచి 120 సార్లు ఛాతి పైన బలంగా ప్రెస్ చేయవలెను అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తోపాటు అధ్యాపక బృందం మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు

ప్రజా సమస్యలపై పోరాడుతాం

- స్థానిక సంస్థల్లో పోటీ చేస్తాం
- ఎంఐఎం జిల్లా ఇన్‌చార్జిను కలిసిన
ఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్

నారాయణఖేడ్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి సోమవారం ఎంఐఎం పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి, కర్వాన్ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్‌ను ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయం, దారుస్సలాంలో నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ మర్యాదపూర్వకంగా కలసి నారాయణఖేడ్ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ నారాయణఖేడ్‌లో ఎంఐఎం పార్టీ స్థానిక ప్రజా సమస్యలపై పోరాడుతము అని స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ,అభ్యర్థుల ఎంపిక చర్చ జరిగింది అని, ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎంఐఎం సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి, కర్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ సూచిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నేతలను సిద్ధం చేసేందుకు, అలాగే నారాయణఖేడ్‌లో ఉన్న మైనార్టీ సమస్యలపై త్వరలో నారాయణఖేడ్ పర్యటనకు జిల్లా ఇన్‌ఛార్జ్ నారాయణఖేడ్‌కు రానున్నారు స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నేతలను సిద్ధం చేసేందుకు, అలాగే నారాయణఖేడ్‌లో ఉన్న మైనార్టీ సమస్యలపై త్వరలో నారాయణఖేడ్ పర్యటనకు జిల్లా ఇన్‌ఛార్జ్ నారాయణఖేడ్‌కు రానున్నారు అని మోహీద్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షేక్ అంజేద్, షైక్ సిరాజ్ షైక్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం

- సంతకాల సేకరణలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీని అరికట్టే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన స్టాప్ "ఓటు చోరీ" సంతకాల సేకరణ కార్యక్రమం విస్తృత స్థాయిలో కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 126 డివిజన్ జగద్గిరిగుట్ట బస్ట్ స్టాప్ పరిధిలో నిర్వహించిన సంతకాల సేకరణలో కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడటం, ఎన్నికల పారదర్శకతను స్థాపించటం కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. "ప్రతి ఓటు పవిత్రం ఃప్రతిస్పి ఓటరుని హక్కు రక్షించటం మన బాధ్యత" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్, భరత్ గౌడ్, పిల్లి ఆంజనేయులు, రవీందర్, శ్రీనివాస్ చరి,వేణు గౌడ్, అరుణ్ రెడ్డి, బుచ్చి రెడ్డి, సంజీవ రెడ్డి, ఆర్ కె, అఖిల్, మురళి, రాజేష్, మహిళ అధ్యక్షురాలు స్వాతి, చంద్రకళ, అనిత రెడ్డి, సునీత, లలిత మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సింహపురి కాలనీలో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పొరేటర్ చిట్ల దివాకర్, ఎన్. ఎమ్, సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సత్తిరెడ్డి, నర్సింహారెడ్డి, అశోక్ రెడ్డి,సంజీవ రెడ్డి, రామ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, దేవేందర్, దుర్గారావు, శ్రీనివాస్ రావు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ.3,00,000/- సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 7 చెక్కులను లబ్ధిదారులు అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గద్దె నరసింహ, మాజీ ఎంపీటీసీ ఆకుల భార్గవ్, పీఏసీఎస్ డైరెక్టర్ అర్కల జీతయ్య, మాజీ వార్డు సభ్యులు ఉప్పరి బాలకృష్ణ మరియు నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీలో సమాచార హక్కు వార్షికోత్సవాలు నిర్వహణ

కీసర, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : నాగారం మున్సిపాలిటీ పరిధిలోని మారుతి గార్డెన్ ప్రాంగణంలో సోమవారం సమాచార హక్కు చట్టానికి సంబంధించి వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మున్సిపల్ కమిషనర్ఎస్. భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు, ఉద్యోగులు, పట్టణ ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే శక్తివంతమైన సాధనం. ప్రభుత్వ కార్యక్రమాలు, పాలనపై ప్రజలకు పూర్తి సమాచారం అందించే అవకాశం ఈ చట్టం ద్వారా లభిస్తోంది. పారదర్శక పాలనను సాధించేందుకు ప్రతి పౌరుడు ఈ హక్కును వినియోగించుకోవాలి అని తెలిపారు.

అనంతరం అధికారుల మధ్య చర్చా వేదిక ఏర్పాటు చేయగా, ప్రజల్లో సమాచార హక్కు చైతన్యాన్ని పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పౌరులతో ప్రత్యక్షంగా చర్చించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ మేనేజర్ నారాయణ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ బి. నాగేశ్వర రావు, బి. సురేష్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయి రాజ్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎ. బాబు, ఎంవిరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రవణ్ కుమార్, సి సి ఆర్. నిఖిలేశ్వర్, అన్ని వార్డుల వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా సమాచార హక్కు చట్టంపై పాంఫ్లెట్లు పంపిణీ చేయడంతో పాటు, హెల్ప్‌లైన్ నంబర్లు, అప్లికేషన్ ప్రక్రియలపై ప్రజలకు అవగాహన కల్పించబడింది. కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా ముగిసిందని కమిషనర్ తెలిపారు.

తాండూరు అభివృద్ధి పనులపై కలెక్టర్‌తో చర్చలు

- సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్‌తో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు అక్టోబర్ 13 ప్రజాజ్యోతి : తాండూరు నియోజ కవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు రావాల్సిన నిధులతో పాటు సంక్షేమ పథకాలపై ఇలాంటి ఆటంకం కలుగకుండా చూడాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో ప్రత్యేక చర్చలు జరిపారు. సోమవారం రోజు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో గల పలు సమస్యల పరిష్కారం కోసం తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ తో చర్చించినట్లు వెల్లడించారు. అలాగే రైతులకు ఇలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు గాను సకాలంలో వరి,పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా నిర్మాణం దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కావాల్సిన ఇసుక పర్మీషన్ పొందేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్కు సూచించినట్లు చెప్పారు. ఎన్నో ఏండ్లుగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తయ్యే విధంగా చూడాలన్నారు.నియోజకవర్గానికి మంజూరైన సబ్ స్టేషన్ల నిర్మాణాలు కూడ త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకొవాలని సూచించినట్లు వెల్లడించారు. అదేవిధంగా తాండూర్ నియోజకవర్గ అభివృద్ధి కావలసిన వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్తో చర్చించినట్లు వివరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ధారా సింగ్, ఉత్తమ్ చంద్, తదితరులు ఉన్నారు.

మహిళల భద్రత కోసం షీ టీమ్ అండగా ఉంది

- తక్షణ సహాయం కోసం 100,181 గుర్తుంచుకోండి
- బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై కళాకారుల ప్రదర్శన
- టి సేఫ్ యాఫ్‌తో మరింత సమాచారం.
- తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి

తాండూరు అక్టోబర్ 13 ప్రజాజ్యోతి : మహిళల భద్రత కోసమే నిరంతరం షీ టీమ్ బృందం పనిచేస్తుందని తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి సూచించారు. సోమవారం రోజు తాండూరు పట్టణ శివారులోని తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలలో స్థానిక ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి హాజరయ్యారు. అనంతరం షీ టీమ్ బృందం ఇన్చార్జి శేఖర్ షీ టీమ్ ప్రాముఖ్యతపై వివరించారు. మహిళలు బాలికలకు అత్యవసర సమయం ఏర్పడినప్పుడు పోలీస్ శాఖ ద్వారా ఏర్పరిచిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181 ను సంప్రదించడం కోసం డయల్ చేయాలన్నారు. అదేవిదంగా మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్‌లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అంతే కాకుండా మహిళలు బాలికలు టి-సేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలన్నారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాల గురించి డీఎస్పీ బాలకృష్ణారెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఇంచార్జీ శేఖర్, ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ, వికారాబాద్ కళాబృందం ఇంచార్జీ అశోక్ తదితరులు ఉన్నారు.

సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

- డిప్యూటీ తహశీల్దార్ సురేష్
- మోమిన్‌పేట మండలంలో ఘనంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమం

మోమిన్‌పేట్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : అమలుపై ప్రజల్లో చైతన్యం పెంపుదల కోసం మోమిన్‌పేట్ మండల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహశీల్దార్ అధ్యక్షత వహించారు. మండలంలోని గిర్దవర్‌లు, జీపీఓలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ తహశీల్దార్ సురేష్ మాట్లాడుతూ ఃఃప్రజాస్వామ్యంలో పారదర్శకత, బాధ్యతాయుతమైన పాలనకు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ఒక శక్తివంతమైన ఆయుధం" అని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు ప్రభుత్వ కార్యాలయాల నుండి సమాచారం పొందే హక్కు కలిగి ఉన్నారని, ప్రజలు తమ హక్కులను తెలుసుకొని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ చట్టం ద్వారా అధికార యంత్రాంగం పారదర్శకంగా పని చేయవలసి ఉంటుందని, ఇది ప్రజల నమ్మకాన్ని పెంచుతుందని వివరించారుఈ సందర్భంగా జిల్లా సమాచార హక్కు చట్టం కార్యదర్శి గుజ్జరి మహేందర్ మాట్లాడుతూ ఃఃప్రభుత్వ పనితీరుపై ప్రశ్నించగలిగే హక్కు పొందాడని తెలిపారు. ఫారమ్ ద్వారా సంబంధిత కార్యాలయానికి దరఖాస్తు చేస్తే 30 రోజుల లోపు సమాధానం ఇవ్వడం తప్పనిసరి అని తెలిపారు. అధికారులు సమాచారాన్ని ఇవ్వకపోతే అప్పీల్‌కి అవకాశం ఉందని, ప్రతి పౌరుడు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గిర్దవర్‌లు, జీపీఓలు సమాచార హక్కు చట్టం అమలులో ఎదురవుతున్న సమస్యలు, ప్రజలకు సమాచారం అందించే విధానంపై చర్చించారు. పౌరుల ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. తరువాత గుజ్జరి మహేందర్ ప్రజలకు సమాచార హక్కు చట్టానికి సంబంధించిన పుస్తకాలు, బ్రోచర్లు పంపిణీ చేశారు. ప్రజల్లో చట్టంపై చైతన్యం పెంచేందుకు తహశీల్దార్ కార్యాలయం తరపున ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సురేష్, గిర్దవర్‌లు, గోవర్ధన్,సరిత జీపీఓలు, జిల్లా కార్యదర్శి గుజ్జరి మహేందర్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది మహేష్ అలివేలు మౌనిక వంశీ రాఘవేందర్ కృష్ణ, రేషన్ డీలర్‌లు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మోమిన్‌పేట్ ఎంపీడీవో విజయలక్ష్మి బదిలీ

మోమిన్ పేట్ అక్టోబర్ 13(ప్రజాజ్యోతి) : సేవా నిబద్ధతతో ప్రజల మనసులు గెలుచుకున్న అధికారికి – ఘన సన్మానం చేసిన మండల సిబ్బంది మోమిన్‌పేట్ మండల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి బదిలీ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సిబ్బంది ఘనంగా వీడ్కోలు మరియు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఆమెకు ఘన గౌరవం తెలుపుతూ పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, సిబ్బంది ప్రతినిధులు పాల్గొని విజయలక్ష్మి సేవలను కొనియాడారు. వారు మాట్లాడుతూ ఃఃఎంపీడీవో విజయలక్ష్మి తన పదవీకాలంలో మోమిన్‌పేట్ మండలాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎల్లప్పుడూ ముందుండారని ప్రశంసించారు. విజయలక్ష్మి నాయకత్వంలో మండల పరిధిలో పలు పంచాయతీలు స్వచ్ఛ భారత్ అవార్డులు, హరిత హారం ప్రోత్సాహక బహుమతులు, పల్లె ప్రగతి ఉత్తమ పంచాయతీ పురస్కారాలు అందుకున్నట్లు అధికారులు గుర్తు చేశారు. మహిళా సంఘాల బలోపేతం, గ్రామ స్వచ్ఛత, తాగునీటి సమస్యల పరిష్కారం, పేద ప్రజలకు సంక్షేమ పథకాల అమలులో ఆమె చూపిన పట్టుదల ప్రజల మనసుల్లో నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీఓ యాదగిరి మాట్లాడుతూ ఃవిజయలక్ష్మి కేవలం ఒక అధికారి మాత్రమే కాకుండా ప్రజల పట్ల మమకారం కలిగిన నిజమైన సేవాధారురాలిగా నిలిచారని తెలిపారు. ఆమె పాలనా నైపుణ్యం, సిబ్బంది పట్ల స్నేహపూర్వక వైఖరి, పనిలో క్రమశిక్షణ యువ అధికారులకు ఆదర్శంగా ఉంటాయని అన్నారు.

తన స్పందనలో ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ ఃఃమోమిన్‌పేట్ మండలం నా సేవా ప్రయాణంలో ఒక ప్రత్యేక గుర్తింపుగా నిలిచిపోతుంది. ఈ ప్రాంత ప్రజల ప్రేమ, సిబ్బంది సహకారం నన్ను మరింత ప్రేరేపించాయి. అభివృద్ధి కోసం కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు. కార్యక్రమం చివరలో సిబ్బంది తరపున విజయలక్ష్మి కి పట్టు షాల్ ఆపాదించి, స్మారక ఫలకాన్ని అందజేస్తూ ఘన సన్మానం చేశారు. ఆమె సేవలను గుర్తు చేసుకుంటూ హృదయపూర్వకంగా వీడ్కోలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు.

ఘనంగా మాదిగల అలయ్ బలయ్ కార్యక్రమం

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13(ప్రజాజ్యోతి) : మహా ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యాపాగ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో – దళిత, బహుజన నాయకులు, జర్నలిస్టులు, కళాకారుల హాజరు సూరారం గ్రామంలోని విఐపి ఫంక్షన్ హాల్‌లో 5వ మాదిగల అలయ్ బలయ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మహా ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యాపాగ నర్సింగ్ రావు అధ్యక్షతన జరిగిన ఈ వేదుకలో మహా ఎంఆర్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ముత్యాపాగ శ్రీశైలం, మీడియా ఇంచార్జ్ రాగాల ఆనంద్ నేతృత్వంలో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.ఈ సందర్భంగా దళిత, బహుజన సంఘాల నాయకులు, జర్నలిస్టులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతకు నాంది పలికారు. వక్తలు మాట్లాడుతూ సమాజ ఐక్యతను బలోపేతం చేస్తున్నాయని, బహుజన సంకల్పానికి అద్దం పట్టుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో కూకట్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు గూడ ఐలయ్య, దళిత సంఘాల నాయకులు విజయభాస్కర్,అమర్ బాబు,జాన్, దళిత కాలకారుడు సీనియర్ జర్నలిస్ట్ దప్పు రామస్వామి, దళిత సంఘాల నాయకులు కళాకారుడు దుద్దు రాహుల్, కుత్బుల్లాపూర్ దళిత సంఘాల మాజీ అధ్యక్షుడు గట్టు అశోక్, బీజేపీ కుత్బుల్లాపూర్ నాయకులు, పులి బలరామ్,వెంకట్రావు, అబ్రహం, సీనియర్ దళిత నాయకులు మేకల ఎల్లయ్య, కుత్బుల్లాపూర్ సీనియర్ జర్నలిస్ట్ ఎల్లంపల్లి, గోపాల్ రెడ్డి, పవన్ రెడ్డి,నామ మోహన్, శ్రీకాంత్, బలరాజ్, రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరగా సాంస్కృతిక ప్రదర్శనలు, గీతాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. సమానత్వం, ఐక్యత, సామాజిక న్యాయం పట్ల ప్రతిజ్ఞతో ఈ వేదుక ముగిసింది.

ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 56 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్,ట్రైనీ కలెక్టర్ హర్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడున జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వంటనూనె గింజల మిషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే టిఆర్ఆర్

పరిగి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ తినదగిన నూనె (వంటనూనె) గింజల మిషన్ (ఎన్ఎమ్ఇఇఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దోమ, పూడూరు, పరిగి తదితర మండలాలకు చెందిన రైతులకు నూనె గింజల విత్తనాలను పంపిణీ చేశారు. పంటల ఉత్పత్తి పెంపుతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఎమ్మెల్యే టిఆర్ఆర్ వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

రోడ్డును ఆక్రమించుకొని రోడ్డుపై మెట్లు కట్టిన పట్లోళ్ల చంద్రశేఖర్

మోమిన్ పేట్ అక్టోబర్ 13 ప్రజాజ్యోతి : పరం పోగు భూములు కబ్జు చేసుకోవడం కాకుండా రోడ్డుపై మెట్టను కట్టి రోడ్డును స్వాధీనం చేసుకోవడం జరిగింది అధికారులు దీనిపైన ఎందుకు స్పందించడం లేదని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది పేరుకుప టేల్ దోసుకుని దొర.ఆయనపై అధికారులు వెంటనే పరంపు భూమిఎస్సీలకు ఇండ్ల జాగా కేటాయించాలనీ గ్రామ స్తులు చెప్పడం జరిగింది ఊరుకుంటే ఊరు నాది అనే స్థితిలో ఉన్నాదని గ్రామస్తులు చెబుతున్నారు వెంటనే అధికారులు వచ్చి గ్రామస్తులతో సమావేశం నిర్వహించాలని గ్రామ పెద్దలు చిందులు అధికారులను కోరడం జరిగింది.

ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) : కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో నియోజకవర్గంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ తో కలిసి పంపిణీ చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదింటి కుటుంబాల్లోనూ ఆడబిడ్డ పెళ్లి అంటే భారం కాకూడదని కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ద్వారా వారికి మేలు జరుగుతుందని అన్నారు.లబ్ధిపొందిన మహిళలు డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి,తదితర డివిజన్ల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ బి.సత్యప్రసాద్ ను కలిసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, అక్టోబర్ 13,ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అదనపు కలెక్టర్ రాజగౌడ్ లను సోమవారం కలెక్టరేట్ లో కలిసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరై, అరకొరగా పనులు చేసి అసంపూర్తిగా వున్న అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలు, లబ్ధిదారుల ఎంపిక పైన చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంకా మిగిలిన 859 ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు ఇంతవరకు ఎలాంటి లబ్ధి పొందని వాళ్ళకు, గతములో 2008 లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై, అరకొరగా పనులు చేసి అసంపూర్తిగా వున్నవాళ్లకు కేటాయించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణము చేసుకున్న వాళ్ళు కట్టుకున్న ఇందిరమ్మ ఇండ్లు శిథిలావస్థకు చేరి, అంధులో నివాసము వుండలేని వాళ్ళకు, వీలైనంత త్వరగా కేటాయించుటకు జగిత్యాలలోని ఇండ్లు లేని

పేద వారి కొరకు ప్రభుత్వము నిర్మించిన అర్బన్ హౌసింగ్ కాలనీ, నూకపల్లి వద్ద 4520 ఇండ్లతో ప్రతిపాదించబడిన విషయము తమరికి విదితమే. ఇందులో పూర్తి అయిన ఇండ్ల నిర్వహణా నిమిత్తము మునిసిపాలిటీ జగిత్యాల కు అప్పగించబడినవి. ఇట్టి హౌసింగ్ కాలనీ లో అంతర్గత పనులు నీటి సరఫరా, విద్యుత్ సౌకర్యము, డ్రయినేజ్ ల నిర్మాణము కొరకు ప్రభుత్వము వారి రూ.34 కోట్లు కేటాయించిన నిధులతో పనులు పూర్తి చేయబడి అక్టోబర్ 2023 వరకు లబ్దిదారులకు ఇండ్లు కేటాయించగా, ఇంకనూ 859 ఇండ్లు మిగిలినవి వున్నవి.ఇట్టి 859 ఇండ్లను అర్హులైన లబ్దిదారులకు ఇంతవరకు ఎలాంటి లబ్ధి పొందని వాళ్ళకు గతములో 2008 లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై, అరకొరగా పనులు చేసి అసంపూర్తిగా వున్నవాళ్లకు, ఇందిరమ్మ ఇండ్లు బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణము చేసుకున్న వాళ్ళు కట్టుకున్న ఇందిరమ్మ ఇండ్లు శిథిలావస్థకు చేరి, అంధులో నివాసము వుండలేని వాళ్ళకు, వీలైనంత త్వరగా కేటాయించుటకు చర్యలు తీసుకోవాలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గోలి శ్రీనివాస్, గిరి నాగభూషణం,మాజీ కౌన్సిలర్ లు కొలగని సత్యం,చుక్క నవీన్, యూత్ నాయకులు గిరి, శరత్ రావు, తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి ర్యాంకర్ ను సన్మానించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్, అక్టోబర్ 13,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని 25వ వార్డు తులసి నగర్ కి చెందిన దేశవేని రాజేష్ సిపి గెట్ పీజీ ప్రవేశ పరీక్షలో ఎంఏ రాజకీయ శాస్త్ర విభాగంలో రాష్ట్ర స్థాయి 28వ ర్యాంకు సాధించిన

సందర్భంగా సోమవారం రోజున మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కలిసి అభినందనలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో ఈ విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో తులసినగర్ మాజీ కౌన్సిలర్ తోపారపు రజినీకాంత్ లావణ్య, గుమ్ముల జనార్దన్,తోపారపు రాజేందర్, తోపారపు శ్రీహరి, బొమ్మెన రాజన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను కలిసిన నూతనంగా నియామకమైన మిషన్ భగీరథ ఈఈ జానకి

జగిత్యాల టౌన్,అక్టోబర్ 13,ప్రజాజ్యోతి

జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కలిసిన జగిత్యాల జిల్లా మిషన్ భగీరథ ఈఈ గా

నూతనంగా బాధ్యతలు చేపట్టిన జానకి.విరి వెంట డిఈ జలందర్ రెడ్డి ఏఈ లు రాజశేఖర్,దీపక్ ఉన్నారు.

కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, అక్టోబర్ 13,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణ ధరూర్ క్యాంప్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) స్థానిక శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ సందర్శించారు. పాఠశాల బోధన తరగతులు, భోజన వసతులు, స్టోర్ రూమ్ ,వంట గది శుభ్రత, విద్యార్థినుల ఆరోగ్య వివరాల పట్టిక ,హాజరు పట్టికను తదితర అంశాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఉపాధ్యాయులతో స్టాఫ్ రూం

లో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థినుల అభ్యాసం హాజరు,తదితర సౌకర్యాలపై అధ్యాపకులతో చర్చించి పాఠశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. పాఠశాలలో వసతులు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పాఠశాలలో వాటర్ సమస్య,డ్రైనేజీ సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయటం జరిగింది అని,అధికారులతో మాట్లాడానని త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు.నీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేసి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్, నాయకులు చెట్పల్లి సుధాకర్ చందా పృథ్వీ బోయినపల్లి ప్రశాంత్ రావు ప్రిన్సిపాల్ కవిత ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

చదరంగ పోటీలలో ఐపీఎస్ పాఠశాల విద్యార్థిని ప్రతిభ....

సుల్తానాబాద్,అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):

పెద్దపల్లి జిల్లా స్థాయి చదరంగ పోటీలలో ఐపిఎస్ పాఠశాల విద్యార్థిని మంచి ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా స్థాయి చదరంగ పోటీలు శనివారం ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థిని 14 సంవత్సరాల బాలికల విభాగంలో ఏ.అన్విత బ్రాంజ్ మెడల్ సాధించి ఉమ్మడి జిల్లాకు ఎంపికయ్యారు.ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినిని అభినందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదరంగం ఆడటం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత,పట్టుదల,జ్ఞాపక శక్తి పెరుగుతుందని,విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, శివ సతీష్ మమత పాల్గొన్నారు.

"రాజన్న 'ఆలయానికి పునర్ నిర్మాణం మాత్రమే.

ఓర్వలేక ఎవరు అడ్డుపడినా ఆలయ నిర్మాణం ఆగదు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నరసయ్య...

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 13(ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో

వేములవాడ ఆలయ విస్తరణ పనులకు అడ్డుపడుతున్న వారిని ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు .విస్తరణ పనులు అడ్డుకుంటే పనులు జరిగే సమయంలో లేచే దుమ్ములో ధూళిలో కొట్టుకపోతారని ఎవరు ఎన్ని అడ్డు చెప్పినా ఆలయ విస్తరణ పనులు ఆగమని ఆగమ శాస్త్ర ప్రకారము శృంగేరి మటపెద్దల సూచనలతో భక్తుల మనోభావా దెబ్బతీటకుండా పనులు చేపడుతున్నామని గర్భగుడి లో ధూప దీప నైవేద్యం ,నిత్య పూజ యధావిధిగా కొనసాగుతుందని దీనికి కావాలనే రాజకీయం చేస్తున్నారని ఏ ప్రభుత్వాలు వచ్చినా పోయిన గుడి అభివృద్ధి ఎల్లవేళలా ఉంటుందని ,తిరుపతిలోని మాడవీధులను ఏ విధంగా అభివృద్ధి చేశారు . అదేవిధంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అభివృద్ధి కూడా చేయడానికి ముఖ్యమంత్రి తన ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించాడని దానిని అభివృద్ధి పథంలోకి ఆది శీనన్న తీసుకువెళ్తున్నాడని దీనిపైన ఎలాంటి రాజకీయాలు చేయరాదని అన్ని రాజకీయ పార్టీల నాయకు అభిప్రాయ మెరకే అభివృద్ధి పనులు చేస్తున్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాట నరసయ్య ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వంగ గిరిజన రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సహారా బేగం, నంది కిషన్, పరుశరాములు, గౌస్ ,రామిరెడ్డి ,రామ్ రెడ్డి ,మల్లారెడ్డి ,చెట్టుపల్లి బాలయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ అభివృద్ధి మాత్రం ఆగదు

ఆలయం అభివృద్ధి అవుతుంటే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు

ఓర్చుకోలేకపోతున్నారు:మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్

తంగళ్ళపల్లి, అక్టోబర్ 13:(ప్రజా జ్యోతి)

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రజా ప్రభుత్వ పాలన చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు. గత పది సంవత్సరాలుగా అభివృద్ధి నోచుకోని వేములవాడ రాజన్న ఆలయం, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో వేగంగా అభివృద్ధి చెందుతుండటంతో బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కండ్లు మండుతున్నాయని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ విమర్శించారు. గత సీఎం కేసీఆర్ కాలంలో ప్రతి సంవత్సరం రూ.100 కోట్లు ఆలయ అభివృద్ధికి కేటాయించినా, పనులు గమ్యం చేరలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆగమశాస్త్రం ప్రకారమే ఆలయ అభివృద్ధి పనులు జరుపుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతోందని పేర్కొన్నారు.రాజన్న ఆలయ అభివృద్ధిని అడ్డుకోవద్దని, ఆలయాన్ని రాజకీయ వేదికగా మార్చకూడదని ఆయన హెచ్చరించారు. హిందూ ధర్మం గొప్పదని చెప్పుకునే వారు హిందూ దేవాలయం అభివృద్ధి చెందుతుంటే బాధ పడటమేమిటి అని ప్రశ్నించారు. బీసీ నాయకుడు ఆలయాన్ని అభివృద్ధి చేస్తే అది కొందరికి నచ్చకపోవడం

విచారకరమన్నారు. గత పదేళ్లుగా బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఆలయాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేకపోయాయని ఆయన ప్రశ్నించారు. మా ప్రజా ప్రభుత్వం మీకు నచ్చకపోయినా కానీ ఆలయ అభివృద్ధి మాత్రం ఆగదు, అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్ లు, ఆరేపల్లి బాలు,తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్, మునిగేలా రాజు,కటకం రాజు,కొత్త రవి గౌడ్, మచ్చ శ్రీనివాస్,పెద్దూరు తిరుపతి, సత్తు శ్రీనివాస్ రెడ్డి,ఎగుర్ల ప్రశాంత్,చెన్నమనేని ప్రశాంత్, జెలెంధర్,లింగం రాణి,అభినయ్, మీరల శ్రీనివాస్ యాదవ్,రాపెల్లి ఆనందం,తదితరులు పాల్గొన్నారు.,

పేద కుటుంబానికి ప్రణవ్ ఆర్థిక చేయుత

జమ్మికుంట, అక్టోబర్13 (ప్రజాజ్యోతి):

హుజురాబాద్ పట్టణంలోని ఒక పేద ముస్లిం కుటుంబానికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ సోమవారం ఆర్థిక సాయం అందించారు.19వ వార్డుకు చెందిన అమీరున్ మనవరాలు వివాహానికి కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ పట్టణ అధ్యక్షుడు తిరుపతి చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమ మనవరాలు వివాహానికి సాయపడడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్

నాయకులు సొల్లు బాబు,19 వార్డు అధ్యక్షురాలు సొల్లు సునీత,గోస్కుల రాజ్ కుమార్,గాలిబ్ నరేష్,ఎండి ఇమ్రాన్ లతో పాటు అమీరున్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తంగళ్ళపల్లి అక్టోబర్ 13:(ప్రజా జ్యోతి)

తంగళ్ళపల్లి మండలం నేరేళ్ల ప్యాక్స్ పరిధిలోని జిల్లెళ్ళ, నేరళ్ల,చిన్న లింగాపూర్ జగ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్యాక్స్ చైర్మెన్ కోడూరి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేస్తామని వెల్లడించారు.నేరెళ్ల ప్రాథమిక వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించే వరి కొనుగోలు కేంద్రంలో రైతుల నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చైర్మన్ భాస్కర్ గౌడ్ వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఏవైనా ఇబ్బందులు కలిగితే తమ దృష్టికి తీసుకువస్తే ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు. గత సంవత్సరం లాగే రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ లు

రెడ్డి,నాయకులు లింగారెడ్డి, రవి, శ్రీనివాస్ గౌడ్, శోభా, ప్యాక్స్ సిబ్బంది రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

చొప్పదండి, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు ఇవ్వనున్నట్లు మండల పశువైద్యాధికారి శశికాంత్ రెడ్డి తెలిపారు. రైతులు ఈ

అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈనెల 15న గుమ్లాపూర్, 16న వెదురుగట్ట, 17న కాట్న పెళ్లి,18 కోనేరుపల్లి, 22, 23న ఆర్నకొండ, 24న కొలిమికుంట, 25న భూపాలపట్నం, 27 28న పెద్ద కుర్మపల్లి, 29న మంగలపల్లి, 31న చాకుంట, నవంబర్ 3,4న సాంబయ్య పల్లి, 6, 7న రేవెల్లి, 8న చాకుంట, 10 ,11 న రుక్మాపూర్, 12 ,13న చొప్పదండి, 14న చిట్యాలపల్లి.

సెంట్రల్ లైటింగ్ ,డ్రైనేజీ పనులు ఆపడంతో ఇళ్లల్లోకి వరద నీరు

చొప్పదండి, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):

చొప్పదండి మున్సిపల్ 9వ వార్డు ,ఎస్బి హెచ్ 7, సి ఎస్ ఐ చర్చికి వెళ్లే రోడ్డు వద్ద సెంట్రల్ లైటింగ్ పనులు, డ్రైనేజీ పనులు ఆపివేయడంతో వర్షపు నీరు ఇండ్లలోనికి వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సంబంధిత కాంట్రాక్టర్, మున్సిపల్ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. పనులు చేయాలని ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని అన్నారు. లైటింగ్ పనులు ఆపి, డ్రైనేజీ పనులు కూడా ఆపివేయడంతో వర్షం పడ్డ ప్రతిసారి వరద నీరు ఇళ్లలోకి వస్తున్నదని చెప్పారు. ఇప్పటికైనా పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

గౌడ సంఘం కార్యవర్గానికి సన్మానం

చొప్పదండి, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలం భూపాలపట్నం గౌడ సంఘం కమిటీ సభ్యులను మండల యువజన కాంగ్రెస్ నాయకుడు విద్యాసాగర్ సోమవారం సన్మానించారు. సంఘం అధ్యక్షుడు కొండ శ్రీనివాస్, ఉ

పాధ్యక్షుడు రంగు వెంకటేష్, కమిటీ సభ్యులు మునిగాల శ్రీనివాస్, మునిగాల నారాయణ , మునిగాల అంజయ్య, పులి నారాయణ, ఆకుల భూమయ్య, మునిగాల శ్రీనివాస్, బత్తిని ప్రభాకర్, మునిగాల అంజయ్య తదితరులను సన్మానించారు.

వైద్యుని మనుమని జయంతి సందర్భంగా అన్నదానం

చొప్పదండి, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):

లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో సోమవారం క్లబ్ సభ్యులు లయన్ మామిడి రాజేష్ పవార్ మేనల్లుడు ఆశ్రుత్ జయంతి సందర్భంగా తాతయ్య డాక్టర్ విక్రం రాజ్ పవార్ సౌజన్యంతో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద 400మంది కి అన్నదానం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ చైర్మన్, దాత మామిడి రాజేష్ పవార్, క్లబ్ అధ్యక్షులు తొడుపునూరి సత్యనారాయణ, సెక్రటరీ సిరిపురం రాజు,రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్, జోన్ చైర్మన్ చింతల రవి, క్యాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ లు పెద్ది లక్ష్మికాంతం, తాటికొండ శ్రీనివాస్, తొడుపునూరి లక్ష్మయ్య, మహేశుని మల్లేశం, వల్లాల జగన్, సభ్యులు బొల్లం సాంబమూర్తి,నలుమాచు సుధాకర్, కొల్లూరి ఆంజనేయులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగన్నతి

అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్

కానిస్టేబుళ్లుగా బాధ్యతలు నిర్వహిస్తూ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై)గా ఉద్యోగన్నతి పొంది ఖమ్మం కమిషనరేట్ కు కేటాయించబడిన పోలీస్ అధికారులు సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని పోలీస్ కమిషనర్ అభినందించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారంతోనే రక్తహీనత నివారణ... ఏసిడిపిఓ రత్తమ్మ.

కల్లూరు అక్టోబర్13(ప్రజా జ్యోతి)

కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల సెక్టార్ నందు ఎర్రబోయినపల్లి గ్రామపంచాయతీపరిధిలో ఉన్న ఎర్రబోయినపల్లి 4వ

అంగన్వాడి కేంద్రం నందు పోషణ మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ రత్తమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల పిల్లలు రక్తహీనతకు గురికాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదల కొరకు పిల్లలకు మంచి అలవాట్లు, ప్రీ స్కూలు కృత్యాలు,కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించడం జరిగినది. బరువు తక్కువ పిల్లల్ని గుర్తించి లోప పోషణ లేకుండా ఎన్. ఆర్ .సి. కి రిఫర్ చేసి వైద్యుల పర్యవేక్షణతో బాలామృతం ప్లస్సు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని అందరూ వినియోగించుకోవాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అక్షరాభ్యాసాలు ,అన్నప్రసన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సుజాత, పంచాయితీ సెక్రటరీ సైదులు, ఏఎన్ఎం ఉమారాణి,అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి,యశోద, ఆదిలక్ష్మి ,సుమలత,ఆశా వర్కర్లు,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

టపాసుల దుకాణాలకు అనుమతులు తప్పనిసరి

ఇల్లందు, అక్టోబర్ 13, ప్రజాజ్యోతి:

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసే టపాసుల దుకాణాలకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను సూచించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో టపాసుల దుకాణాల నిర్వహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నియమ నిబంధన ప్రకారం షాపులను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. షాపుల వద్ద ఘర్షణ వాతావరణానికి పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రాత్రి సమయాలలో టపాసుల దుకాణాల వద్ద మద్యం సేవించి అల్లర్లకు పాల్పడవద్దని, అలా చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయా షాపులలో టపాసుల నిల్వలను ఉంచకుండా, తెచ్చిన సరుకులు మొత్తం విక్రయించుకోవాలని, లేనియెడల హోల్సేల్ వ్యాపారులకు వాపసు పంపేలా చూడాలన్నారు. టపాసులను ఇంట్లో నిల్వ ఉంచినట్లయితే ప్రమాదవశాత్తు అవి పేలే అవకాశం ఉందని పేర్కొన్నారు. టపాసుల షాపుల వద్ద ఇసుక, డ్రమ్ములో నీరు, ఏబిసీ సిలిండర్ తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. ఎప్పటికప్పుడు షాపులను వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తనిఖీలు చెప్పడం జరుగుతుందన్నారు. షాపుల వద్దకు వచ్చే వినియోగదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని కోరారు. షాపుకు షాపుకు మధ్య తప్పనిసరిగా ఖాళీ స్థలాన్ని ఉంచాలని సూచించారు. అదేవిదంగా ఇంటి వద్ద టపాసులు కాల్చే సమయంలో పిల్లల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, వారి పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని కోరారు. ఈ సమావేశంలో ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, ఎస్ఐలు సూర్య, హాసినా, అగ్నిమాపక శాఖ అధికారి రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓట్ చోరీ సంతకాలు సేకరణ కార్యక్రమం చేపట్టిన నాయకుల

రాహుల్ గాంధీ పిలుపుతో ప్రజా ఉద్యమాలా ఓట్ చోరీ సంతకాలు కార్యక్రమం

రఘునాధపాలెం ప్రజా జ్యోతి

రాహుల్ గాంధీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మక తీసుకున్న ఓటు చోరీ గద్దె చోడ్ నినాదం తో తెలంగాణలో మొదటి సారిగా ఖమ్మం నియోజకవర్గంలో ఉద్యమంలా సాగిన ఈ కార్యక్రమన్నీ వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నిన్న నిర్వహించడం జరిగింది, రఘునాధపాలెం మండలం పరిధిలోని వేపకుంట్ల, కోటపాడు, చిమ్మపూడి, చింత గుర్తి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఈ కార్యక్రమానికి సంబంధించిన గ్రామంలోని లో సంతకాల సేకరణ భారీ ఎత్తున గ్రామంలో వార్డులు ఇంటింటా కార్యక్రమంలో, ఈ సందర్భంగా గ్రామస్తులకు వివరిస్తున్న, కాంగ్రెస్ ప్రజా పాలనలో పథకాలు అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం దేశవ్యాప్తంగా కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ బలాన్ని మరింత విస్తరించేందుకు, గ్రామస్థాయిలో పార్టీ పాదాన్ని బలపరచేందుకు ఈ సంతకాల సేకరణ ఉద్యమం దోహద పడుతుందని కార్యకర్తలు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు

ఈ కార్యక్రమానికి విశేషంగా స్పందించి, పెద్ద ఎత్తున సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, జొన్న బోయిన పాపయ్య, కొంగర నరేష్ కోటపాడు కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షులు , బాతుల సుధాకర్, చల్ల పుల్లయ్య, కొంటె ముక్కుల నాగేశ్వరరావు , షేక్ హరీప్, బండి రమ , కాముణి సామేలు, షేక్ కాజా మియా , చంద్రకాని లింగయ్య, నాగుల్ మీరా, సలీం, నరసింహారావు, ఉపేందర్, మహేష్, కుదాషరీఫ్, జానీ బండి నాగేశ్వరరావు,అర్వికట్ల ప్రేమ్ కుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, గుణగంటి రామారావు, అడవి కట్ల సుధీర్,చల్లగుండ్ల శ్రీనివాసరావు, భానోత్ నాగేందర్ ,ఉపాధ్యక్షులు చల్లగుండ్ల శ్రీవిద్య, పాల్గొన్నారు

రాష్ట్రపతి ప్రశంసాపత్రం పొందిన సంధ్యారాణికి కిష్టారం గ్రామస్తుల సత్కారం.

సత్తుపల్లి అక్టోబర్13(ప్రజా జ్యోతి)

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి ప్రశంసాపత్రం పొందిన శీలం సంధ్యారాణిని కిష్టారం గ్రామ ప్రజలు

సోమవారం ఘనంగా సత్కరించారు. వివరాలలోకి వెళితే కిష్టారం గ్రామానికి చెందిన శీలం వెంకటేశ్వరరావు,శివకుమారి దంపతుల కుమార్తె సంధ్యారాణి ఆ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 2016-17 లో పదవ తరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణు రాలైంది.ఇంటర్ ప్రభుత్వ కళాశాలలో చదివినారు. ఎమ్మెస్సీ బయో టెక్నాలజీ తమిళనాడు రాజధాని చెన్నైలోని సెంట్రల్ యూనివర్శిటీలో పూర్తిచేసి గోల్డ్ మెడల్ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి స్వీకరించింది.ఈ సందర్భంగా కిష్టారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ సంధ్యారాణిని ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి రాష్ట్రపతి నుండి గోల్డ్ మెడల్ సాధించిన సంధ్యారాణిని ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని సాధించే వరకు కృషి చేయాలని సూచించారు.సంధ్యారాణి విద్యార్థులతో మాట్లాడుతూ తన లక్ష్య సాధనకు ప్రణాళికా బద్దంగా కృషిచేసిన విధానాన్ని వివరించారుకిష్టారం ప్రజలు సంధ్యారాణిని,తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉడతనేని అప్పారావు,కొడిమెల అప్పారావు, నరుకుళ్ళ శేషగిరి, నరుకుల్లా అప్పారావు,జి.వి.రమణ,మల్లికార్జున్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పూరి గుడిసె అగ్నికి ఆహుతి

50వేలు నగదు, డిగ్రీ సర్టిఫికెట్స్ అగ్నికి ఆహుతి

టేకులపల్లి,అక్టోబర్13,ప్రజా జ్యోతి:
పూరి గుడిసె అగ్నికి ఆహుతి అయిన ఘటన సోమవారం టేకులపల్లి మండలం మేళ్ల మడుగులో చోటుచేసుకుంది.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేళ్ల మడుగు గ్రామానికి చెందిన వట్టం నాగేశ్వరావు,జానికి దంపతులు సోమవారం ఇంటికి తాళం వేసి పెట్రోంచెలక ఊరిలో ఓ కార్యక్రమానికి వెళ్లారు.ఆ ఇంటిలో విద్యుత్ సరఫరా అయే వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఆ ఇంటికి నిప్పంటుకొని ఇల్లు అగ్నికి ఆవుతయింది అని వారు తెలిపారు. ఈ ఘటనలో వారి ఇద్దరి కూతుర్ల డిగ్రీ ఒరిజినల్ సర్టిఫికెట్స్, రు. 50 వేలు నగదు,నిత్యవసర సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి అని వారు తెలిపారు. బాధితులు కట్టు బట్టలతో రోడ్డుపై మిగిలారు అని వారు కన్నీరు మున్నీరయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య బాధ్యత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మీ కుటుంబానికి అన్ని విధాలుగా, అండగా ఉండాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్రావు, సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై ఆలకుంట రాజేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, ఆర్ ఐ సౌజన్య, మండల నాయకులు ఇది గణేష్,ఇస్లావత్ రెడ్డి నాయక్, బోడ మంగిలాల్ నాయక్, బోడ సరిత, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

గుంతలు తీశారు.. పూడ్చడం మరిచారు

టేకులపల్లి,అక్టోబర్13,ప్రజాజ్యోతి:

మండల పరిధిలోని రోళ్లపాడు అడవి ప్రాంతంలో రోడ్ల మరమ్మత్తు కోసం గుంతలు తీసి రోజులు గడుస్తున్నా.. గుంతలను మాత్రం పూడ్చేయడం

లేదు అని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఈ గుంతలు నేషనల్ హైవే 930 పి రోడు పై రోళ్లపాడు ప్రమాదం మూలమలుపుల వద్ద ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు అని వారు ఆరోపించారు. రాత్రి వేళల్లో ప్రయాణం చేయడం వలన గుంతలు ఉన్నది ఏర్పడక ప్రమాదాల బారిన పడుతున్నాం, మా కుటుంబాల పెద్దలు, తల్లిదండ్రులు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ప్రయాణికులు అన్నారు. 930 కి రోడ్డుపై ఏర్పడిన గుంతలను తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టిన వర్షాల వల్ల,అధిక లోడ్ తో వెళ్తున్నటువంటి ఇసుక లారీల వల్ల,అధికంగా ట్రాఫిక్ పెరగడం వల్ల ప్రధాన ఇల్లందు కొత్తగూడెం రోడ్డు అద్వానంగా

తయారి ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటుంది అని వారు ఆరోపించారు. టేకులపల్లి క్రాస్ రోడు సెంటర్ లో పెద్ద సమస్యగా మారిన అన్ లెవెల్ రోడ్డు ప్రమాదాలకు పెద్దపీటగా మారుతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు కలిపితే ఏదో నామమాత్రంగా చర్యలు అసంపూర్తిగా పనులు చేసి వదిలేస్తున్నారు. దానివల్ల ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉంటే అది అర్థం కాక కొత్తగా ఈ రహదారిలో వచ్చే కార్లు మాత్రం ఒకసారిగా సినిమా సీన్లు గాలిలో కి ఎగురుతున్నాయి అని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రయాణికులకు ప్రాణహాని జరిగినప్పుడు కాకుండా ప్రాణహాని జరగకుండానే ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు. ముందస్తు చర్యలు చేపట్టి ప్రమాదాలను నివారించడం వల్ల అధికారులను గాని, ప్రజా ప్రతినిధులు గాని ప్రజలు దృష్టిలో పెట్టుకుంటారని వారు తెలిపారు.త్వరలోనే మరమ్మత్తు పనులు పూర్తి చేస్తాం : నేషనల్ హైవే ఏఈ ట్రాఫిక్ రద్దీ పెరిగి రోడ్డుపై లోడు పరిమితి మించి వాహనాలు తిరగడం, రోడ్డు పాడవుతున్నాయి. వర్షం కారణంగా చేయాల్సిన మరమ్మత్తులు ఆలస్యం కావడం జరుగుతుంది. 930పి నేషనల్ హైవే రోడ్డు ఫారెస్ట్ పర్మిషన్లు రాక ఇబ్బంది పడుతున్నాం. హైవే రోడ్డు మంజూరయ్యాక వాటికి మరమ్మతులే తప్ప వేరే ఇంకేమీ చేయలేం.

జర్నలిస్టు వెంకటకృష్ణ మృతికి టి జె ఎఫ్ ఘన నివాళి

మంచి మిత్రుని కోల్పోయాం

లీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక స్ట్రె లైన్ దినపత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్, టి యు డబ్ల్యూ జే టీజేఎఫ్ ఖమ్మం నగర ఉపాధ్యక్షులు వి. వెంకట కృష్ణారావు (50) ఆదివారం రాత్రి తీవ్రమైన గుండె నొప్పితో మృతి చెందారు. గుండె నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు వెంకటకృష్ణను ఆస్పత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది.జర్నలిస్టు వెంకటకృష్ణ మృతి వార్త సమాచారం తెలుసుకున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జర్నలిస్టుల బృందం సోమవారం శ్రీనగర్ కాలనీలోని మృతుని నివాసానికి వెళ్లి వెంకటకృష్ణ భౌతిక కాయం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టీజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమం కోసం జరిగిన అనేక ఆందోళన కార్యక్రమాలలో వెంకటకృష్ణ ముందుండి జర్నలిస్టుల శ్రేయస్సు కోసం చురుకుగ పని చేసిన వ్యక్తి అని,ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉంటూ మంచి పేరును సంపాదించుకున్నారని, నిబద్ధత కలిగిన జర్నలిస్టుగా గుర్తింపు పొందిన వెంకటకృష్ణ భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు తీవ్ర ప్రగాఢ సానుభూతిని

తెలియజేశారు.జర్నలిస్టు వెంకటకృష్ణ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత,ఉపాధ్యక్షులు వనం నాగయ్య,మండుల ఉపేందర్, టీవీస్ చక్రవర్తి, 6టీవీ స్టాఫ్ రిపోర్టర్ కె . హరీష్ ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందల జగదీష్,నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు,సంతోష్, ఉల్లోజ్ రమేష్ ,జర్నలిస్టు నాయకులు కాపర్తి నరేందర్,పానకాలరావు,ప్రభాకర్ రెడ్డి,సాయి, మురళి, నరసింహారావు, పి సి డబ్ల్యూ నరేష్, సాక్షి హుస్సేన్,కళ్యాణ్, ఐకాన్ న్యూస్ లక్ష్మణ్,తోట గణేష్, సి కె న్యూస్ ఉపేందర్,ఐజెయు నాయకులు నామ పురుషోత్తం, శీలం శ్రీనివాస్, మేడి రమేష్, నరసయ్య, భరత్, ప్రజా ప్రజా జ్యోతి ఖమ్మం జిల్లా బ్యూరో అంతోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వీధులలో విచ్చలవిడిగా చెలరేగుతున్న శునకాలు

ప్రాణ భయంతో ఆందోళన చెందుతున్న మండల ప్రజలు

నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలో కుక్కల స్వైర విహారం గుంపులు గుంపులుగా ఉంటూ వీధిలో తిరుగుతూ దారిని పోయే వారి మీద బండ్ల పై పోయే వారి మీద విరుచుకు పడుతున్నాయి. గ్రామాలలో పారిశుధ్య సమస్య కంటే కుక్కల సమస్య ఎక్కువైందని వాపోతున్న ప్రజలు. పాఠశాలకు వెళ్లే పిల్లలు రోడ్లపై నడిచే మహిళలు,వృద్ధులు భయభ్రాంతులు అవుతున్నారు. పని నిమిత్తం ప్రజలు బయటికి వెళ్లాలంటేనే ప్రాణాలను హరి చేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని వీధుల్లో ఎక్కడపడితే అక్కడ కుక్కలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గతంలో కుక్కలను బంధించి అటవీ ప్రాంతంలో వదిలేసేవారు. అలాంటి చర్యలను గాలిలోకి వదిలేశారు .ఈ మధ్యలో కుక్కల ద్వారా వ్యాపించే వ్యాధి కరచి రేబిస్ ఈ వ్యాధి చాలా ప్రమాదకరమైందని ప్రజలకి సోకితే చనిపోయే అవకాశం

కూడా ఉందని తెలియజేశారు. గతంలో సుప్రీంకోర్టు వీధుల్లో ఉన్న కుక్కలు అన్నిటిని బంధించి వాటిని సేల్టింగ్ కి కి పంపాలని ఆదేశం ఇచ్చింది. దీనిని అధికారులు గానీ ఎవరైనా గానీ ఎదిరిస్తే వాళ్లపై తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేసింది . కుక్కల ద్వారా వచ్చే కరాచీ రేబిస్ వ్యాధి వల్ల ప్రాణాలు పోతాయని తెలియడంతో ప్రజలు తీవ్ర భయభ్రాంతులు అవుతున్నారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని సరైన చర్యలను తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్న మండల ప్రజలు.

అన్నారం పెద్ద చెరువు తూము పరిశీలన..

- చెరువుకు సంబంధించిన భూములను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

పర్వతగిరి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)

పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం పెద్ద చెరువు నిన్న కురిసిన అకాల వర్షాల కారణంగా చెరువులో నీటి మట్టం పెరిగి తూము

పూర్తిగా ముసుకుపోయి, వెనుక ఉన్న పంట పొలాలు నీరుతో మునుగుతున్న విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి తూమును వెంటనే రిపేర్ చేయించి, చెరువుకు సంబంధించిన భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువును పరిరక్షించడం ప్రజలందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 11న పోలింగ్

మొదటిపేజీ తరువాయి..

తమ నామినేషన్లను షేక్‌పేట్ తాసీల్దార్ కార్యా లయంలోని రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. నామినేషన్లను ఫారం-2బిలో దాఖలు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థి తప్పనిసరిగా ఫారం-26లో అఫిడవిట్‌ను సమర్పించాలి. అన్ని పత్రాలపై అభ్యర్థి సంతకం, నోటరీ సంతకం, నోటరీ సీల్‌తో నోటరైజ్ చేయాలి. అక్టోబర్ 19 ఆదివారం, అక్టోబర్ 20 దీపావళి తేదీల్లో పబ్లిక్ సెలవులు కారణంగా నామినేషన్లను స్వీకరించబడవు. ఇక ఈ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థికి కనీసం 25 సంవత్సరాలు నిండి ఉండాలి. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులకు నియోజకవర్గానికి చెందిన ఒక్క ఓటరు ప్రపోజర్‌గా ఉండాలి. ఇతర అభ్యర్థులకు మాత్రం నియోజకవర్గానికి చెందిన పది మంది ఓటర్లు ప్రపోజర్లుగా ఉండాలి. అలాగే సెక్యూరిటీ డిపాజిట్ విషయానికి వస్తే జనరల్ కేటగిరీకి రూ. 10,000, ఎస్సీ/ఎస్టీ కేటగిరీకి కుల ధృవీకరణ పత్రంతో పాటు రూ. 5,000 నగదు చెల్లించాలి. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నిక సందడి మొదలైంది. సోమవారం నామినేషన్లకు తొలిరోజు కావడంతో ఔత్సాహిక అభ్యర్థులు నామినేషన్లు వేశారు. తొలిరోజు నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు మొదటి రోజు 10 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ వేసిన వారిలో ఇద్దరు రిజిస్టర్ పార్టీల అభ్యర్థులు ఉండగా.. 8 స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేశారు. తెలంగాణా పునర్నిర్మాణ సమితి తరపున పూస శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేయగా.. నవతరం పార్టీ నుంచి అర్వపల్లి శ్రీనివాస రావు నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్ రెడ్డి, చలిక చంద్ర శేఖర్, సపవత్ సుమన్, వేముల విక్రమ్ రెడ్డి, ఇబ్రహీం ఖాన్ తో పాటు మరో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. షెడ్యూల్ ప్రకారం టర్నింగ్ అధికారి సోమవారం నోటిఫికేషన్ రిలీజ్ చేశారు. షేక్ పేట్ ఎమ్మార్వో ఆఫీసులో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కూడా ప్రారంభం అయ్యింది. అక్టోబర్ 21వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 22వ తేదీన దాఖలైన నామినేషన్ పరిశీలన ఉంటుంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక కోసం నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయిన రోజు సోమవారం ఫస్ట్ నామినేషన్ దాఖలు అయ్యింది. సిలివేరు శ్రీకాంత్ అనే వ్యక్తి రెండు సెట్ల నామినేషన్ పత్రాల దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నాడు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు సిలివేరు శ్రీకాంత్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్. బీఆర్ఎస్ పార్టీ నుంచి మాగంటి సునీత పోటీ చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి ఎవరు అనేది ఇంకా ఫైనల్ కాలేదు. సిట్టింగ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక జరుగుతుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గోపీనాథ్ భార్య సునీత బరిలోకి దిగుతున్నారు.

బెంగాల్ తరహాలో జార్ఖండ్‌లో ఘటన

రాంచిలో 14 ఏళ్ల బాలికపై గ్యాంగ్ రేప్
ఐదుగురు దుండగులను అరెస్ట్‌చేసిన పోలీసులు

రాంచి,అక్టోబర్13(ప్రజాజ్యోతి): అమ్మాయిలు బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ఆడవారిపై అఘాయిత్యాలు జరుగుతున్నాయి. బెంగాల్ మెడికోపై అత్యాచార ఘటన మరవక ముందే జార్ఖండ్‌లో ఓ ఘటన కలవిచేసింది. ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా.. కామాంధుల్లో మార్పు రావడం లేదు. పశ్చిమ బెంగాల్ లో ఓ వైద్య విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ జరిగింది. ఈ ఘటన మరువక ముందే తాజాగా జార్ఖండ్ లో అదే తరహా ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జార్ఖండ్ రాజధాని రాంచీలోని రతు ప్రాంతంలో 14 ఏళ్ల బాలిక తన కుటుంబంతో నివాసం ఉంటుంది. అయితే ఆదివారం ఆ బాలికపై కామాంధులు కాటేశారు. రాత్రి సమయంలో 9 మంది వ్యక్తులు ఆ బాలికపై అత్యాచారం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేశారు. సోమవారం పలు ప్రాంతాల్లో పోలీసులు దాడులు నిర్వహించి ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. బాలికకు వైద్య పరీక్షలు కూడా నిర్వహించామని పోలీస్ సూపరింటెండెంట్ ప్రవీణ్ పుష్కర్ తెలిపారు. మిగిలిన నలుగురు నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్పీ తెలిపారు. అలానే నిందితులపై పోక్సో చట్టంలోని వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశామని రతు పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి అధికారి రాం నారాయణ్ సింగ్ తెలిపారు.

క్షయ (టీబీ) వ్యాధికి గల కారణాలు, లక్షణాలు, చికిత్సలు ..
నివారణ చర్యలు

ఖమ్మం వైద్య విభాగం ప్రజా జ్యోతి

స్థానిక క్షయ వ్యాధి పరిచయం వాడుక భాషలో టీబీ గా పిలిచే క్షయ వ్యాధి (ట్యుబర్‌కులోసిస్) వల్ల ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి మైకోబ్యాక్టీరియం ట్యుబర్‌కులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం

- క్షయ వ్యాధి పరిచయం
- క్షయ వ్యాధికి గల కారణాలు
- క్షయ వ్యాధి లక్షణాలు, సంకేతాలు
- క్షయ వ్యాధి ఎవరిలో ఎక్కువగా వస్తుంది
- క్షయ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు
- క్షయ వ్యాధి సోకడం ద్వారా వచ్చే సమస్యలు
- క్షయ వ్యాధి వ్యాప్తికి గల ప్రమాద కారకాలు
- క్షయ వ్యాధి నిర్ధారణ ఎలా చేస్తారు

చూపిస్తుంది. కానీ మెదడు,మూత్రపిండాలు, వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపిస్తుంది. క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే టీబీ వ్యాప్తికి మూలం. 2016లో 10 లక్షల మంది చిన్నారులకు టీబీ సోకగా 2.5 లక్షల మంది పసివాళ్లు ప్రాణాలు కోల్పోయారంటే నమ్మశక్యం కాని విషయం. ప్రపంచంలోనే వందలో 4వ వంతు జనాభాలో క్షయ బ్యాక్టీరియా ఉందంటే ఈ వ్యాధి ప్రభావం ఏ మేర వ్యాపించి ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ టీబీ వ్యాధిగ్రస్తులు మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లోనే ఎక్కువ.క్షయ వ్యాధికి గల కారణాలు భారత్ లో విస్తరిస్తున్న అనేక వ్యాధుల్లో ఈ క్షయ వ్యాధి ఒకటి.ఇది మైకో బ్యాక్టీరియం ట్యూబర్ క్యులోసిస్ అనే సూక్ష్మజీవి (బ్యాక్టీరియా) ద్వారా సంభవించే అంటువ్యాధి. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులకు సంబంధించినదే అయిన చర్మం నుంచి మెదడు వరకు శరీరంలోని ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉంది. క్షయ వ్యాధి ముఖ్యంగా శ్వాసకోశాన్ని దెబ్బ తీస్తుంది.ఈ వ్యాధి బారినపడి ఇప్పటికీ ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తి (యాక్టివ్ టీబీ) నుంచి గాలిలోకి విడుదలయ్యే సూక్ష్మ చుక్కల ద్వారా ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి సులభంగా వ్యాపిస్తుంది.క్షయ వ్యాధి లక్షణాలు మరియు సంకేతాలు క్షయ వ్యాధి శరీరంలోని ఏ భాగంలోనైనా రావచ్చు. ఈ వ్యాధిగ్రస్తుల్లో ఈ కింది లక్షణాలు అగుపిస్తాయి.క్షయ వ్యాధి సోకిన వారిలో దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం,బరువు తగ్గడం, రక్తంతో కూడిన దగ్గు, రాత్రిపూట చెమటలు పడుతుండడం, కఫంలో రక్తం వంటి లక్షణాలు 2 వారాలకు మించి ఉంటాయి. ఎల్లప్పుడూ అలసిపోయినట్లు అనిపించడమే కాక, నొప్పి మరియు ప్రభావిత ప్రాంతాల్లో వాపు వస్తుంది.ఈ వ్యాధిగ్రస్తుల్లో శ్వాస ఆడకపోవడం, ఛాతి నొప్పి వంటి సమస్యలు కూడా సంభవిస్తాయి.క్షయ వ్యాధి ఎవరిలో ఎక్కువగా వస్తుంది. రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న పిల్లలు మరియు వృద్ధులకు టీబీ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.మధుమేహం, కిడ్నీ వ్యాధులు మరియు హెచ్ఐవి తో బాధపడుతున్న వారిలో టీబీ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది. పోషకాహారలోపం, సిలికోసిస్ ఉన్నవారి లోనూ ఈ వ్యాధి సోకుతుంది. ఆర్థరైటిస్,సోరియాసిస్ వ్యాధిగ్రస్తుల్లోనూ టీబీ వ్యాధి సోకుతుంది.క్షయ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు గాలి బిందువుల ద్వారా టీబీ వ్యాధి వేరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది కాబట్టి మాస్క్‌ను ధరించవలెను. ఈ వ్యాధిగ్రస్తులు ఎక్కువ వెలుతురున్న గదుల్లో జీవించాలి.ఎందుకంటే టీబీ సూక్ష్మజీవి అనేది మూసి ఉన్న గదుల్లో మరింత సులభంగా వ్యాప్తి చెందుతుంది.ఈ వ్యాధి సోకిన మొదటి కొన్ని వారాల్లోనే వేగంగా విస్తరిస్తుంది కావున, ఆ సమయంలో రోగితో ఇతర వ్యక్తులు కలిసి ఉండడం లేదా నిద్రించడం వంటివి చేయకూడదు.టీబీ వ్యాప్తి చెందకుండా సంక్రమణ నియంత్రణ నిపుణులను సంప్రదించాలి.క్షయ వ్యాధి సోకడం ద్వారా వచ్చే సమస్యలు ఈ వ్యాధి సోకిన వ్యక్తులకు సాధారణంగా వెన్నునొప్పి,దృఢత్వం లోపించడం వంటి సమస్యలు వస్తాయి.క్షయవ్యాధి వల్ల వచ్చే ఆర్థరైటిస్ సాధారణంగా తుంటి, మోకాళ్ల నొప్పులను ప్రభావితం చేస్తుంది.ఈ వ్యాధిగ్రస్తుల్లో మెదడును కప్పి ఉంచే పొరలు వాపుకు మెనింజైటిస్ గురి కావడంతో శాశ్వతమైన మరియు అడపాదడపా తలనొప్పి, అనేక మానసిక మార్పులకు గురవుతారు.క్షయ వ్యాధి వ్యాప్తికి



గల ప్రమాద కారకాలు

టీబీ వ్యాధి రోగి శరీరాన్ని మరింతగా హాని చేస్తుంది.అంతేకాక, ఈ వ్యాధి నిర్మూలనలో బాగంగా వాడే మందులు పేషంట్‌లో రోగనిరోధక వ్యవస్థను మరింత బలహీనపరుస్తాయి. పొగాకు అతిగా వాడటం వల్ల టీబీ వ్యాధి బారినపడటమే కాకుండా వారు చనిపోయే ప్రమాదాన్ని మరింత పెంచుతుంది.జైళ్లు,నిరాశ్రయులైన ఆశ్రయాలు,మానసిక ఆసుపత్రులు, నర్సింగ్‌హోమ్‌లలో నివసించే లేదా పనిచేసే వ్యక్తులు సరైన వెలుతురు లేని కారణంగా కూడా ఈ వ్యాధికి గురవుతారు.క్షయ వ్యాధి నిర్ధారణ ఎలా చేస్తారు.చర్మ పరీక్ష: చర్మ పరీక్షను మాంటౌక్స్ ట్యూబర్‌క్యులిన్ చర్మ పరీక్ష (పీపీడి టెస్ట్) అని పిలుస్తారు. ఛాతీ ఎక్స్-రే మీ పీపీడి పరీక్ష పాజిటివ్ అని డాక్టర్ తెలుసుకుంటే అతను ఛాతీ ఎక్స్-రే చేయమని మీకు సిఫార్సు చేయవచ్చు, కఫం పరీక్ష టీబీ బాక్టీరియా కోసం పరిశీలించడానికి మీ ఊపిరితిత్తుల లోతు నుంచి కఫాన్ని సేకరించి పలు పరీక్షలు చేసి ఈ వ్యాధి సోకిందా లేదా అని నిర్ధారణ చేయవచ్చు.పైన ఉన్న అనేక రకాల పరీక్షలను చేసిన అనంతరం వైద్యులు ఆ వ్యక్తికి ఉన్న టీబీ రకం ఆధారంగా యాంటీబయాటిక్స్ ఐసోనియాజిడ్, రిఫాంపిన్, ఇతాంబుటోల్, పిరజినామైడ్ మందులు వాడమని సూచిస్తారు. ఈ వ్యాధికి గురైన సగటు వ్యక్తి అతనిలో ఉన్న వ్యాధి దశను బట్టి ఆ వ్యాధికి మందులు వాడాల్సి ఉంటుంది.టీబీ బారినపడిన వారు కనీసం 6-9 నెలల వరకు వైద్యుల సలహా మేరకు క్రమం తప్పకుండా టీబీ మందులను తీసుకుంటూ ఉండాలి.

ఈ వ్యాధి పూర్తిగా నయం కావాలంటే డాక్టర్ పర్యవేక్షణలో ఉంటూ తగు జాగ్రత్తలు పాటించడం చాలా ముఖ్యం

క్షయ వ్యాధి ప్రాణాత్మకం కాదు మందులు వాడితే నయమవుతుంది.

రెండవ భాగంలో ఉంటుంది.

డాక్టర్ వరికూటి సుబ్బారావు
ఛాతి వైద్య నిపుణులు

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అక్రమాలు

మొదటిపేజీ తరువాయి..

నియోజకవర్గ ప్రజలను కాంగ్రెస్ నేతలు ప్రలోభపెడుతున్నారని, ఓటర్లను భయపెడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు కాంగ్రెస్ పై రాష్ట్ర ఎన్నికల సంఘానికి సోమవారం బీఆర్కే భవన్‌లో

ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో పలు అంశాలని కేటీఆర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ నేతలు పెద్ద కుట్రకు తెరలేపారని ఆక్షేపించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీ అవుతోందని అంటుంటే, జూబ్లీహిల్స్‌లో మాత్రం కాంగ్రెస్ నేతలే ఓటు చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 20 వేల దొంగ ఓట్లని సృష్టించారని ఫైర్ అయ్యారు. ఆధారాలతో సహా రాష్ట్ర ఎన్నికల సంఘానికి పిర్యాదు చేశానని తెలిపారు. కొవ్వూరి కార్తీక్ పేరుతో మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని.. దీపక్ శర్మ అనే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. కింది స్థాయి అధికారులు కాంగ్రెస్‌తో కుమ్మక్కై దొంగ ఓట్లను సృష్టించారని మండిపడ్డారు. దొంగ ఓట్ల పైన విచారణ జరగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌తో కుమ్మక్కైన కింది స్థాయి అధికారులపైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యేలోపు 20 వేల దొంగ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక జరగాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

అద్భుతంగా మేడారం అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రత, రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునీకరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు మంత్రి. 90 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాతి కట్టడాలకు కావల్సిన గ్రానైట్ పొరుగు రాష్ట్రాల నుండి తెప్పిస్తున్నట్లు చెప్పారు. శాశ్వత ప్రతిపాదకన పనులు చేస్తున్నామని అన్నారు.ఆదివాసీల ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగకుండా నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. గత జాతరకు కోటిమంది భక్తులు హాజరయ్యారని.. ఈసారి భక్తుల సంఖ్య డబుల్ అవుతుందని అంచనాలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇక ఇటీవల తనపై వచ్చిన విమర్శలపై కూడా మంత్రి పొంగులేటి స్పందించారు. నేను ఏంటో అందరికీ తెలుసు. రూ. 70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయపడే అవసరం లేదు. నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు. నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది. సీతక్క, సురేఖ ఇద్దరూ సమ్మక్క-సారక్కలాగ పనిచేస్తున్నారని పొంగులేటి అన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనపై మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేశారని అనుకోవటం లేదని అన్నారు. తనపై ఫిర్యాదు చేయటానికి ఏముంటుందని అన్నారు. రూ. 70 కోట్ల కాంట్రాక్ట్ కోసం తాపత్రయ పడే అంత అవసరం తనకు లేదన్నారు. అయితే తన శాఖలో, వరంగల్ జిల్లా రాజకీయాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెత్తనం చేస్తున్నారని, ఆయన జోక్యం మితిమీరుతోందని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి శనివారం కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని మంత్రి పీఆర్ఓ మీడియాకు ఒక ప్రకటనలో తెలిపిన విషయం తెలిసిందే.

జూబ్లీహిల్‌లో కాంగ్రెస్ గుర్తుతో మజ్లిస్ పోటీ

మొదటిపేజీ తరువాయి..

అంతేకాకుండా, బిఆర్ఎస్ పార్టీలో గెలిచినవాళ్లు ఆ పార్టీలో ఉంటారో లేదో తెలియదన్నారు. చివరికి వాళ్లు పార్టీ మారక తప్పదని.. పార్లమెంట్ ఎన్నికలలో మరో పార్టీ నుండి బి ఫార్మ్ తీసుకుని పోటీ చేసే పరిస్థితి వస్తుందని అన్నారు. జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలుస్తుందనే నమ్మకం మాకు ఉందని ధీమా వ్యక్తం చేశారు.ఉప ఎన్నికలో కాంగ్రెస్ పోటీ చేస్తోందా?మజ్లిస్ పోటీ చేస్తోందా? అని భాజపా ప్రశ్నించారు. కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ అభ్యర్థి పోటీ చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గతంలో మజ్లిస్ నుంచి పోటీ చేశారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మజ్లిస్ అధినేతను ఆయన కలిశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పాలనను జూబ్లీహిల్స్ ప్రజలు చూశారు. ఈ రెండు పార్టీలు నగరాన్ని అధ్వానంగా తయారు చేశాయి. విశ్వనగరం చేస్తామన్న భారత రాష్ట్ర సమితి.. విషాద నగరంగా మార్చింది. జూబ్లీహిల్స్ ప్రజలు భాజపాను ఆదరించాలి. నియోజకవర్గంలోని మేధావులు, సినీ ప్రముఖులు మా పార్టీకి ఓటు వేస్తారని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

అంచం తీసుకుంటే చూస్తూ ఊరుకోం

..మొదటిపేజీ తరువాయి

అడ్డాగా సివిల్ పంచాయితీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డీజీపీ శివధర్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలని డీజీపీ ప్రస్తావించారు. యూనిఫాం, అవినీతి ఒకే దగ్గర ఉండవని తేల్చిచెప్పారు. ఒక్క పోలీస్ అధికారి అయినా లంచం తీసుకుంటే డిపార్ట్‌మెంట్ మొత్తానికి

చెడ్డ పేరు వస్తుందని చెప్పకొచ్చారు. డిపార్ట్‌మెంట్‌లో లంచం తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజల భద్రత పోలీసు ప్రధాన బాధ్యత అని ఉద్ఘాటించారు. పోలీస్ సిబ్బంది వెల్ఫేర్ తన వ్యక్తిగత ప్రయారిటీ అని చెప్ప కొచ్చారు. ఫెయిర్ అండ్ ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్ పోలీసింగ్ తన ఫిలాసఫీ అని నొక్కిచెప్పారు డీజీపీ శివధర్ రెడ్డి. కేసుల విషయంలో బేసిక్ పోలీసింగ్‌తో పాటు టెక్నాలజీని వాడాలని సూచించారు. పేద ప్రజలు ఆపదలో ఉంటే పోలీసులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆపదలో ఆదుకున్న వాళ్లని పేదలు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967